బుధవారం 29 ఏప్రిల్ 2026
https://www.telugudesam.org

# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు



విశాఖ కాదు..

## ఇక ఏఐ పట్నం!

- మోదీ, చంద్రబాబు విజన్‌కు సెల్యూట్
- కేంద్ర ఐటీ మంత్రి అశ్వినీ వైష్ణవ్ ఉద్ఘాటన

- వివరాలు 7 లో..




# దేశానికే గ్రోత్ ఇంజిన్

## విశాఖ గూగుల్ క్లౌడ్ ఏఐ హబ్‌పై ముఖ్యమంత్రి

- ఇకపై.. ఉత్తరాంధ్రకే వలసలు
- స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్స్‌కు గూగుల్ క్లౌడ్ సహకారం
- గూగుల్ రాకకు లోకేష్ చొరవ చూపారు... ప్రధాని సహకరించారు
- పెట్టుబడుల్లోనే కాదు... ప్రాజెక్టుల గ్రౌండింగులోనూ ఏపీనే నెంబర్-1
- గూగుల్ క్లౌడ్ ఇండియా ఏఐ హబ్‌కు సీఎం శంకుస్థాపన
- జూన్ 1న విశాఖ రైల్వేజోన్‌కు నోటిఫికేషన్ ఇస్తామన్న రైల్వేమంత్రికి ధన్యవాదాలు

2

*సెర్చ్ ఇంజిన్‌గా మొదలైన గూగుల్.. విశాఖలో ఏర్పాటు చేయబోతున్న సెంటర్ ద్వారా దేశానికే గ్రోత్ ఇంజిన్ కాబోతోందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. టెక్నాలజీ రంగంలో ఏపీలో కొత్త శకానికి శ్రీకారం చుడుతున్న రోజుగా 2026 ఏప్రిల్ 28వ తేదీ గుర్తుండిపోతుందని చెప్పారు. గూగుల్ క్లౌడ్ ఏఐ హబ్ ఏర్పాటుకు మంగళవారం విశాఖపట్నంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్, గూగుల్ గ్లోబల్ ఇన్ ఫ్రా, క్లౌడ్ వైస్ ప్రెసిడెంట్ బికాస్ కోలే శంకుస్థాపన చేశారు. శంకుస్థాపన కార్యక్రమంలో ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్, హైదరాబాద్‌లోని యూఎస్ కాన్సులేట్ జనరల్ లారా విలియమ్స్, బీజేపీ ఏపీ చీఫ్ పీవీఎన్ మాధవ్, భారతీ ఎంటర్‌ప్రైజెస్ వైస్ ఛైర్మన్ రాకేష్ మిట్టల్, అదానీ గ్రూప్ ఛైర్‌పర్సన్ జీత్ అదానీ, గూగుల్ ఇండియా ప్రతినిధి ప్రీతి లోబానా పాల్గొన్నారు. అదానీ కనెక్స్, ఎయిర్ టెల్ నెక్స్‌ట్రా భాగస్వామ్యంతో 15 బిలియన్ డాలర్ల పెట్టుబడితో క్లౌడ్ డేటా సెంటర్‌ను గూగుల్ ఏర్పాటు చేస్తోంది. గిగావాట్ హైపర్ స్కేల్ ఏఐ డేటా సెంటర్‌ను ఏర్పాటు చేస్తున్నారు. తర్లువాడ, రాంబిల్లి, అడవివరం ప్రాంతాల్లో గూగుల్ ఏఐ డేటా సెంటర్ ఏర్పాటుకు 601 ఎకరాలను ప్రభుత్వం కేటాయించింది. శంకుస్థాపన కార్యక్రమానికి ముందు గూగుల్ ఎక్స్‌పీరియెన్స్ జోన్‌ను సీఎం చంద్రబాబు పరిశీలించారు.*

విశాఖ..

# ఏఐ డేటా హబ్!

- గత విధ్వంస పాలనలో పరిశ్రమలు పక్క రాష్ట్రాలకు వెళ్లిపోయాయి
- గూగుల్‌ని అడ్డుకునేందుకు వైసీపీ ఎంపీతో కేసులు వేయించారు
- మాది గూగుల్... వారిది గొడ్డలి... బోత్ ఆర్ నాట్ సేమ్
- గూగుల్ డేటా సెంటర్ శంకుస్థాపనలో మంత్రి లోకేష్

4




*విశాఖపట్నం అంటే మనకి స్టీల్ ప్లాంట్, బీచ్ గుర్తొస్తుంది. కానీ ఇకనుండి విశాఖపట్నం ఊసెత్తితే ఏఐ డేటా హబ్... గ్లోబల్ ఐటీ హబ్ గుర్తుకొస్తుంది. తర్లువాడవద్ద ప్రతిష్టాత్మక గూగుల్ డేటా సెంటర్ భూమిపూజ కార్యక్రమంలో పాల్గొన్న లోకేష్ మాట్లాడుతూ... గూగుల్ ఏఐ హబ్‌తో విశాఖ ముఖచిత్రం మారబోతోంది. ఇది ఒక భూమిపూజ కాదు... భవిష్యత్తుకి పునాది. ఇది ప్రాజెక్ట్ కాదు ఒక జనరేషన్‌ని మార్చే మూవ్‌మెంట్. ఆంధ్రప్రదేశ్ రైజింగ్ -ఇండియా లీడింగ్ అంటూ భావోద్వేగ ప్రసంగం చేశారు.*



అగ్రి, ఆక్వా రవాణాకు

## ప్రత్యేక రైళ్లు అవసరం

- ఈస్ట్-వెస్ట్ రైల్ ఫ్రైట్ కారిడార్ ఏర్పాటు చేయండి
- రైల్వే ప్రాజెక్టులపై సమీక్షలో సీఎం చంద్రబాబు
- పోర్టుల కనెక్టివిటీకి ప్రథమ ప్రాధాన్యత
- వెల్లడించిన రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్
- దక్షిణ కోస్తా రైల్వే జోన్‌ను సందర్శించిన సీఎం, రైల్వే మంత్రి

3

# విశాఖ పునాదిగా భారత భవిత!

- డిజిటల్ ప్రయాణంలో కొత్తశకం మొదలైంది
- 2047నాటికి ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా విశాఖ
- పదేళ్లలోనే విశాఖ శరవేగంగా అభివృద్ధి సాధిస్తుంది
- అద్భుతమైన ప్రయాణానికి ఇది ఆరంభం మాత్రమే
- 20 లక్షల ఉద్యోగాల కల్పనే ప్రజాప్రభుత్వ ధ్యేయం
- భారత్ ఏఐ శక్తి కాంక్లేవ్‌లో మంత్రి నారా లోకేష్

5





## శ్రీవారిని దర్శించుకున్న ఉపరాష్ట్రపతి

ఘనస్వాగతం పలికిన మంత్రి, సిబ్బంది

- వివరాలు 12 లో..

రబీ కోతల దశలో

## డీజిల్ సరఫరాపై అలర్ట్



- 9 జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలతో టెలీ కాన్ఫరెన్స్
- పంట రక్షణకు కట్టుదిట్టమైన చర్యలు
- అధిక డిమాండ్ జిల్లాల్లో అదనపు ట్యాంకర్లు
- మంత్రి అచ్చెన్నాయుడు కీలక సూచనలు
- డీజిల్ సరఫరా, పంట రక్షణపై ప్రభుత్వం దృష్టి

12



# దేశానికే గ్రోత్ ఇంజిన్

## విశాఖ గూగుల్ క్లౌడ్ ఏఐ హబ్‌పై ముఖ్యమంత్రి

విశాఖపట్నం (చైతన్య రథం): సెర్చ్ ఇంజిన్‌గా మొదలైన గూగుల్.. విశాఖలో ఏర్పాటు చేయబోతున్న సెంటర్ ద్వారా దేశానికే గ్రోత్ ఇంజిన్ కాబోతోందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. టెక్నాలజీ రంగంలో ఏపీలో కొత్త శకానికి శ్రీకారం చుడుతున్న రోజుగా 2026 ఏప్రిల్ 28వ తేదీ గుర్తుండిపోతుందని చెప్పారు. గూగుల్ క్లౌడ్ ఏఐ హబ్ ఏర్పాటుకు మంగళవారం విశాఖపట్నంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్, గూగుల్ గ్లోబల్ ఇన్ ఫ్రా, క్లౌడ్ వైస్ ప్రెసిడెంట్ బికాస్ కోలే శంకుస్థాపన చేశారు. శంకుస్థాపన కార్యక్రమంలో ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్, హైదరాబాద్‌లోని యూఎస్ కాన్సులేట్ జనరల్ లారా విలియమ్స్, బీజేపీ ఏపీ చీఫ్ పీవీఎన్ మాధవ్, భారతీ ఎంటర్‌ప్రైజెస్ వైస్ చైర్మన్ రాకేష్ మిట్టల్, అదానీ గ్రూప్ చైర్‌పర్సన్ జీత్ అదానీ, గూగుల్ ఇండియా ప్రతినిధి ప్రీతి లొబానా పాల్గొన్నారు. అదానీ కనెక్స్, ఎయిర్ టెల్ నెక్స్‌ట్రా భాగస్వామ్యంతో 15 బిలియన్ డాలర్ల పెట్టుబడితో క్లౌడ్ డేటా సెంటర్‌ను గూగుల్ ఏర్పాటు చేస్తోంది. గిగావాట్ హైపర్ స్కేల్ ఏఐ డేటా సెంటర్‌ను ఏర్పాటు చేస్తున్నారు. తర్లువాడ, రాంబిల్లి, అడవివరం ప్రాంతాల్లో గూగుల్ ఏఐ డేటా సెంటర్ ఏర్పాటుకు 601 ఎకరాలను ప్రభుత్వం కేటాయించింది. శంకుస్థాపన కార్యక్రమానికి ముందు గూగుల్ ఎక్స్‌పీరియెన్స్ జోన్‌ను సీఎం చంద్రబాబు పరిశీలించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ... "ఏపీ చరిత్రలో కొత్త టెక్ శకానికి శ్రీకారం చుడుతున్న రోజు ఇది. గూగుల్ రాక విశాఖకే కాదు ఏపికి ఓ గేమ్ చేంజర్. 30 ఏళ్ల క్రితం సైబరాబాద్ నగరాన్ని ఐటీ సిటీగా నిర్మాణం చేస్తే సంపద సృష్టికి కేంద్ర అయ్యింది. గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటుతో భారత చరిత్రలో 2026 ఏప్రిల్ 28వ తేదీ శాశ్వతంగా

- ఇకపై.. ఉత్తరాంధ్రకే వలసలు
- స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్స్‌కు గూగుల్ క్లౌడ్ సహకారం
- గూగుల్ రాకకు లోకేష్ చొరవ చూపారు... ప్రధాని సహకరించారు
- పెట్టుబడుల్లోనే కాదు... ప్రాజెక్టుల గ్రౌండింగులోనూ ఏపీనే నెంబర్-1
- గూగుల్ క్లౌడ్ ఇండియా ఏఐ హబ్‌కు సీఎం శంకుస్థాపన
- జూన్ 1న విశాఖ రైల్వేజోన్‌కు నోటిఫికేషన్ ఇస్తామన్న రైల్వేమంత్రికి ధన్యవాదాలు



నిలిచిపోతుంది. 15 బిలియన్ డాలర్ల పెట్టుబడితో టెక్నాలజీ రంగంలో ఏపీ తలెత్తుకుని నిలబడుతుంది. ఆసియాలోనే అతిపెద్ద డేటా సెంటర్ ఇది. దేశానికి ఏఐ డేటా గేట్ వేగా ఏపీ నిలుస్తుంది. సెర్చ్ ఇంజన్‌గా మొదలైన గూగుల్ సంస్థ... భారత్ గ్రోత్ ఇంజన్‌గా మారుతుంది. ప్రతీ ఒక్కరూ గూగుల్‌లో సెర్చ్ చేస్తే గూగుల్ ఏపీని సెలెక్ట్ చేసుకుంది"అని ముఖ్యమంత్రి చెప్పారు.

### సీఎంఓ సెక్రటరీగా గూగుల్ ఏఐ అసిస్టెంట్

"ఏపీ ప్రభుత్వం అందిస్తున్న స్పీడ్ ఆఫ్ గవర్నెన్సుకు గూగుల్ ఏఐ డేటా సెంటర్ నుంచి కూడా సహకారం తీసుకుంటాం. సీఎంఓలోని నలుగురు కార్యదర్శులతోపాటు నాకు కొత్తగా ఏఐ అసిస్టెంట్ కూడా సుపరిపాలన అందించేందుకు సహకారం అందిస్తుంది. గూగుల్ రావటంతో విశాఖలోని యువతకు పెద్దఎత్తున ఉద్యోగ అవకాశాలు వస్తాయి. ఉత్తరాంధ్ర అంటే గతంలో వలసలు, వెనకబాటుతనం, నిరుద్యోగం కానీ ఇప్పుడు ఆ పరిస్థితి మారింది. ఇతర ప్రాంతాల నుంచి ఉత్తరాంధ్రకే వలస వస్తారు. ట్యాలెంట్ మైగ్రేషన్ ముగిసింది. విశాఖ ఇకపై టాలెంట్‌కు డెస్టినీగా నిలవనుంది. విశాఖకు గూగుల్ సెంటరును తీసుకురావడంలో లోకేష్ చొరవను ప్రశంసిస్తున్నాను. లోకేష్ తొలిసారి గూగుల్ సెంటర్ సందర్శించినప్పుడు విశాఖకు గూగుల్ వస్తుందని ఎవ్వరూ ఊహించలేదు. కానీ ఆ తర్వాత అది సాకారమైంది. గూగుల్ సంస్థ ఇండియాలో ఏఐ డేటా సెంటర్ ఏర్పాటు చేయాలని భావించినప్పుడు ప్రధానిని కలిశారు. రాష్ట్రానికి గూగుల్ పెట్టుబడులు పెట్టేందుకు సహకరించాలని కోరారు. గూగుల్ పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వస్తే... పూర్తిగా సహకరిస్తామని ప్రధాని మోదీ చెప్పారు.. చెప్పినట్టుగానే సహకరించారు. లోకేష్ చొరవ... ప్రధాని సహకారంతో విశాఖలో గూగుల్ ప్రాజెక్ట్ సాకారమైంది. ప్రతిష్టాత్మక అదానీ గ్రూప్, ఎయిర్ టెల్ లాంటి దిగ్గజ సంస్థలు ఈ ప్రాజెక్టును వేగంగా పూర్తి చేస్తాయి. 2028 సెప్టెంబరు నాటికి ఈ ప్రాజెక్టు పూర్తి చేసి ప్రారంభించాలని కోరుతున్నాను. ప్రాజెక్టు సకాలంలో పూర్తి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సహకరిస్తుంది. ఈ ప్రాంతానికి నీటి సమస్య లేదు. 60 రోజుల్లోనే గోదావరి నీరు విశాఖకు తీసుకువస్తాం" అని సీఎం భరోసా ఇచ్చారు.

### విశాఖకు మరిన్ని హంగులు...

"ఇప్పుడు విశాఖ గ్లోబల్ సిటీ. గ్లోబల్ సిటీగా మారిన విశాఖకు మరిన్ని హంగులు రాబోతున్నాయి. కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ చెప్పినట్టు... విశాఖ శరవేగంగా అభివృద్ధి చెందుతుంది. జూన్ 1వ తేదీ నుంచి సౌత్ కోస్టల్ రైల్వే జోన్ కు అధికారికంగా నోటిఫికేషన్ జారీ చేస్తున్నందుకు రైల్వే మంత్రికి ధన్యవాదాలు. ఈస్ట్ వెస్ట్ కారిడార్ ను కలపటం ద్వారా ఈ ప్రాంతాన్ని లాజిస్టిక్స్ పరంగా కూడా అభివృద్ధి చేయవచ్చు. జూలైలో భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ప్రధాని మోదీ చేతుల మీదుగా ప్రారంభింప చేస్తాం. 2028 నాటికి ఆర్సెలార్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ నుంచి కూడా తొలి షిప్ మెంట్ ఎగుమతి అవుతుంది. రెన్యూ పవర్ ద్వారా ఇంగాట్ సోలార్ వేఫర్స్ ఉత్పత్తి కూడా మొదలవుతుంది. అనకాపల్లి జిల్లా మరో రంగారెడ్డి జిల్లాగా తయారై అభివృద్ధికి కేంద్రం అవుతుంది. ఇక బులెట్ ట్రైన్ ప్రాజెక్టుతో రాష్ట్రంలోని వివిధ రైల్వే స్టేషన్లను ఆధునీకరిస్తున్నాం. వచ్చే నాలుగేళ్లలో ఈ ప్రాజెక్టులు సాకారమయ్యేలా చూడాలని కోరుతున్నాను. దేశంలోకి వచ్చిన పెట్టుబడుల్లో 25శాతం పెట్టుబడులు ఏపీకే వచ్చాయి. ఒప్పందాలకు, పెట్టుబడులకే కాదు... ప్రాజెక్టుల గ్రౌండింగ్‌లో కూడా ఏపీ నెంబర్ 1గా ఉంది. పోలవరం ప్రాజెక్టు 2027 నాటికి పూర్తి చేసి జాతికి అంకితం చేస్తాం. 90 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తికి ఇప్పటికే ఒప్పందం చేసుకున్నాం."అని ముఖ్యమంత్రి వెల్లడించారు. ఈ కార్యక్రమానికి కేంద్ర మంత్రులు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, భూపతిరాజు శ్రీనివాస వర్మ, మంత్రులు డోలా బాల వీరాంజనేయ స్వామి, అనిత, గుమ్మిడి సంధ్యారాణి, జిల్లాకు చెందిన ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.





## అగ్రి, ఆక్వా రవాణాకు

# ప్రత్యేక రైళ్లు అవసరం

- ఈస్ట్-వెస్ట్ రైల్ ఫ్రైట్ కారిడార్ ఏర్పాటు చేయండి
- రైల్వే ప్రాజెక్టులపై సమీక్షలో సీఎం చంద్రబాబు
- పోర్టుల కనెక్టివిటీకి ప్రథమ ప్రాధాన్యత
- వెల్లడించిన రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్
- దక్షిణ కోస్తా రైల్వే జోన్‌ను సందర్శించిన సీఎం, రైల్వే మంత్రి



విశాఖపట్నం (చైతన్య రథం): ఆంధ్రప్రదేశ్‌నుంచి వ్యవసాయ, ఉద్యాన, ఆక్వా ఉత్పత్తులను రవాణా చేసేందుకు ప్రత్యేక కంటైనర్ రీఫర్ రైళ్లు అవసరమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రైల్వే శాఖను కోరారు. ఏపీని లాజిస్టిక్స్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు అవసరమైన రైలు కనెక్టివిటీని పెంచాలని విజ్ఞప్తి చేశారు. విశాఖలో తాత్కాలికంగా ఏర్పాటు చేసిన దక్షిణ కోస్తా రైల్వే జోన్ కార్యాలయాన్ని కేంద్ర రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో కలిసి సందర్శించారు. అనంతరం రైల్వే మంత్రితో కలిసి దక్షిణ మధ్య, తూర్పు, దక్షిణ కోస్తా రైల్వే జోన్ల ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు.కొత్త రైల్వేజోన్ కార్యకలాపాలు, ఏపీలో రైల్వే ప్రాజెక్టుల పురోగతిపై ముఖ్యమంత్రి, రైల్వే మంత్రితో కలిసి చర్చించారు. దక్షిణ కోస్తా రైల్వే జోన్ పరిధి, కార్యకలాపాలు సహా, ఏపీలోని రైల్వే ప్రాజెక్టులపై అధికారులు ప్రజెంటేషన్ ఇచ్చారు. 2026 జూన్ 1నుంచి దక్షిణ కోస్తా రైల్వే జోన్ కార్యకలాపాలు ప్రారంభించేలా గెజిట్ నోటిఫికేషన్ జారీ చేయడం శుభ పరిణామమన్నారు. కొత్తగా ఏర్పాటవు తున్న దక్షిణ కోస్తా రైల్వే జోన్‌లో మరికొన్ని రైల్వే సెక్షన్లు విలీనం చేస్తూ కొన్ని పాలనాపరమైన మార్పులు చేపట్టాలని సీఎం కోరారు. ఏపీ రాష్ట్ర పరిధిలోకి వచ్చే అరకు –కొత్తవలస సెక్షన్,



కర్నూలు –డోన్‌లను కొత్త జోన్ లో కలపడం ద్వారా ఆయా ప్రాంతాల అభివృద్ధికి అవకాశం ఏర్పడుతుందని వివరించారు. రైల్ రూట్ డెన్సిటీలేని కారణంగా ఏపీలో లాజిస్టిక్స్ రంగాన్ని అభివృద్ధి చేసేలా నిర్దేశించుకున్న లక్ష్యాలకు ఇబ్బంది కలుగుతున్నట్టు వివరించారు. రాయలసీమలోని వివిధ ప్రాంతాలను అనుసంధానిస్తూ నూతన రైల్వే మార్గాలను వేయాలని కోరారు. రాష్ట్రంలోని ప్రస్తుతం ఉన్న పోర్టులు సహా కొత్తగా నిర్మిస్తున్న మూలపేట, మచిలీపట్నం, రామాయపట్నం పోర్టులకు కనెక్టివిటీని పెంచాలని విజ్ఞప్తి చేశారు. చత్తీస్‌ఘడ్, ఒడిశా, తెలంగాణ, మహారాష్ట్రలోని నాగ్‌పూర్, మధ్యప్రదేశ్‌లోని ఇటార్సీ, కర్ణాటకలోని బళ్లారి, బెంగుళూరు తదితర ప్రాంతాలనుంచి ఈ పోర్టులకు కార్గో రవాణా చేసేలా హింటర్ ల్యాండ్‌ను రైల్వే ద్వారా అనుసంధానించాలని కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్‌ను సీఎం చంద్రబాబు కోరారు.

### ఓడరేవుల అనుసంధానం: రైల్వే మంత్రి

ఏపీలోని పోర్టులను అనుసంధానించే అంశానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తామని రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. రాష్ట్రంలోని రైల్వే ప్రాజెక్టుల్లో జరుగుతున్న పనులు, ప్రతిపాదిత నూతన మార్గాలు, పనులగురించి ముఖ్యమంత్రికి ఆయన స్వయంగా వివరించారు. ఈ సమీక్షకు మంత్రి డీబీవీ స్వామి, ఎంపీ భరత్, ఎమ్మెల్యేలు పల్లా శ్రీనివాసరావు, గణబాబు, విష్ణు కుమార్‌రాజు, రైల్వే శాఖ ఉన్నతాధికారులు, ఏపీ రవాణా శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎంటి కృష్ణబాబు తదితరులు హాజరయ్యారు.






## విశాఖలో క్యారియర్ జీసీసీ ఏర్పాటు చేయండి

### ఎండీ సుందర్ నారాయణన్‌తో మంత్రి లోకేష్ భేటీ

విశాఖపట్నం (చైతన్యరథం): క్యారియర్ ఎండీ సుందర్ నారాయణన్‌తో రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ మంత్రి నారా లోకేష్ విశాఖపట్నంలో భేటీ అయ్యారు. ఐటీ,లాజిస్టిక్స్, పారిశ్రామిక రంగంలో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న విశాఖపట్నంలో క్యారియర్ సంస్థ గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ ఏర్పాటు చేయాలని మంత్రి లోకేష్ కోరారు. ఏఐ-డ్రివెన్ సొల్యూషన్స్ డిమాండ్‌ను తీర్చడానికి డేటా సెంటర్ కూలింగ్, ప్రిడిక్టివ్ హెచ్‌వీఏసీ సిస్టమ్‌లకు అధునాతన మాన్యుఫాక్చరింగ్ యూనిట్ ఏర్పాటు చేయండి. స్పెసిఫికేషన్‌ల కోసం పెద్దస్థాయి మాన్యుఫాక్చరింగ్ ఫెసిలిటీతో గ్లోబల్ రిఫ్రిజరేషన్ అండ్ కోల్డ్-చైన్ ఎక్స్‌పోర్ట్ హబ్‌ను ఏర్పాటు చేయాల్సిందిగా మంత్రి లోకేష్ విజ్ఞప్తి చేశారు. క్యారియర్



గ్లోబల్ కార్పోరేషన్ ఇంటిలిజెంట్ క్లైమేట్, ఎనర్జీ సొల్యూషన్లలో గ్లోబల్ లీడర్‌గా ఉంది. హెచ్‌వీఏసీ, రిఫ్రిజరేషన్, భవన ఆటోమేషన్ సిస్టమ్‌లను ప్రపంచవ్యాప్తంగా అందిస్తుంది. క్యారియర్ సంస్థ ఏప్రిల్ 2026నాటికి 52.92 బిలియన్ డాలర్ల మార్కెట్ క్యాపిటల్ కలిగి ఉంది.





చైతన్యరథం

# విశాఖ.. ఏఐ డేటా హబ్!




విశాఖపట్నం (చైతన్యరథం): విశాఖపట్నం అంటే మనకి స్టీల్ ప్లాంట్ గుర్తొస్తుంది. బీచ్ గుర్తొస్తుంది. కానీ ఇకనుండి విశాఖపట్నం ఊసెత్తితే ఏఐ డేటా హబ్...గ్లోబల్ ఐటీ హబ్ గుర్తుకొస్తుందని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. విశాఖ సమీపాన తర్లువాడవద్ద ప్రతిష్ఠాత్మక గూగుల్ డేటా సెంటర్ భూమిపూజ కార్యక్రమంలో ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడుతో కలిసి మంత్రి లోకేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... గూగుల్ ఏఐ హబ్‌తో విశాఖ ముఖచిత్రం మారబో తోంది. ఇది ఒక భూమిపూజ కాదు... భవిష్యత్తుకి పునాది. ఇది ప్రాజెక్ట్ కాదు ఒక జనరేషన్‌ని మార్చే మూవ్‌మెంట్. ఆంధ్రప్రదేశ్ రైజింగ్ –ఇండియా లీడింగ్ అంటూ భావోద్వేగ ప్రసంగం చేశారు. కేంద్ర మంత్రి ఆశ్వినీ వైష్ణవ్ భారతదేశ డిజిటల్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ విప్లవాన్ని అసాధారణ వేగం, స్పష్టతతో నడిపిన డైనమిక్ లీడర్ అని కొనియాడారు. ఈ ప్రాజెక్టును అత్యంత వేగంగా పట్టాలెక్కించిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు,గూగుల్, అదానీ గ్రూప్, భారతి ఎయిర్‌టెల్‌సంస్థ లీడర్లు,భారత ప్రభుత్వ అధికారులు, ప్రతిష్ఠాత్మక ఇండస్ట్రీ పార్టనర్లు, విశాఖ యువత, ఉత్తరాంధ్ర ప్రజలకు, గూగుల్ కోసం భూములిచ్చిన రైతులకు మంత్రి అభినందనలు తెలిపారు.

## ఈరోజు సరికొత్త చరిత్రకు పునాది

"28 ఏప్రిల్ 2026... సరికొత్త చరిత్రకు పునాది. ఈ తేదీ రాసి పెట్టుకోండి. విశాఖపట్నం పేరు ఇకపై ప్రపంచం మొత్తం వినిపిస్తుంది. ఇప్పటి వరకు ఒక లెక్క... ఇకనుంచి ఒక లెక్క. ఇప్పటి వరకు విశాఖ స్టీల్ సిటీ... ఇక నుండి విశాఖ ఏఐ డేటా హబ్. ఇప్పటి వరకు గూగుల్‌లో విశాఖపట్నం గురించి సెర్చ్ చేశారు. ఇక నుంచి గ్లోబల్ ఐటీ మ్యాప్‌లో విశాఖపట్నం ఉంటుంది. వైజాగ్‌లో 'జి' అంటే గూగుల్ అని గట్టిగా చెప్పాలి. వైజాగ్‌లో సౌండ్ చేస్తే దేశం మొత్తం వినిపించాలి. గూగుల్ రాకుండా అడ్డుకోవడానికి కేసులు వేసిన బ్యాచ్‌కి వినిపించాలి" అంటూ పరోక్షంగా వైసీపీపై విమర్శలు గుప్పించారు.

## ఐదేళ్లపాటు రాష్ట్రంలో విధ్వంస పాలన

రాష్ట్రంలో ఐదేళ్లపాటు విధ్వంస పాలన జరిగింది. ఒక్క కంపెనీ రాలేదు. ఉన్న కంపెనీలను తరిమేశారు. ఆంధ్రప్రదేశ్‌లో పుట్టి పెరిగిన కంపెనీలు కూడా ఇతర రాష్ట్రాలకు వెళ్లిపోయాయి. 2024లో ఒక ప్రభంజనం వచ్చింది. రాయలసీమ, కోస్తాంధ్ర, ఉత్తరాంధ్ర... స్టేట్ మొత్తం క్లీన్ స్వీప్. 94శాతం స్ట్రైక్ రేట్‌తో ప్రజా ప్రభుత్వం ఏర్పడింది. ప్రమాణ స్వీకారం చేసిన మొదటిరోజు నుంచే పెట్టుబడుల కోసం పరిగెత్తాం. అన్ని దేశాలు తిరిగి ఆంధ్రప్రదేశ్‌ని ప్రమోట్ చేశాం" అని గర్వంగా ప్రకటించారు.

## సీబీఎన్ బ్రాండ్‌తోనే ఇన్వెస్టర్ల రాక

అప్పుడు ఇన్వెస్టర్లు అడిగిన మాట మేము ఆంధ్రప్రదేశ్‌కు ఎందుకు రావాలి? అని. ఆంధ్రప్రదేశ్‌కి ఉన్న మూడు యూనీక్ పాయింట్ల గురించి వాళ్లకు చెప్పాను. మొదటిది బ్రాండ్ సీబీఎన్. ప్రపంచంలో ఏ కంపెనీ వద్దకు వెళ్లినా మన బ్రాండ్ సీబీఎన్ పేరు చెప్పగానే డోర్స్ ఓపెన్ అవుతాయి. సైబరాబాద్ కట్టిన హిస్టరీ మన బ్రాండ్‌కి ఉంది. రెండవది స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నుండి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌కి గేర్ మార్చాం. మూడవది డబుల్ ఇంజిన్ బుల్లెట్ ట్రైన్ సర్కార్" అని లోకేష్ పేర్కొన్నారు.



- గత విధ్వంస పాలనలో పరిశ్రమలు పక్క రాష్ట్రాలకు వెళ్లిపోయాయి
- గూగుల్‌ని అడ్డుకునేందుకు వైసీపీ ఎంపీతో కేసులు వేయించారు
- మాది గూగుల్... వారిది గొడ్డలి... బోత్ ఆర్ నాట్ సేమ్
- గూగుల్ డేటా సెంటర్ శంకుస్థాపనలో మంత్రి లోకేష్

## ఏపీలో డబుల్ ఇంజన్ బుల్లెట్ ట్రైన్ సర్కార్

చాలా రాష్ట్రాల్లో డబుల్ ఇంజిన్‌సర్కార్లు ఉన్నాయి. కానీ ఆంధ్రప్రదేశ్‌లో డబుల్ ఇంజిన్ బుల్లెట్ ట్రైన్ సర్కార్ ఉంది. ఆ బుల్లెట్ ట్రైన్ పేరు నమో. అంటే నాయుడు –మోదీ. అందుకే మనకి గూగుల్ వచ్చింది. దేశానికి 100 రూపాయల పెట్టుబడి వస్తే ఒక్క ఏపీకి 25 రూపాయల పెట్టుబడి వచ్చింది. అదీ సీబీఎన్ బ్రాండ్ సత్తా" అని వివరించారు.

## అధికారంలోకి వచ్చిన రెండోనెల నుంచే గూగుల్ కోసం వేట

"ఆంధ్రప్రదేశ్‌కి వచ్చిన ప్రతి కంపెనీ వెనుక ఒక కథ ఉంది. తీసుకొచ్చిన ప్రతి కంపెనీ వెనుక కష్టం ఉంది. ఇటీవలే ఆర్సెలార్ మిట్టల్ ప్రాజెక్టు వచ్చింది. గూగుల్ స్టోరీ సెప్టెంబర్ 2024లో ప్రారంభమైంది. అధికారంలోకి వచ్చిన రెండు నెలల్లోనే గూగుల్ ప్రతినిధులతో ఇదే విశాఖపట్నంలో మొదటి మీటింగ్ జరిగింది. ఆరోజు జరిగిన మీటింగ్ ఫలితం ఈ రోజు ఒక డేటా సిటీ. ఆ రోజు వాళ్లు ఒక క్లియర్ విజన్‌తో వచ్చారు. మూడు అంశాల్లో క్లారిటీ కావాలని అడిగారు. ఆరోజు వాళ్లు అడిగిన మూడు అంశాలను మనం ఒక మిషన్ మోడ్‌లో తీసుకున్నాం. 13 నెలలు పరుగులు పెట్టాం. వాట్సాప్ గ్రూప్ పెట్టుకొని ప్రతి రోజు ఫాలో అప్ చేశాం" అని లోకేష్ వివరించారు.

## సీఎం నేరుగా పర్యవేక్షించారు..

"విశాఖకు గూగుల్ డేటా సెంటర్ రావడానికి ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర మంత్రి ఆశ్విని వైష్ణవ్ సహకరించారు. ముఖ్యమంత్రి నేరుగా మానిటర్ చేశారు. పాలసీలో మార్పులు కావాలంటే కేంద్రాన్ని ఒప్పించి చేయించారు. ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ఇందుకు సహకరించారు. 13 నెలల కష్టం తరువాత అక్టోబర్ 2025న ఢిల్లీలో గూగుల్ ఏఐ డేటా సెంటర్ ప్రాజెక్ట్ అనౌన్స్ చేశాం. సీఎం 12నెలల టార్గెట్ ఇస్తే 13 నెలల్లో పూర్తి చేశాం. ఆయనను సంతృప్తి పరచాలంటే మేము ఇంకా స్పీడ్ పెంచాలి. ఆయన 25 ఏళ్ల కుర్రాడిలా పరిగెడతారు. మేము అయన వెనుక పరిగెత్తడానికి ప్రయత్నిస్తున్నాం" అన్నారు.

## గూగుల్ డేటా సెంటర్ కాదు... ఏఐ మెగా హబ్

విశాఖలో గూగుల్ 1.35 లక్షల కోట్ల రూపాయలు పెట్టుబడి పెడుతుంది. గూగుల్ ఏర్పాటు చేసేది కేవలం డేటా సెంటర్ కాదు, ఇది ఏఐ మెగా హబ్. 1 గిగావాట్ ఏఐ డేటా సెంటర్ ఏర్పాటు చేయబోతున్నారు. విశాఖ, అనకాపల్లి జిల్లాల్లో ఈ డేటా సెంటర్ రాబోతుంది. 2028కి ఈ ప్రాజెక్ట్ పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ఈ కంపెనీ నిర్మాణంలో ఉన్నప్పుడే 25 వేల మందికి ఉద్యోగాలు వస్తాయి. కంపెనీ ఏర్పాటు పూర్తయ్యాక, గూగుల్ హబ్‌తో పాటు ఇతర అనుబంధ కంపెనీలతో కలిపి డైరెక్ట్ ఌ ఇన్‌డైరెక్ట్ గా 2లక్షల ఉద్యోగాలు వస్తాయి. ఏఐ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, సైబర్ సెక్యూరిటీ, క్లౌడ్ కంప్యూటింగ్, ఎలక్ట్రికల్ ఌ మెకానికల్ సిస్టమ్స్ ఇలా అనేక రంగాల్లో హై క్వాలిటీ జాబ్స్ వస్తాయి.

## ట్రిలియన్ డాలర్ ఎకనమిక్ రీజియన్‌గా విశాఖ

గూగుల్ మెగా డేటా సెంటర్ ఆంధ్రప్రదేశ్‌కి ఒక గ్రోత్ ఇంజిన్ కాబోతుంది.విశాఖ రీజియన్ ట్రిలియన్ డాలర్ ఎకానమీగా రూపుదిద్దుకోనుంది. డిసెంబర్ 2025న నేను గూగుల్ సీఈవో సుందర్ పిచాయ్ గారిని కలిశాను.ఆయన ఆరోజు అన్న మాటలు నాకు ఇంకా గుర్తున్నాయి. ఆంధ్రప్రదేశ్ ఎగ్జిక్యూషన్ స్పీడ్, పాలసీ క్లారిటీ, కమిట్‌మెంట్ గురించి చాలా గొప్పగా మాట్లాడారు. ఆయన మాటలు విన్న తర్వాత నాకు మరింత బలం వచ్చింది. ఇతర రాష్ట్రాలతో కాదు ఇతర దేశాలతో పోటీ పడే స్థాయి మనకు ఉంది.

## మా విజన్ అభివృద్ధి వికేంద్రీకరణ

ఒకే రాష్ట్రం, ఒకే రాజధాని అమరావతి, అభివృద్ధి వికేంద్రీకరణ మా విధానం. ప్రజా ప్రభుత్వం అభివృద్ధి వికేంద్రీకరణకు కట్టుబడి ఉంది. విశాఖపట్నం ఎకనామిక్ జోన్, అమరావతి ఎకనామిక్ జోన్, తిరుపతి ఎకనామిక్ జోన్ మా విజన్. క్లస్టర్ బేస్డ్ డెవలప్‌మెంట్ చేస్తున్నాం. రాయలసీమ –ఎలక్ట్రానిక్స్, రెన్యూవబుల్ ఎనర్జీ, ఆటోమొబైల్, కోస్తా, సీబీజీ ప్లాంట్స్, ఆక్వా, క్వాంటం. ఉత్తరాంధ్ర –ఫార్మా, ఐటీ, డేటా సెంటర్స్. అన్ని ప్రాంతాల అభివృద్ధి మా బాధ్యత. 20లక్షల ఉద్యోగాలు కల్పించడం మా సింగిల్ పాయింట్ ఏజెండా" అని లోకేష్ పేర్కొన్నారు.

## మనది గూగుల్... వారిది గొడ్డలి

లాస్ట్ పంచ్ మనదైతే వచ్చే కిక్ వేరు అని పవనన్న డైలాగ్ ఉంది. మనది గూగుల్... వాళ్లది గొడ్డలి. గూగుల్ వస్తే ఎవరైనా అహ్వానించాలి. కానీ గొడ్డలి పార్టీ ఏమి చేసింది. రాయలసీమలో ఉన్న వైసీపీ ఎంపీ గూగుల్ వద్దని పిల్ వేస్తారు. వాళ్లకి తీసుకురావడం చేతకాదు...వేరేవాళ్లు తెస్తే ఏడుపులు. ఈరోజు భూమి పూజ అయ్యింది. రేపు సీసీడీ పేషెంట్ వచ్చి నేనే గూగుల్ తెచ్చాను అంటారు. గూగుల్ సెర్చ్‌లో గూగుల్ ఎవరు తెచ్చారని అడిగితే నారా చంద్రబాబునాయుడు అని వస్తుంది. నేను చెప్పేది ఒక్కటే.. మాది గూగుల్... మీది గొడ్డలి. బోత్ ఆర్ నాట్ సేమ్" అని లోకేష్ చమత్కరించారు.

## గూగుల్‌కి ధన్యవాదాలు

భారత్, ఆంధ్రప్రదేశ్‌పై నమ్మకంతో వచ్చిన గూగుల్ సంస్థకు నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టు ఎనేబుల్ చేయడంలో కీలకపాత్ర వహించిన అదానీ గ్రూప్‌కి, భారతీ ఎయిర్‌టెల్‌కి అభినందనలు. మా గ్రోత్ స్టోరీలో స్ట్రాంగ్ పార్ట్‌నర్‌గా ఉన్నందుకు విశాఖపట్నం ప్రజలకు కృతజ్ఞతలు. మీ సపోర్ట్, బిలీఫ్, స్పిరిట్ లేకుండా ఇది సాధ్యం కాదు. ఈ ప్రాజెక్ట్ కోసం భూములిచ్చిన రైతులకు నమస్సుమాంజలి. మీ త్యాగం, నమ్మకం ఈ చారిత్రాత్మక ట్రాన్స్‌ఫర్మేషన్‌కి నిజమైన ఫౌండేషన్ అని మంత్రి లోకేష్ అన్నారు.

ఈ కార్యక్రమంలో కేంద్ర రైల్వే, సమాచార, ప్రసార, ఎలక్ట్రానిక్స్, ఐటీ శాఖల మంత్రి అశ్వినీ వైష్ణవ్, ఇతర కేంద్ర మంత్రులు భూపతిరాజు శ్రీనివాస వర్మ, కే.రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, ఎంపీ శ్రీభరత్, గూగుల్ క్లౌడ్, గూగుల్ గ్లోబల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వైస్ ప్రెసిడెంట్ బికాష్ కోలే, భారతి ఎంటర్‌ప్రైజెస్ వైస్ ఛైర్మన్ రాకేష్ మిట్టల్, అదానీ గ్రూప్ ఛైర్మన్ జీత్ అదానీ, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్, యూఎస్ కాన్సులేట్ జనరల్ లారా విలియమ్స్, గూగుల్ ఇండియా వైస్ ప్రెసిడెంట్, కంట్రీ మేనేజర్ ప్రీతి లోబానా, అదానీ గ్రూప్ డైరెక్టర్ కరణ్ అదానీ, టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావుతో పాటు పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.



# విశాఖ పునాదిగా భారత భవిత!

- డిజిటల్ ప్రయాణంలో కొత్తశకం మొదలైంది
- 2047నాటికి ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా విశాఖ
- పదేళ్లలోనే విశాఖ శరవేగంగా అభివృద్ధి సాధిస్తుంది
- అద్భుతమైన ప్రయాణానికి ఇది ఆరంభం మాత్రమే
- 20 లక్షల ఉద్యోగాల కల్పనే ప్రజాప్రభుత్వ ధ్యేయం
- భారత్ ఏఐ శక్తి కాంక్లేవ్‌లో మంత్రి నారా లోకేష్



విశాఖపట్నం (చైతన్య రథం): ఈరోజు కేవలం విశాఖలో గూగుల్ ఏఐ డేటా సెంటర్ ప్రారంభం మాత్రమే కాదని, భారతదేశ డిజిటల్ ప్రయాణంలో నూతన అధ్యాయానికి నాంది అని విద్య, ఐటీ మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు.'భారతదేశ ఏఐ కారిడార్‌ను ఉమ్మడిగా నిర్మించడం అనే అంశంపై' (Collaborating to Deliver Indiaµs AI Corridor) గూగుల్ ఆధ్వర్యంలో విశాఖ నోవాటెల్ హోటల్‌లో జరిగిన భారత్ ఏఐ శక్తి కాంక్లేవ్‌లో మంత్రి నారా లోకేష్ ముఖ్య అతిథిగా మాట్లాడారు. "భారతదేశ డిజిటల్ ప్రయాణంలో నూతన అధ్యాయం ప్రారంభ మైంది. అదేవిధంగా మన ఆంధ్రప్రదేశ్‌కు ఇది కీలక మలుపు. విశాఖపట్నం.. మనం ప్రేమగా వైజాగ్ అని పిలిచే ఈ నగరం సాధారణ నగరం కాదు. దశాబ్దాలుగా ఇది భారతదేశానికి ఒక గేట్‌వేలా పనిచేస్తోంది. భారతదేశంలోని ఖనిజ సంపదను ప్రపంచానికి అనుసంధానించింది. ఈ నగరం ఉక్కుతో నిర్మితమైంది. కానీ ఈరోజు మనం విశాఖ పునాదులను ఏఐ విప్లవంపై నిర్మించబోతు న్నాం. విశాఖ మన దేశ భవిష్యత్తును నిర్మించబోతోందని నేను బలంగా విశ్వసిస్తున్నాను" అన్నారు.

## విశాఖపట్నం వేగంగా అభివృద్ధి చెందుతుంది

"మనం ఈ రోజు ఒక చరిత్రాత్మక మలుపువద్ద ఉన్నాం. ప్రపంచం రోజురోజుకీ మారుతోంది. ప్రపంచం భారీ పరిశ్రమలనుంచి డిజిటల్ మౌలిక సదుపాయాలవైపు, తయారీనుంచి మెషిన్ ఇంటెలిజెన్స్ వైపు మారుతోంది. ఈ ప్రయాణంలో వైజాగ్ మళ్లీ అభివృద్ధి చెందుతోంది. గూగుల్ ఏఐ హబ్ ప్రారంభంతో ఈ మార్పును మనం ప్రత్యక్షంగా చూస్తున్నాం. దేశంలోనే అతిపెద్ద విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి 15 బిలియన్ డాలర్ల పెట్టబడితోపాటు గిగా వాట్ డేటా సెంటర్ ఎకోసిస్టమ్ ఏర్పాటు కానుంది. ఇది సాధారణ వృద్ధి కాదు, భారీస్థాయి అభివృద్ధి. మొదటిసారి వైజాగ్‌లో కేబుల్ ల్యాండింగ్ స్టేషన్లు ఏర్పాటుకానున్నాయి. కనెక్టివిటీ విషయంలో మనం ఇతర రాష్ట్రాలతో పోటీ పడతాం. ఒకప్పుడు పోర్టులు ఈ నగరాన్ని ప్రపంచంతో కలిపినట్లే, ఈ కేబుల్ ల్యాండింగ్ స్టేషన్లు డిజిటల్‌గా ప్రపంచంతో అనుసంధానిస్తాయి" అన్నారు.

## అద్భుతమైన ప్రయాణానికి ఆరంభం

"ప్రపంచవ్యాప్తంగా వర్జీనియానుంచి డబ్లిన్ వరకు డేటా సెంటర్ల ప్రభావాన్ని మనం చూశాం. కాబట్టి ఈ పెట్టుబడిని కేవలం 15 బిలియన్ డాలర్లుగా చూడ కండి. ఇది ఒక బలమైన ఎకోసిస్టమ్‌కు పెట్టుబడి. ఒక అద్భుతమైన ప్రయాణానికి ఆరంభం. ఈ పెట్టుబడివల్ల విశాఖపట్నంలో సుమారు 2 లక్షల ప్రత్యక్ష, పరోక్ష ఉద్యోగాలు వస్తాయి. నూతన పరిశ్రమలు కూడా ఈ ఎకోసిస్టమ్ చుట్టూ అభివృద్ధి చెందుతాయి. ఇది కేవలం ఒక ప్రాజెక్ట్ కాదు. ఇది ఆర్థిక అభివృద్ధికి ఒక మల్టిప్లయర్. డేటా, సంఖ్యల కంటే ఎక్కువగా వైజాగ్‌కు ఉన్న మరో బలం.. ఇక్కడి శక్తి, ప్రతిభ, ఆత్మవిశ్వాసం. 2014లో అతిపెద్ద తుఫాను విశాఖను తాకింది. చెట్లన్నీ నేలకూలాయి. కానీ 48గంటల్లోనే ప్రజలు రోడ్లపైకి వచ్చి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని నవ్వుతూ ఆహ్వానించారు. ఇది ఈనగర ప్రజల స్థయిర్యానికి నిదర్శనం. దీపావళి సమయంలో అగ్నిప్రమాదాల నివారణకు టపాసులు కాల్చవద్దని చంద్రబాబు పిలుపునిస్తే ఒక్కరు కూడా వాటి జోలికి వెళ్లలేదు. అదే వైజాగ్ స్ఫూర్తి, బాధ్యత. ఇది యువత ఆశయాలు కలిగిన నగరం. ఇక్కడ సృజనాత్మకత సహజం. జీవితం, పని సమతుల్యంగా ఉన్న నగరమిది. ఇవన్నీ వైజాగ్‌ను ప్రత్యేకంగా నిలుపుతున్నాయి"అని మంత్రి లోకేష్ ప్రశంసించారు.

## 2047నాటికి ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా విశాఖ

"2047నాటికి ట్రిలియన్ డాలర్ ఆర్థికవ్యవస్థగా విశాఖ ఎకనమిక్ రీజియన్‌ను తీర్చిదిద్దాలనేది ప్రజా ప్రభుత్వ లక్ష్యం. ఇటీవలే ఆర్సెలార్ మిట్టల్ సంస్థతో గ్రీన్ స్టీల్ సిటీకి శంకుస్థాపన చేశాం. అదేవిధంగా ఏఐ, డేటా, ఫార్మా, మెడికల్ డివైసెస్ రంగాల్లో భారీ అభివృద్ధి జరుగుతోంది. ఈ ప్రాంతం కృత్రిమ మేధ (ఏఐ), క్లీన్ ఎనర్జీ, మెడికల్ తయారీ, అడ్వాన్స్‌డ్ మాన్యుఫాక్చరింగ్‌కు కేంద్రంగా మారబోతోంది. హైద రాబాద్ అభివృద్ధిని మనం అందరంచూశాం.ఒకప్పుడు సైబర్ టవర్స్ నిర్మాణానికి చంద్రబాబు సంకల్పించి నప్పుడు అందరూ ఎగతాళిచేశారు.కంప్యూటర్లు అన్నం పెడతాయా? అని విమర్శించారు. కానీ స్పష్టమైన విజన్, పట్టుదలతో అది సాధ్యమైంది. హైదరాబాద్‌లో 30 ఏళ్లలో జరిగిన అభివృద్ధిని.. విశాఖలో వచ్చే పదేళ్లలోనే సాధించాలని మేం లక్ష్యంగా పెట్టుకున్నాం. మావిధానం సింపుల్‌గా ఉన్నా శక్తివంతమైంది.విస్తృతి, సమగ్రత, స్వయం సమృద్ధి, పెట్టుబడులు ఆకర్షించ డం మాత్రమే కాదు..మొత్తం పరిశ్రమలను స్థాపించ డం మా లక్ష్యం. గూగుల్ మాపై నమ్మకం ఉంచి 15 బిలియన్ డాలర్ల పెట్టుబడి పెట్టడం గొప్ప విషయం. ఇది ఇప్పుడు మీ ప్రాజెక్ట్ మాత్రమే కాదు.. మన అందరి ప్రాజెక్ట్. మేం ఎంవోయూలపై కాకుండా షేక్ హ్యాండ్‌లపై నమ్మకం ఉంచుతాం. ఒకసారి మాతో చేతులు కలిపిన తర్వాత అది మీ ప్రాజెక్ట్ కాదు.. మా ప్రాజెక్ట్. దేశానికి వస్తున్న పెట్టుబడుల్లో 25శాతం ఏపీకి వచ్చింది అందుకే" అన్నారు.

## 20 లక్షల ఉద్యోగాల కల్పనే ధ్యేయం

ఆంధ్రప్రదేశ్ కొత్త రాష్ట్రం. మేం చాలా కసితో ఉన్నాం. మమ్మల్ని ఒక స్టార్టప్‌లా చూడండి. చరిత్రలో నాలుగుసార్లు రాష్ట్రాన్ని పునర్నిర్మించుకోవాల్సి వచ్చింది. మొదట మద్రాస్‌లో భాగంగా ఉన్నాం. తర్వాత కర్నూలు రాజధానిగా ఉన్నాం. కొన్నేళ్ల తర్వాత తెలంగాణ, ఏపీ విడిపోయాయి. అందరం కలిసి ఆనాడు హైదరాబాద్‌ను అభివృద్ధి చేసుకున్నాం. తర్వాత విడిపోయాం. మాకు ఉన్న కసి, సంకల్ప బలం మమ్మల్ని ముందుకు తీసుకెళ్తోంది. అందరితో కలిసి మేం చరిత్ర సృష్టించానుకుంటున్నాం. మా కేబినెట్‌లో 25 మంది మంత్రుల్లో 17 మంది కొత్తవారు. శాసనసభ్యుల్లో సగంమంది మొదటిసారిగా ఎన్నికైనవారు. మేం అందరం ఉత్సాహంతో, కసితో పనిచేస్తున్నాం. పెట్టుబడిదారులకు అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తాం. 20 లక్షల ఉద్యో గాల కల్పనే మా ధ్యేయం. ఏపీ, వైజాగ్‌లో పెద్దఎత్తున పెట్టుబడులు పెట్టాలని ఈ సందర్భంగా పారిశ్రామిక వేత్తలకు మంత్రి విజ్ఞప్తిచేశారు.సమావేశంలో గూగుల్ క్లౌడ్, గూగుల్ గ్లోబల్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ వైస్ ప్రెసిడెంట్ బికాష్ కోలేతోపాటు 49 కంపెనీల ప్రతినిధులు, పలువురు పారిశ్రామికవేత్తలు పాల్గొన్నారు.






# సమర్ధ నేతకు సముచిత స్థానం

## నేడు యువ నేత లోకేష్ టీడీపీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ప్రమాణస్వీకారం సందర్భంగా...



రాజకీయం అంటే వారసత్వం కాదు... రాజకీయం అంటే ఒక నిరంతర యుద్ధం. ఆ యుద్ధంలో గాయపడి, అవమానాలను భరించి, ఆ అవమానాలనే ఆయుధాలుగా మార్చుకుని ఎదిగిన ఒక నాయకుడి కథే యువ నేత నారా లోకేష్ జీవితం. ఇది కేవలం ఒక సాధారణ సంప్రదాయ రాజకీయ నాయకుడి ప్రయాణం కాదు... నిప్పు కణిక దావాగ్నిలా మారిన చరిత్ర. ఒకప్పుడు ప్రత్యర్థులు తనపై చేసిన ప్రతి విమర్శను ఒక మెట్టుగా మార్చుకున్నారు. ఎండనక, వాననక 3,132 కిలో మీటర్లు.. లక్షలాది మంది ప్రజల కన్నీళ్లను తుడుస్తూ వేలాది మంది కార్యకర్తలకు భరోసా ఇస్తూ సాగిన యువగళం పాదయాత్ర అడుగులు ఈరోజు ఆయన్ను జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ పీఠం వరకు నడిపించాయి. కార్యకర్త కష్టంలో ఉన్నాడంటే అర్ధరాత్రి అయినా పలకరించే ఆ చొరవ.. సెకండ్ క్యాడర్ నాయకుడికి సైతం "నేనున్నాననే" ధైర్యాన్ని ఇచ్చే ఆ నమ్మకమే ఈరోజు ఆయన్ను అందరివాడిని చేసింది. తెలుగుదేశం పార్టీ గత ఐదేళ్లలో ఎన్నడూ లేని విధంగా అణచివేతను, అక్రమ కేసులను ఎదుర్కొన్నప్పుడు.. కార్యకర్తలు దిక్కుతోచని స్థితిలో ఉన్నప్పుడు లోకేష్ అగ్రభాగాన నిలబడ్డారు. రాజీలేని పోరాటంతో, జైలు గోడల మధ్య ఉన్న నాయకత్వానికి వెలుపల బలమైన గొంతుకయ్యారు. ఆ క్లిష్ట పరిస్థితులే ఆయన్ను ఒక సాధారణ నాయకుడి నుంచి ఒక "క్రైసిస్ మేనేజర్"గా మార్చాయి. భయం నీడలో ఉన్న కార్యకర్త ఇంటికి వెళ్లి, భుజం తట్టి "నేనున్నాననే" భరోసా ఇవ్వడం ఆయన నాయకత్వంలోని మానవీయ కోణాన్ని ఆవిష్కరించింది.

### అపజయాలే నిచ్చెన మెట్లుగా...

2019లో మంగళగిరిలో ఓటమి ఆయన్ను నిరాశకు గురిచేయలేదు. సరిగ్గా అక్కడే ఆయనలోని అసలైన నాయకుడు మేల్కొన్నాడు. ఓటమి నేర్పిన పాఠాలతో, లోపాలను సరిదిద్దుకుంటూ, విమర్శకుల నోళ్లు మూయించేలా తన వాగ్ధాటిని, విషయావగాహన పెంచుకున్నారు. నేడు అసెంబ్లీలో ఆయన మాట్లాడుతుంటే ప్రత్యర్థులకు వణుకు పుడుతుందంటే, అది ఆయన సాధించిన అద్భుతమైన పరివర్తనకు నిదర్శనం. ఓడిపోయిన చోటే గెలవాలి అన్నది ఒక సామాన్య సూత్రం.

> "రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని సునాయాసంగా విజయతీరానికి నడిపించే 'సేనాధిపతి' బాధ్యతను లోకేష్ ఇప్పుడు భుజానికెత్తుకున్నారు. ప్రతి నియోజకవర్గంలో ఎమ్మెల్యేల పనితీరు మెరుగుపరచడం నుంచి బూత్ లెవల్ ఏజెంట్ల శిక్షణ వరకు.. అన్నీ తానై నడిపిస్తున్నారు. ప్రత్యర్థుల కుతంత్రాలను తిప్పి కొట్టడంలో ఆయన ప్రదర్శిస్తున్న చొరవ, వ్యూహరచన చూస్తుంటే.. తెలుగుదేశం విజయం కేవలం కాలం నిర్ణయించాల్సిన ఫార్మాలిటీ మాత్రమే అన్న భావన కలుగుతోంది."

కానీ ఆ గెలుపు కోసం ఐదేళ్ల పాటు అక్కడే మకాం వేసి, ప్రతి ఇల్లు తిరిగి, ప్రతి గుండెను పలకరించడం అసాధారణం. మంగళగిరిలో లోకేష్ సాధించిన అఖండ విజయం కేవలం ఓట్ల గెలుపు కాదు.. అది ఆయన పట్టుదలకు, నిరంతర కృషికి లభించిన పట్టాభిషేకం. ప్రత్యర్థుల కోటలను బద్దలుకొడుతూ ఆయన సాధించిన మెజారిటీ, క్షేత్రస్థాయిలో ఆయన ఎంతగా మమేకమయ్యారో చాటిచెబుతోంది. చంద్రబాబుకి విజన్ ఉంటే, ఆ విజన్‌కు టెక్నాలజీని జోడించిన ఘనత లోకేష్‌దే. పార్టీని కేవలం జెండాలు, అజెండాలకే పరిమితం చేయకుండా... ఐవీఆర్ఎస్, రియల్ టైమ్ డేటా, సోషల్ మీడియా నెట్‌వర్కింగ్‌తో తెలుగుదేశం పార్టీని దేశంలోనే అత్యంత 'డిజిటలైజ్డ్' పార్టీగా తీర్చిదిద్దారు. కార్యకర్తల ఇన్సూరెన్స్ నుంచి వారి సమస్యల పరిష్కారం వరకు ప్రతీదీ వేలిముద్రపై ఉండేలా సాంకేతికతను సామాన్యుడికి చేరువ చేశారు. ఆయన ఆలోచనలు అప్పుడూ ఇప్పుడూ ఎప్పుడూ భవిష్యత్తును ముందుగానే చూస్తాయి.

### 'యువగళం'తో చెరగని ముద్ర

ఎండలు మండినా, వానలు ముంచెత్తినా, ప్రత్యర్థులు అడుగడుగునా అడ్డంకులు సృష్టించినా.. మొక్కవోని దీక్షతో పాదయాత్ర సాగించారు. కుప్పం నుంచి విశాఖ వరకు 3,132 కిలోమీటర్ల మేర ఆయన సాగించిన ప్రయాణం మైలురాయి. ఏసీ గదులకే పరిమితం అవుతారన్న విమర్శకులకు తావీయకుండా సామాన్యుడితో కలిసి నడుస్తూ, వారితోనే భోజనం చేస్తూ, వారి కష్టాలను స్వయంగా వింటూ లోకేష్ ఇచ్చిన భరోసా అమోఘం. ఈ యాత్రతో ఆయన కేవలం జనం మధ్యలోకి వెళ్లలేదు. జనం గుండెల్లోకి వెళ్లారు. యువగళం ద్వారా క్షేత్రస్థాయి సమస్యలను తెలుసుకుని, చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి, పార్టీ మేనిఫెస్టోలో సామాన్యుడి ఆశయాలు ప్రతిబింబించేలా చేశారు. నాయకత్వం అంటే కేవలం ఆజ్ఞలు జారీ చేయడం కాదు. అట్టడుగున ఉన్న కార్యకర్తకు భరోసా ఇవ్వడం. అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో పనిచేసిన కార్యకర్తను గుర్తించే ఒక సరికొత్త పని సంస్కృతిని పార్టీలోకి తీసుకువచ్చారు. సాధారణంగా రాష్ట్ర స్థాయి కీలక నేతలు మంత్రులు, ఎమ్మెల్యేల వంటి ముఖ్య నాయకులతోనే సంభాషిస్తారు. కానీ లోకేష్ శైలి ప్రత్యేకం. ఆయనకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న నియోజకవర్గాల్లోని 'సెకండ్ క్యాడర్' నాయకులతో నేరుగా సంబంధాలు ఉన్నాయి.

### రేపటి తరం ఆశల వారధి

ప్రపంచ దిగ్గజాలను ఆంధ్ర గడ్డకు రప్పించడం ద్వారా 'స్పీడ్ ఆఫ్ బిజినెస్' అంటే ఏమిటో చేసి చూపించారు యువ నేత లోకేష్. యువతకు ఉద్యోగాలు, రాష్ట్రానికి ఆదాయం–ఇదే లక్ష్యంగా ఆయన సాగిస్తున్న పారిశ్రామిక వేట ఆంధ్రప్రదేశ్ గతిని మారుస్తోంది. మెగా డీఎస్సీ, చదువుకునే బిడ్డలకు అమ్మ ఒడి, యువతకు పారిశ్రామిక ఉపాధి.... ఇలా ప్రతి వర్గాన్ని గుండెలకు హత్తుకుని ముందుకు సాగుతున్న నారా లోకేష్ నాయకత్వం ఆంధ్ర రాష్ట్రానికి ఒక వరం. ఆయన వేస్తున్న ప్రతి అడుగు.. రేపటి స్వర్ణాంధ్రప్రదేశ్‌కు నాంది. గత పాలనలో అట్టడుగుకు పోయిన ఆంధ్రప్రదేశ్‌ను మళ్లీ అభివృద్ధి పథంలో అగ్రస్థానంలో నిలబెట్టడం లోకేష్ ముందున్న ప్రధాన లక్ష్యం. కేవలం సంక్షేమం మాత్రమే కాదు సంపద సృష్టి ద్వారా రాష్ట్ర భవిష్యత్తును మార్చాలనేది ఆయన ఆశయం. చంద్రబాబు అనుభవానికి, తన టెక్నాలజీ విజన్‌ను జోడించి.. రాష్ట్రాన్ని పెట్టుబడుల స్వర్గధామంగా, ఐటీ హబ్‌గా మార్చే దిశగా ఆయన వేస్తున్న అడుగులు రేపటి స్వర్ణాంధ్రకు బాటలు వేస్తున్నాయి.

### జాతీయ స్థాయిలో కీలక పాత్ర దిశగా...

తెలుగుదేశం పార్టీలో వర్తమాన వేగాన్ని, భవిష్యత్తు విజన్‌ను జోడిస్తూ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా లోకేష్ బాధ్యతలు చేపట్టడం తెలుగు రాజకీయాల్లో ఒక పెను మార్పునకు సంకేతం. అపర చాణక్యుడు, రాజకీయ ధీశాలి నారా చంద్రబాబునాయుడు అపార అనుభవం, దానికి తోడు నారా లోకేష్ ఆధునిక ఆలోచనా విధానం... ఈ రెండూ కలిస్తే రాష్ట్ర ప్రగతిని పరుగులు తీయించే ఒక పవర్‌ఫుల్ ఇంజన్. తండ్రి వ్యూహాన్ని, కొడుకు తనదైన వేగంతో అమలు చేయడం అనుభవానికి, శక్తికి మధ్య కుదిరిన ఒక అద్భుతమైన సమన్వయం. రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని సునాయాసంగా విజయతీరానికి నడిపించే 'సేనాధిపతి' బాధ్యతను లోకేష్ ఇప్పుడు భుజానికెత్తుకున్నారు. ప్రతి నియోజకవర్గంలో ఎమ్మెల్యేల పనితీరు మెరుగుపరచడం నుంచి బూత్ లెవల్ ఏజెంట్ల శిక్షణ వరకు.. అన్నీ తానై నడిపిస్తున్నారు. ప్రత్యర్థుల కుతంత్రాలను తిప్పి కొట్టడంలో ఆయన ప్రదర్శిస్తున్న చొరవ, వ్యూహరచన చూస్తుంటే.. తెలుగుదేశం విజయం కేవలం కాలం నిర్ణయించాల్సిన ఫార్మాలిటీ మాత్రమే అన్న భావన కలుగుతోంది. తెలుగుదేశం పార్టీని కేవలం రాష్ట్రానికే పరిమితం చేయకుండా దేశవ్యాప్తంగా ఒక శక్తివంతమైన ప్రాంతీయ పార్టీగా, జాతీయ రాజకీయాల్లో కీలక భూమిక పోషించేలా తీర్చిదిద్దడమే ఆయన లక్ష్యం. జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఆయన వేసే ప్రతి అడుగు, దేశ రాజకీయాల్లో తెలుగువారి ఆత్మగౌరవాన్ని మరోసారి చాటిచెప్పబోతోంది. చరిత్రను అనుకరించడం ఎవరైనా చేస్తారు.. కానీ చరిత్రను సృష్టించడం కొందరికి మాత్రమే సాధ్యం. నారా లోకేష్ ఈరోజు ఆ దిశగానే అడుగులు వేస్తున్నారు.

### కార్యకర్తల ఆశాకిరణం

ఈరోజు లోకేష్ తెలుగుదేశం పార్టీ పునర్వైభవానికి ఒక నిశ్చయమైన హామీ. రాష్ట్రంలోని ప్రతి అట్టడుగు కార్యకర్తకు లోకేష్ ఒక 'ఆశల వారధి'. కష్టకాలంలో పార్టీని కాపాడుకుంటూ, కార్యకర్తల కన్నీళ్లను తుడుస్తూ ఆయన సాగించిన పయనం అజేయమైనది. కార్యకర్తలు ఆశించే సంక్షేమం, యువత కలలుగనే ఉద్యోగ ఉపాధి అవకాశాలు, రాష్ట్రం కోరుకునే సర్వతోముఖాభివృద్ధి.. ఈ మూడు పట్టాల మీద నవ్యాంధ్రప్రదేశ్‌ను పరుగులు తీయించగల సత్తా ఆయనకు ఉందనడానికి వర్తమాన పరిణామాలే నిదర్శనం. నాయకులు ఆశించే రాజకీయ స్థిరత్వం, ప్రజలు కోరుకునే సుపరిపాలన లోకేష్ ఆధునిక దృక్పథంతోనే సాధ్యం. ఆయన కేవలం వచ్చే ఎన్నికల కోసం పని చేయడం లేదు... రాబోయే తరాల భవిష్యత్తుకు పునాదులు వేస్తున్నారు. చంద్రబాబునాయుడు నిర్మించిన క్రమశిక్షణ అనే పునాదిపై, లోకేష్ 'అభివృద్ధి' అనే మహాసౌధాన్ని నిర్మిస్తారనడంలో ఏమాత్రం సందేహం లేదు. చివరగా ఒక్క మాట.. నిన్నటి వరకు ఆయనపై విమర్శలు చేసిన వారు సైతం నేడు ఆయన పనితీరును చూసి మౌనంగా ప్రశంసిస్తున్నారు. రాజకీయం అంటే కేవలం అధికారం కాదు, అదొక బాధ్యత అని చాటి చెప్తున్న నిఖార్సైన నాయకుడు ఆయన. లోకేష్ నాయకత్వాన తెలుగుదేశం పార్టీ జాతీయ స్థాయిలో ఒక వెలుగు వెలగబోతోంది. తెలుగు జాతి కీర్తి కిరీటంలో మరో సువర్ణాధ్యాయానికి నాంది కాబోతోంది.

**ఎస్పీ సాహెబ్**
టీడీపీ రాష్ట్ర కార్యదర్శి




చైతన్యరథం




## కేంద్ర మంత్రిది స్ఫూర్తిదాయక ప్రసంగం

### ఎక్స్ ట్వీట్‌లో సీఎం చంద్రబాబు ప్రశంస

అమరావతి (చైతన్య రథం): కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ విశాఖపట్నం గూగుల్ డేటా సెంటర్ శంకుస్థాపన కార్యక్రమంలో స్ఫూర్తిదాయకమైన, ప్రభావవంతమైన ప్రసంగం చేశారని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రశంసించారు. ఈ సందర్భంగా ఎక్స్‌లో ట్వీట్ చేస్తూ.. 'కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ ప్రసంగం అక్కడ హాజరైన ప్రతిఒక్కరినీ ఎంతగానో ప్రభావితం చేసింది. గూగుల్ ఏఐ హబ్ ఫౌండేషన్ కార్యక్రమం అనంతరం, కేంద్ర మంత్రితో కలిసి విశాఖపట్నంలోని సౌత్ కోస్ట్ రైల్వే జోన్ కార్యాలయా నికి వెళ్లాను. అక్కడ జరిగిన సమీక్షా సమావేశంలో పాల్గొ న్నాము. సమావేశంలో, కొనసాగుతున్న రైల్వే ప్రాజెక్టులను సమీక్షించి, రాష్ట్రవ్యాప్తంగా అనుసంధానాన్ని మెరుగుపరచ డానికి కొత్త అవకాశాలను అన్వేషించాము. ముఖ్యంగా మన ఓడరేవులతో సంబంధాలను బలోపేతం చేయడంపై ప్రత్యేక దృష్టి సారించాము" అని సీఎం చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.




## ఏఐలో భారత్ ముందడుగు!

### అదానీ గ్రూప్ చైర్‌పర్సన్ జీత్ అదానీ

విశాఖపట్నం (చైతన్య రథం): విశాఖలో గూగుల్ క్లౌడ్ ఏఐ డేటా సెంటర్ ఏర్పాటుతో భారత్ ఏఐలో పెద్ద ముందడుగు వేసిందని అదానీ గ్రూప్ చైర్‌పర్సన్ జీత్ అదానీ వ్యాఖ్యానించారు. విశాఖ సమీపాన తర్లువాడవద్ద ప్రతిష్టాత్మక గూగుల్ డేటా సెంటర్ భూమిపూజ కార్యక్రమానికి జీత్ అదానీ హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో జీత్ అదానీ మాట్లాడతూ.. "గిగావాట్ హైపర్ స్కేల్ ఏఐ డేటా సెంటర్ నిర్మాణంతో ఏఐ రంగంలో భారత్ పెద్ద ముందడుగు వేసింది. కంప్యూట్ రంగంలో ఈ ఏఐ డేటా సెంటర్ నిర్మాణంతో విశాఖ అత్యంత ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. ఇప్పటి వరకూ ముంబయి, చెన్నైలోనే పరిమితమైన డేటా సెంటర్‌లు ఇక విశాఖలోకి అడుగుపెట్టాయి. విశాఖ నగరం ఇక భారత కొత్త డిజిటల్ గేట్ వేగా మారుతుంది. భారత్‌తోపాటు అంతర్జాతీయంగా వివిధ ప్రాంతాలకు ఈ ఏఐ డేటా సెంటర్ ద్వారా కనెక్టివిటీ పెరుగుతుంది. సీఎం చంద్రబాబులాంటి విజనరీ లీడర్ నేతృత్వంలో డిజిటల్ ఇన్‌ఫ్రా వేగంగా నిర్మితమవుతుంది. విశాఖ నగరం ఏఐ రివల్యూషన్‌కు నాంది పలికింది. 100 బిలియన్ డాలర్ల పెట్టుబడితో ఏఐ డేటా సెంటర్లను ఏర్పాటు చేయాలని అదానీ గ్రూప్ నిర్ణయించింది. ఎక్కువమంది ప్రజలకు, వాణిజ్యానికి, పరిశ్రమలకు ఏఐ సేవలు అందించాలన్నదే మా ఆలోచన" అని వివరించారు.

## విశాఖ కాదు..

# ఇక ఏఐ పట్నం!

- ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు విజన్‌కు సెల్యూట్
- గూగుల్ క్లౌడ్ ఇండియా ఏఐ హబ్ ద్వారా విశేష సేవలు
- కేంద్ర ఐటీ మంత్రి అశ్వినీ వైష్ణవ్ ఉద్ఘాటన



విశాఖపట్నం (చైతన్య రథం): గూగుల్ క్లౌడ్ ఇండియా ఏఐ హబ్ శంకుస్థాపనతో విశాఖపట్నం దిశ, దశ మారినట్టేనని కేంద్ర రైల్వే, సమాచార, ప్రసార, ఎలక్ట్రానిక్స్, ఐటీ మంత్రి అశ్వినీ వైష్ణవ్ జోస్యం చెప్పారు. విశాఖ సమీపాన తర్లువాడవద్ద ప్రతిష్టాత్మక గూగుల్ డేటా సెంటర్ భూమిపూజ కార్యక్రమానికి హాజరైన కేంద్ర మంత్రి వైష్ణవ్ మాట్లాడుతూ.. "విజనరీ లీడర్ చంద్రబాబు హైదరాబాద్‌లో నిర్మించిన సైబర్ టవర్ ఐటీకి ఐకానిక్. గూగుల్ ఏఐ డేటా సెంటర్‌తో విశాఖపట్నం ఇక ఏఐ పట్నంగా మారడం ఖాయం" అన్నారు. "ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు విజన్‌కు సెల్యూట్ చేస్తున్నాను. విద్య, వైద్యం, ఏరోస్పేస్, లాజిస్టిక్స్, వ్యవసాయం ఇలా వేర్వేరు రంగాల్లో ఏఐ విప్లవం వస్తోంది. గూగుల్ క్లౌడ్ ఇండియా ఏఐ హబ్ ద్వారా విశేషమైన సేవలు అందుతాయని విశ్వసిస్తున్నా. ఎంఓయూ కుదుర్చుకున్న అతి తక్కువ సమయంలోనే గూగుల్ ఏఐ డేటా హబ్ శంకుస్థాపన జరగడం చిన్న విషయమేమీ కాదు. ఏఐ డేటా సెంటర్‌ను ప్రధాని మోదీ చేతుల మీదుగా ప్రారంభించుకునే రోజు దగ్గర్లోనే ఉందనడానికి ఈ వేగం ఒక సంకేతం" అని కరతాళ ధ్వనుల మధ్య ప్రకటించారు. ఐటీ సేవల రంగంలో భారత్ లీడర్‌గా ఎదిగిందని, అందుకు మన దేశంలోని నాయకత్వం కీలకంగా వ్యవహరిస్తోందని స్పష్టం చేవారు. "గతంలో ఉత్పత్తిరంగంపై భారత్ ముందుకు వెళ్లలేకపోయింది. సెమీ కండక్టర్లు, చిప్, ల్యాప్ టాప్, మొబైల్ ఉత్పత్తులలాంటి ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తిలో వెనుకబడ్డాం. ప్రధాని మోదీ చొరవతో మొబైల్ మాన్యుఫాక్చరింగ్ రంగంలో ఇప్పుడు ముందడుగు వేశాం. భారత్‌నుంచి ఇప్పుడు మొబైల్ ఫోన్ అత్యధికంగా ఎగుమతి అవుతున్నాయి. దేశీయంగా అవసరమైన 50 శాతం ఎలక్ట్రానిక్ పరికరాలను మన దేశంలోనే ఉత్పత్తి చేసుకుంటున్నాం. మేజర్ ఎలక్ట్రానిక్స్ డెవలప్మెంట్, డిజైన్ చేసే దేశంగా భారతదేశాన్ని గుర్తించాలి. సెమీ కండక్టర్ మిషన్‌లో భాగంగా ఇప్పటికే వాణిజ్య పరమైన ఉత్పత్తిని ప్రారంభించాం. సెమీ కండక్టర్లు, ఎలక్ట్రానిక్స్ పరికరాల ఉత్పత్తిలో భారత్ ఎంతో ఎదిగింది. డేటా సెంటర్లకు అవసరమైన సర్వర్లను కూడా దేశంలోనే ఉత్పత్తి చేసేలా టెక్ కంపెనీలు కృషి చేయాలి. గూగుల్ కూడా తమ సర్వర్లను, జీపీయూ, చిప్‌లను ఇక్కడే ఉత్పత్తి చేసేలా చూడాలి. భారతదేశం చేస్తున్న ఈ సూచనను గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్‌కు కూడా తెలియచేయాలని విజ్ఞప్తి చేస్తున్నా. దీనివల్ల తక్కువ వ్యయంతోనే నాణ్యమైన ఉత్పత్తులు తయారు చేసేందుకు వీలుంది. విశాఖనుంచి 3 సబ్ సీ కేబుల్స్‌ను వేస్తున్నందుకు గూగుల్‌కు ధన్యవాదాలు. ఆస్ట్రేలియా, మిడిల్ ఈస్ట్ మీదుగా యూరోప్‌కు, ఆఫ్రికా మీదుగా అమెరికాకు వెళ్లేలా ఈ సబ్ సీ కేబుల్స్ వేస్తున్నారు" అని వివరించారు. ఏపీలో రైల్వే అభివృద్ధిపై మాట్లాడుతూ. "డబుల్ ఇంజన్ బులెట్ ట్రైన్ సర్కార్ ద్వారా ఏపీకి రూ.10,134 కోట్ల రైల్వే బడ్జెట్‌ను కేటాయించాం. గతంలో ఉమ్మడి ఏపీకి కేవలం రూ.886 కోట్లు మాత్రమే బడ్జెట్ ఉండేది. ప్రస్తుతం రూ.1.06 లక్షల కోట్ల రైల్వే ప్రాజెక్టులు ఏపీని కనెక్ట్ చేస్తూ నిర్మాణంలో ఉన్నాయి. దేశంలోనే తొలిసారి నవ నిర్మాణ్ ప్రాజెక్టు ద్వారా ఏపీలో 74 స్టేషన్లను ఆధునీకరిస్తున్నాం. 832 ఫ్లైఓవర్లు, అండర్ పాస్‌ల నిర్మాణం జరిగాయి. 1039 కిలోమీటర్లమేర రైల్వే లైన్ నిర్మాణం జరుగుతోంది. 100 శాతం ఎలక్ట్రిఫికేషన్ పూర్తి చేసుకున్న రాష్ట్రం ఏపీ. 16 వందే భారత్ సర్వీసులు ఏపీలో నడుస్తున్నాయి. 22 అమృత్ భారత్ సర్వీసులు కూడా ఏపీనుంచి నడుస్తున్నాయి. రైళ్ల డిజైన్, ఉత్పత్తిలో చాలా జాగ్రత్తలు తీసుకున్నాం. ఏపీలో సౌత్ కోస్ట్ రైల్వే జోన్‌లాంటి కీలకమైన విభజన హామీని కేంద్రం నెరవేర్చింది. 2026 జూన్ 1న సౌత్ కోస్ట్ రైల్వే జోన్‌ను అధికారికంగా నోటిఫై చేయబోతున్నాం. అమరావతి నుంచి హైదరాబాద్‌కు బులెట్ ట్రైన్ ప్రాజెక్టు కూడా త్వరలోనే సాకారం కానుంది. 70 నిమిషాల్లో అమరావతినుంచి హైదరాబాద్‌కు చేరుకునేలా ఈ ప్రాజెక్టు వస్తోంది. 112 నిముషాల్లో అమరావతినుంచి చెన్నైకు చేరుకునేలా బులెట్ ట్రైన్ నిర్మాణం చేస్తాం. అభివృద్ధిలోనూ, సంక్షేమంలోనూ దక్షిణాది రాష్ట్రాలకు కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం పూర్తి న్యాయం చేస్తుంది. ప్రతిపక్ష పార్టీలు మాత్రం ప్రతీ అంశాన్నీ రాజకీయం చేస్తున్నాయి. కోల్‌కోతానుంచి చెన్నై వరకూ ఉన్న తూర్పు కోస్తా రైల్వే డబుల్ లైన్లను ఫోర్ లైన్లుగా మారుస్తాం. కంటైనర్, ఫ్రైట్ ట్రైన్లతోపాటు 500 రైళ్లతో ఈ ప్రాంతాన్ని అనుసంధానిస్తాం" అని కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ స్పష్టం చేశారు.

# ఏఐ ఎకానమీ దిశగా ఏపీ పరుగు

### గూగుల్ క్లౌడ్ గ్లోబల్ ఇన్‌ఫ్రా వైస్ ప్రెసిడెంట్ బికాస్ కోలే



విశాఖపట్నం (చైతన్య రథం): విశాఖపట్నంలో ఏర్పాటు చేస్తున్న గూగుల్ ఏఐ డేటా సెంటర్‌తో ఏఐ ఎకానమీ దిశగా ఏపీ పరుగందుకున్నట్టేనని గూగుల్ క్లౌడ్ గ్లోబల్ ఇన్‌ఫ్రా వైస్ ప్రెసిడెంట్ బికాస్ కోలే వ్యాఖ్యానించారు. విశాఖ సమీపాన తర్లువాడవద్ద ప్రతిష్టాత్మక గూగుల్ డేటా సెంటర్ భూమిపూజ కార్యక్రమానికి బికాస్ కోలే హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడుతూ.. "గూగుల్ ఇండియా ఏఐ హబ్‌కు విశాఖలో చేసిన శంకుస్థాపన 2047 వికసిత్ భారత్‌కు పునాది రాయి లాంటిది. ఏఐ యుగంలో విశాఖలో ఏర్పాటు చేస్తున డేటా సెంటర్ కీలక పాత్ర పోషించనుంది. భారత డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్‌లోనూ ఈ డేటా సెంటర్ అత్యంత ముఖ్యమైన అంశం. గ్లోబల్ ఏఐ ఎకానమీ దిశగా ఇప్పుడు విశాఖ, ఆంధ్రప్రదేశ్ పరుగులు పెడుతోంది. ఇంటర్నేషనల్ సబ్ సీ గేట్ వేగా ఉన్న ముంబై, చెన్నైలతోపాటు విశాఖ కూడా ఇప్పుడు కీలకంగా మారింది. కొత్త ఫైబర్ ఆప్టిక్ లైన్లు ఇతర ప్రాంతాలతో విశాఖను అనుసంధానిస్తాయి. సముద్ర గర్భ లైన్లతో సంప్రదాయ నౌకాయాన మార్గాలు ఇక డిజిటల్ ట్రేడ్ రూట్లుగా మారతాయి. అదానీ కనెక్స్, ఎయిర్ టెల్ నెక్స్‌ట్రా ఈ డేటా సెంటర్ ఏర్పాటులో భాగస్వామ్యం వహిస్తున్నందుకు ధన్యవాదాలు. ఇండస్ట్రియల్ కారిడార్‌గా ఎదుగుతున్న ఈ ప్రాంతానికి టెక్ ఫ్యూచర్‌ను అందించేలా ఈ డేటా సెంటర్ ఉంటుంది. స్థానిక యువతకు ఉద్యోగ భద్రత, ఇంధన భద్రత, నీటి వినియోగంలాంటి అంశాలతో స్థానిక భాగస్వామ్యంతో ముందుకు అడుగులు వేస్తాం. యువతకు భవితను అందించేలా వారికి అడ్వాన్స్‌డ్ క్లౌడ్, ఏఐలో శిక్షణ కార్యక్రమాలు కూడా గూగుల్ నిర్వహిస్తుంది. 10 వేలమందికి పైగా మహిళలకు మైక్రో ఎంటర్‌ప్రైజ్‌గా మారేందుకు కూడా సహకారం అందిస్తుంది. న్యూ ట్రాన్స్‌మిషన్ లైన్లు, ఎనర్జీ స్టోరేజి సిస్టమ్స్‌లాంటివి ఈ ప్రాంతానికి ఇంధన భద్రతను కల్పిస్తాయి. విశాఖలోని వివిధ నివాస ప్రాంతాలు, పర్యావరణ పరిరక్షణతోపాటు ఈ ప్రాంతానికి ఆర్థిక స్థిరత్వం కల్పించేలా డేటా సెంటర్ నిర్మితమవుతుంది" అని వివరించారు.



చైతన్యరథం

## విశాఖలో డెల్టా ఎలక్ట్రానిక్స్ ఇన్నోవేషన్

# సెంటర్ ఏర్పాటును పరిశీలించమన్న మంత్రి లోకేష్

### డెల్టా ప్రెసిడెంట్ బెంజిమన్ లిన్‌తో మంత్రి భేటీ





విశాఖపట్నం (చైతన్య రథం): డెల్టా ఎలక్ట్రానిక్స్ ఇండియా ప్రెసిడెంట్ బెంజిమన్ లిన్‌తో రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ మంత్రి నారా లోకేష్ మంగళవారం విశాఖపట్నంలో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ... విశాఖపట్నంలో డెల్టా ఎలక్ట్రానిక్స్ ఇన్నోవేషన్, ఆర్ అండ్ డి సెంటర్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ ఫెసిలిటీ "స్మార్ట్ మాన్యుఫాక్చరింగ్" సాఫ్ట్‌వేర్, డేటా సెంటర్ ఆప్టిమైజేషన్ అల్గారిథమ్‌లు, ఎనర్జీ స్టోరేజ్ మేనేజ్‌మెంట్ సిస్టమ్స్‌పై ఫోకస్ చేస్తుంది. రాష్ట్రంలో డేటా సెంటర్ ఆపరేటర్ల ర్యాపిడ్ ఇన్‌ఫ్లక్స్‌కు అవసరమైన థర్మల్ అండ్ పవర్ మేనేజ్‌మెంట్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సరఫరా చేయడానికి, ఏపీలో డెడికేటెడ్ మాన్యుఫాక్చరింగ్ ఫెసిలిటీ స్థాపించండి. బ్యాటరీ ర్యాక్స్, పవర్ కండిషనింగ్ సిస్టమ్స్, ఎనర్జీ మేనేజ్‌మెంట్ సిస్టమ్స్‌ను కవర్ చేసే ఫుల్లీ ఇంటిగ్రేటెడ్, ఇన్-హౌస్ బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్స్ మాన్యుఫాక్చరింగ్, అసెంబ్లీ ఫెసిలిటీ సెటప్ యూనిట్ ఏర్పాటు చేయాలని మంత్రి లోకేష్ ప్రతిపాదించారు.

డెల్టా ఎలక్ట్రానిక్స్ అండ్ థర్మల్ సంస్థ.. మేనేజ్‌మెంట్ సొల్యూషన్స్‌లో గ్లోబల్ లీడర్. ప్రధానంగా నాలుగు వ్యాపార విభాగాల్లో ఆపరేట్ చేస్తారు. పవర్ ఎలక్ట్రానిక్స్, మొబిలిటీ, ఆటోమేషన్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్. వారికి ప్రపంచవ్యాప్తంగా 51 ఫ్యాక్టరీలు, 73 ఆర్ అండ్ డి సెంటర్లు, 157 సేల్స్ ఆఫీసులున్నాయి.

ఏప్రిల్ 2026నాటికి వారి మార్కెట్ క్యాపిటల్ 166.97 బిలియన్ డాలర్లుగా ఉంది. డెల్టా ఎలక్ట్రానిక్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ జూన్ 20, 2008న బెంగళూరులో స్థాపించబడింది. డెల్టా ఎలక్ట్రానిక్స్‌కు రుద్రపూర్ (ఉత్తరాఖండ్), గుర్గావ్ (హర్యాన), కృష్ణగిరి (తమిళనాడు)లో మాన్యుఫాక్చరింగ్ ఫెసిలిటీలున్నాయి, గుర్గావ్, బెంగళూరులో ఆర్ అండ్ డి సెంటర్లున్నాయి. డెల్టా ఎలక్ట్రానిక్స్ సెప్టెంబర్ 2027 నాటికి భారతదేశంలో 500 మిలియన్ డాలర్ల పెట్టుబడులు పెట్టాలని ప్లాన్ చేస్తోంది. మాన్యుఫాక్చరింగ్ విస్తరణ, సప్లయర్ ఎకోసిస్టమ్, హౌసింగ్, సస్టైనబిలిటీ ఇనిషియేటివ్‌లపై ప్రధానంగా దృష్టి సారిస్తోంది.



**విశాఖలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టీడీపీ కార్యకర్తలు, నాయకులు, ప్రజలను కలిసిన విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్. ప్రజలు, కార్యకర్తలనుంచి అర్జీలు స్వీకరించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చిన లోకేష్.**















సింహాచలంలో
శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ
స్వామిని దర్శించుకున్న ముఖ్యమంత్రి
చంద్రబాబు నాయుడు/ కేంద్ర మంత్రులు
అశ్విని వైష్ణవ్ గారు, కేంద్రమంత్రులు
పెమ్మసాని చంద్రశేఖర్ గారు,
రామ్మోహన్ నాయుడు గారు,
రాష్ట్ర మంత్రులు.











చైతన్యరథం











విశాఖపట్నంలో గూగుల్ క్లౌడ్ ఇండియా ఏఐ హబ్ శంకుస్థాపన కార్యక్రమంలో మాట్లాడుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు. కార్యక్రమంలో కేంద్రమంత్రులు అశ్వినీ వైష్ణవ్, పెమ్మసాని చంద్రశేఖర్, శ్రీనివాసవర్మ, రాష్ట్ర విద్య, ఐటీ మంత్రి నారా లోకేష్, రాష్ట్రమంత్రులు, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.














# చంద్రబాబు విజన్‌తో రాష్ట్రంలో..
# విద్యుత్ ధగధగలు

## సంస్కరణల సత్ఫలితాలతో ధరల తగ్గింపు దిశగా అడుగులు



చంద్రబాబునాయుడు 1995లో తొలిసారి ముఖ్యమంత్రి అయ్యే నాటికి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ తీవ్ర విద్యుత్ సంక్షోభంలో చిక్కుకుని ఉంది. విద్యుత్ వ్యవస్థ పనితీరు అస్తవ్యస్తంగా మారింది. కరెంట్ ఎప్పుడు పోతుందో, ఎప్పుడు వస్తుందో తెలియని పరిస్థితి. నిత్యం విద్యుత్ కోతలతో ప్రజలు, చదువుకునే విద్యార్థులు, మోటార్లు కాలిపోయి పంటలు ఎండిపోయి రైతులు, వ్యాపారులు, పరిశ్రమలు మూతపడి పారిశ్రామికవేత్తలు అవస్థలు పడేవారు. విద్యుత్ సంక్షోభం ఏర్పడి రాష్ట్ర అభివృద్ధికి అడ్డంకిగా మారింది. తీవ్ర విద్యుత్ కొరతను అర్థం చేసుకున్న అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని అత్యంత సాహసోపేతమైన దూరదృష్టితో కూడిన విద్యుత్ సంస్కరణలకు శ్రీకారం చుట్టి అమలు చేశారు. ఆయన తెచ్చిన విద్యుత్ సంస్కరణలు భారతీయ విద్యుత్ రంగ చరిత్రలో ఒక కీలక మలుపు. విద్యుత్ కొరతను అధిగమించడానికి ఆయన బహుముఖ వ్యూహాన్ని అనుసరించి తాత్కాలిక ఉపశమన చర్యలతో పరిమితం కాకుండా దీర్ఘకాలిక సంస్కరణలతో విద్యుత్ రంగానికి కొత్త దిశను చూపించారు. విద్యుత్ ఉత్పత్తి పెంచేందుకు రాష్ట్ర విద్యుత్ బోర్డును ఏపీ జెన్కో, ఏపీ ట్రాన్స్‌కో, డిస్కం... మూడు వ్యవస్థలుగా విభజించి బాధ్యత పెంచారు. విద్యుత్ బోర్డు విభజన ద్వారా జవాబుదారీ పెంచడమే కాకుండా నిర్వహణ లోపాలను తగ్గించారు. ఈ చర్యల ద్వారా రాష్ట్ర విద్యుత్ ఉత్పత్తి, సగటు వినియోగం గణనీయంగా పెరిగింది. విద్యుత్ కొరతతో ఇబ్బందులుపడుతున్న రాష్ట్రం క్రమంగా సరిపడా విద్యుత్ అందించగల స్థాయికి చేరుకుంది. పరిశ్రమల విస్తరణకు, ఐటీ రంగ అభివృద్ధికి, వ్యవసాయానికి అవసరమైన విద్యుత్ సరఫరా మెరుగుపడింది.

### మిగులు విద్యుత్ దిశగా ఏపీ ముందడుగు

విద్యుత్ డిమాండ్‌ను తట్టుకోవడానికి, ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచడానికి చంద్రబాబు ప్రభుత్వ-ప్రైవేటు భాగస్వామ్యం (పీపీపీ) ప్రైవేటు పెట్టుబడులను ఆహ్వానించారు. థర్మల్-హైడల్ ప్రాజెక్టులు కొత్త ప్లాంట్ల ఏర్పాటుతోపాటు ఉన్న ప్లాంట్ల సామర్థ్యాన్ని పెంచడం ద్వారా మిగులు విద్యుత్ దిశగా అడుగులు పడ్డాయి. సౌర, పవన విద్యుత్ పునరుత్పాదక ఇంధన వనరుల ప్రాముఖ్యతను అప్పుడే గుర్తించి వాటికి పునాదులు వేశారు. ప్రభుత్వరంగ ప్లాంట్ల బలోపేతం విజయవాడ థర్మల్ పవర్ స్టేషన్, రాయలసీమ థర్మల్ పవర్ ప్రాజెక్ట్, ప్లాంట్ లోడ్ ఫ్యాక్టర్ ను గణనీయంగా పెంచి, దేశంలోనే అత్యుత్తమ ప్రదర్శన కనబరిచేలా చేశారు. కాకినాడ వద్ద 'స్పెక్ట్రమ్'-'జీవీకే' వంటి ప్రాజెక్టులు ఆయన హయాంలోనే పట్టాలెక్కాయి. జల విద్యుత్ శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్ పవర్‌హౌస్ వంటి ప్రతిష్టాత్మక ప్రాజెక్టుల ద్వారా పీక్ డిమాండ్ సమయంలో తక్కువ ఖర్చుతో విద్యుత్ అందించే ప్రయత్నం చేశారు. విద్యుత్ సరఫరాలో జరిగే లైన్‌లాస్‌లను తగ్గించడానికి అధునాతన సాంకేతికత ఉపయోగించారు. వంద శాతం మీటరింగ్ విధానాన్ని ప్రవేశపెట్టి విద్యుత్ చౌర్యాన్ని అరికట్టారు. దూరదృష్టితో విద్యుత్ సంస్కరణలు తీసుకొచ్చి లక్షలాది ట్రాన్స్‌ఫార్మర్లు, వేలాది సబ్ స్టేషన్లు నిర్మాణం చేశారు. బలహీనంగా వున్న విద్యుత్ లైన్లను బలోపేతం చేశారు. దానివల్ల లైన్‌లాస్ తగ్గించి ఉత్పత్తి పెంచి విద్యుత్ కోతలను నివారించారు.గృహ అవసరాలకు, వ్యవసాయానికి, పరిశ్రమలకు సరిపడినంత విద్యుత్ అందజేయడం తో ప్రజల జీవన ప్రమాణాలు పెరిగాయి. సంస్కరణల పట్ల తీవ్ర వ్యతిరేకత ఏర్పడి రాజకీయ పోరాటాలు జరిగి రాజకీయంగా ఆయనకీ నష్టం జరిగి ప్రతిపక్షంలో కూర్చోవాల్సి వచ్చినా ఆయన రాష్ట్రాభివృద్ధి కోసం వెనుకాడలేదు. ఆయన సంస్కరణలు ఆంధ్రప్రదేశ్‌ను ఐటీ, పారిశ్రామిక రంగాల్లో అగ్రగామిగా నిలబెట్టాయి. నిరంతర విద్యుత్ సరఫరాతో పరిశ్రమలు రాష్ట్రానికి రావడం ప్రారంభించాయి. విద్యుత్ సంస్కరణలు కేవలం ఒక్క విద్యుత్ శాఖలో మార్పులు మాత్రమే కాదు అవి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను బలోపేతం చెయ్యడానికి ఉపయోగపడ్డాయి. క్రిసిల్-ఇక్రాల గుర్తింపు ద్వారా ఏపీ ట్రాన్స్ కోను దేశంలోనే అత్యుత్తమ ఎలక్ట్రిసిటీ బోర్డుగా నిలిపారు చంద్రబాబు.

### సీబీఎన్ హయాంలోనే అత్యధిక విద్యుదుత్పత్తి


స్వాతంత్ర్యం వచ్చిన 79 సంవత్సరాల్లో ఆంధ్రప్రదేశ్‌ని పరిపాలించిన 19 ముఖ్యమంత్రులు 30,112 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేశారు. అందులో చంద్రబాబునాయుడు ఒక్కరే 22వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చెయ్యడం రాష్ట్రాభివృద్ధి పట్ల ఆయన అంకితభావానికి నిదర్శనం. ఉమ్మడి రాష్ట్రంలో విజయవాడ థర్మల్ ప్రాజెక్టు 9సార్లు, రాయలసీమ థర్మల్ ప్రాజెక్టు 5సార్లు, కొత్తగూడెం థర్మల్ ప్రాజెక్ట్ 4సార్లు బంగారు పతకాలు సాధించే స్థాయికి చేర్చారు. వాటిని ఉమ్మడి రాష్ట్రంలో సబ్ స్టేషన్ల సంఖ్యను 1,539 నుంచి 2,390కి పెంచి నాణ్యమైన విద్యుత్ అందించారు. మానవాళి మనుగడకు, రాష్ట్ర అభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి గాలి, నీరు తర్వాత అత్యంత అవసరమైన అంశంగా గుర్తించారు. ఉమ్మడి రాష్ట్రంలో 19 లక్షల విద్యుత్ కనెక్షన్లను క్రమబద్ధీకరించి 66.90 లక్షల కొత్త కనెక్షన్లతో మొత్తం 1.51 కోట్ల వినియోగదారులతో దేశంలోనే అగ్రగామిగా నిలిపారు. వ్యవసాయ రంగానికి 37.04 శాతం విద్యుత్తును అందించారు. సౌర, పవన విద్యుత్ ఉత్పత్తి రంగంలో కేంద్రంతో అవగాహన ఒప్పందం కుదుర్చుకుని అతి తక్కువ సమయంలో 22.5 మిలియన్ యూనిట్ల విద్యుత్ లోటును అధిగమించి 24 గంటలు నిరంతర విద్యుత్ అందించిన తొలి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు. నవ్యాంధ్రలో ఐదేళ్లు పేద, మధ్య తరగతి వారిపై భారం మోపకూడదని విద్యుత్ చార్జీలు పెంచకుండా పేదల పక్షపాతిగా నిలిచారు. దేశంలో ఐదేళ్లలో 2014-19 మధ్య 14,655 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్లను నెలకొల్పారు. 2014-19 మధ్య రాష్ట్రంలో 7వేల మెగావాట్ల సామర్థ్యంతో సౌర, పవన విద్యుత్ ప్రాజెక్టులు స్థాపించి 13 లక్షల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించారు. జగన్ తన బినామీ కంపెనీలకు లబ్ధి చేకూర్చేందుకు పీపీఏ ఒప్పందాలు రద్దు చేసి యూనిట్ విద్యుత్ ధర గరిష్ఠంగా రూ.15కు కొనుగోలు చేశారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత గత ఏడాది యూనిట్ విద్యుత్ ధర రూ.5.20కు కొనుగోలు చేయగా.. ఇప్పుడు రూ.4.90కు కొనుగోలు చేస్తోంది. మరో 30పైసలు తగ్గించడానికి సానుకూలంగా ఉంది. 2029 నాటికి యూనిట్ విద్యుత్ రూ.1.19కే కొనుగోలు చేసే విధంగా ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.

సౌర, పవన విద్యుత్ రంగంలో రూ.36వేల కోట్ల పెట్టుబడులు తెచ్చారు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు. సోలార్ ఎనర్జీ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సహకారంతో 160 మెగావాట్ల వాయుశక్తి ఆధారిత హైబ్రిడ్ విద్యుత్ ఉత్పత్తికి కృషి చేశారు. నవ్యాంధ్రలో దేశంలో అత్యధికంగా 2014-19 మధ్య 36 లక్షల మోటార్లకు కొత్త కనెక్షన్లు ఇచ్చారు చంద్రబాబు.

### రెన్యువబుల్ ఎనర్జీ హబ్‌గా ఆంధ్రప్రదేశ్

కేవలం సంప్రదాయ విద్యుత్ ఉత్పత్తి మాత్రమే కాకుండా పర్యావరణహితమైన విద్యుత్‌వైపు మొగ్గుచూపడం ఆయన దూరదృష్టికి నిదర్శనం. ఏపీని సోలార్ హబ్‌గా మార్చాలనే లక్ష్యంతో ప్రపంచంలోనే అతిపెద్ద సోలార్ పార్కు నెలకొల్పారు. ఆసియాలోనే అతి పెద్దదైన కర్నూలు అల్ట్రా మెగా సోలార్ పార్కు, వెయ్యి మెగావాట్ల పవర్ ప్లాంట్ స్థాపించారు. అనంతపురం, కర్నూలు జిల్లాల్లో ఉన్న గాలి మళ్లింపు సామర్థ్యాన్ని గుర్తించి పెద్ద ఎత్తున విండ్ మిల్స్ ఏర్పాటును ప్రోత్సహించారు. పునరుత్పాదక ఇంధన విప్లవం, పారిశ్రామిక రంగానికి చౌక ధరకే విద్యుత్తును అందించడమే లక్ష్యంగా అపారమైన సూర్యరశ్మి, తీర ప్రాంత గాలిని సంపదగా మార్చేందుకు గ్రీన్ ఎనర్జీ పాలసీ-2024కు శ్రీకారం చుట్టారు. కేవలం విద్యుత్ భారాన్ని తగ్గించడమే కాకుండా లక్షలాది మంది యువతకు ఉపాధి కల్పించేందుకు ఐదు ప్రధాన విభాగాలపై ప్రత్యేక దృష్టి సారించారు. గ్రీన్ ఎనర్జీ-సోలార్ విండ్-గ్రీన్ హైడ్రోజన్-గ్రీన్ అమ్మోనియా-పంప్డ్ స్టోరేజీ రంగాల్లో రూ.3లక్షల కోట్ల భారీ పెట్టుబడులు తీసుకొచ్చారు సీబీఎన్. ఆయన లక్ష్యం ప్రకారం ఆంధ్రప్రదేశ్ కేవలం విద్యుత్ వినియోగదారుగానే కాకుండా దేశానికే ఇంధనాన్ని సరఫరా చేసే పవర్ హౌస్‌గా మారబోతోంది. పర్యావరణ పరిరక్షణతో పాటు ఆర్థికాభివృద్ధిని సమతుల్యం చేస్తూ చేపట్టిన ప్రణాళిక రాష్ట్ర రూపురేఖలను మార్చడమే కాకుండా గ్రీన్ ఎనర్జీ రంగంలో ఏపీని ప్రపంచ పటంలో నిలుపుతుంది. సోలార్, విండ్ ఎనర్జీతో పాటు భవిష్యత్తు ఇంధనంగా పిలవబడే గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తిలో ఏపీని దేశంలోనే అగ్రగామిగా నిలపడం కోసం కృషి చేస్తున్నారు. దీనివల్ల సామాన్య ప్రజలు, పరిశ్రమలపై విద్యుత్ చార్జీల భారం తగ్గుతుంది. సంస్కరణలు అమలు చేసి చరిత్రలో తొలిసారి ట్రూ డౌన్ అమలు చేసి ప్రజలపై కరెంట్ బిల్లులు భారం తగ్గించారు. ప్రజలపై పడిన రూ.20,288 కోట్ల ట్రూఅప్ భారాన్ని ప్రభుత్వమే భరించి 1.30కోట్ల గృహ విద్యుత్ వినియోగదారులకు ప్రయోజనం చేకూర్చారు. వాణిజ్య కేటగిరీ వినియోగదారులకు యూనిట్ విద్యుత్ ధరను రూ.12.25 నుంచి రూ.9.95కు తగ్గించి వ్యాపారస్తులకు అండగా నిలిచారు. రాష్ట్రవ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు రూ.1,200 కోట్లతో ఉచితంగా 2కేవీ రూఫ్ టాప్ సోలార్లు ఏర్పాటుచేసి పేదల పక్షపాతిగా నిలిచారు. ఆక్వా రైతులకు యూనిట్ విద్యుత్ రూ.1.50కే అందించి అండగా నిలిచారు. చంద్రబాబు తెచ్చిన విద్యుత్ సంస్కరణల విప్లవంతో రాష్ట్రంలో విద్యుదుత్పత్తి పెరిగి సరఫరా స్థిరపడింది. పరిశ్రమలకు నమ్మకమైన విద్యుత్ అందుబాటులోకి రావడంతో పెట్టుబడులు పెరిగాయి. వ్యవసాయం, సేవా రంగాలు కూడా లాభపడ్డాయి. మొత్తంగా విద్యుత్ రంగం సంక్షోభం నుంచి బయటపడటమే కాకుండా అభివృద్ధికి పునాది పడింది. విద్యుత్ సంక్షోభాన్ని అవకాశంగా మలిచి వ్యవస్థను పునర్నిర్మించిన నాయకుడిగా చంద్రబాబు నిలిచారు.

- తొండపు దశరథ జనార్దన్
టీడీపీ జాతీయ ఉపాధ్యక్షులు



# శ్రీవారిని దర్శించుకున్న ఉపరాష్ట్రపతి



### ఘనస్వాగతం పలికిన మంత్రి, సిబ్బంది

తిరుమల (చైతన్యరథం): భారత ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ మంగళవారం ఉదయం తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. శ్రీవారి ఆలయం వద్ద ఉపరాష్ట్రపతికి దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డితో పాటు టీటీడీ చైర్మన్ బీ.ఆర్.నాయు డు, ఈవో ముద్దాడ రవిచంద్ర, అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి, సీవీఎస్ఓ మురళీకృష్ణ సాదర స్వాగతం పలికారు. అనం తరం ధ్వజస్తంభానికి నమస్కరించుకుని శ్రీవారిని దర్శించుకున్నా రు. ఆ తర్వాత వకుళామాత, విమాన వేంకటేశ్వరస్వామి, భాష్య కార్ల సన్నిధి, యోగ నరసింహస్వామి వారిని దర్శించుకున్నారు. రంగనాయకుల మండపంలో వేద పండితులు వేదాశీర్వచనం అందించారు. టీటీడీ చైర్మన్, ఈవో స్వామి వారి చిత్రపటాన్ని, తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ తర్వాత ఉపరాష్ట్రపతి శ్రీవారి ఆలయం ఎదురుగా ఉన్న బేడి ఆంజనేయ స్వామి వారిని కూడా దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖుల్లో దేవా దాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ హరిజవహర్‌లాల్, టీటీడీ బోర్డు సభ్యులు శ్రీరామమూర్తి, భానుప్రకాష్‌రెడ్డి, జంగా కృష్ణమూర్తి, పలువురు రాష్ట్రస్థాయి, జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు.

# ఆక్వాకల్చర్‌కు అండగా కూటమి ప్రభుత్వం

- డీజిల్ సరఫరాలో ఎటువంటి అంతరాయం ఉండదు
- జిల్లా కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లు నిరంతర పర్యవేక్షణ
- వ్యవసాయ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు




అమరావతి (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్‌లో ఆక్వాకల్చర్ రంగం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తోందని వ్యవసాయ, మత్స్యశాఖల మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 2,34,617 హెక్టార్లలో ఆక్వాకల్చర్ సాగు జరుగుతుండగా, అందులో 1,21,829 హెక్టార్లలో చేపల పెంప కం, 1,12,788 హెక్టార్లలో ఉప్పునీటి సాగు జరుగుతుందని పేర్కొన్నారు. శ్రింప్, సీ బాస్ వంటి వాణిజ్య పంటలు సాగు చేస్తున్న సుమారు 1.2 లక్షల హెక్టార్లకు 24 గంటల నిరంతర విద్యుత్ అవసరం ఉందని తెలిపారు. విద్యుత్ అంతరాయం ఉన్న సమయంలో రైతులు డీజిల్ జనరేటర్లపై ఆధారపడుతున్నారని చెప్పారు. ప్రస్తుతం రోజుకు సగటున 2 గంటల విద్యుత్ కోత ఉన్నట్లు అంచనా వేస్తూ ఒక హెక్టారుకు రోజుకు సుమారు 5 లీటర్ల డీజిల్ అవసరం అవుతుందని వివరించారు. వారానికి ఒక హెక్టారుకు 40 లీటర్ల డీజిల్ అవసరం కాగా.. మొత్తం 1.2 లక్షల హెక్టార్లకు వారానికి సుమారు 5000 కిలోలీటర్ల డీజిల్ అవసరం ఉంటుందని తెలిపారు. ఆక్వాకల్చర్ రైతులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా డీజిల్ సరఫరాను నిరంతరం పర్యవేక్షిస్తున్నామని మంత్రి స్పష్టం చేశారు. జిల్లాల వారీగా కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లు ప్రత్యేకంగా పరిస్థితిని సమీక్షిస్తూ, డీజిల్ అందుబాటును పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. జిల్లా మత్స్యశాఖ అధికారుల సహకారంతో ప్రతి ప్రాంతంలో సమ న్వయం చేస్తున్నట్లు చెప్పారు. రైతులు ఎలాంటి ఆందోళన చెందా ల్సిన అవసరం లేదని, కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ వారి పక్షాన నిలబడి అవసరమైన మద్దతు అందిస్తుందని హామీ ఇచ్చారు. ఆక్వాకల్చర్ రంగ అభివృద్ధికి ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని  స్పష్టం చేశారు.

# ఎన్టీఆర్ వేషధారి.. సీనియర్ కార్యకర్త మృతి

### - టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా నివాళి



అమరావతి (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు కడప నియోజకవర్గానికి చెందిన టీడీపీ సీనియర్ కార్యకర్త పాలడుగు రామానాయుడు మరణం పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. రామానాయుడు తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి ఎన్టీఆర్ వేషధా రణతో ఆయన ఆహార్యాన్ని తలపిస్తూ సైకిల్‌పై తిరుగుతూ కార్యకర్తల్లో ఉత్సాహం నింపారు. ప్రతి కార్యక్రమంలో పాల్గొంటూ అహర్నిశలు పార్టీ కోసం శ్రమించిన నిజమైన కార్యకర్త అని స్మరించుకున్నారు. పార్టీకి ఆయన  సేవలు చిరస్మరణీయం.. ఆయన మరణం పార్టీకి తీరని లోటని కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# డీజిల్, పంట కోతలపై మంత్రి అచ్చెన్న సమీక్ష

- అధిక డిమాండ్ ఉన్న చోట అదనంగా సరఫరా
- అవసరమైతే ప్రత్యేక క్యూ, టోకెన్ వ్యవస్థ అమలు
- గ్రామీణ ప్రాంతాల్లో మొబైల్ సరఫరా వ్యవస్థ
- వరి కోతలు ఆగకుండా ముందస్తు చర్యలు
- కలెక్టర్లు, ఎస్పీలతో టెలీకాన్ఫరెన్స్‌లో ఆదేశం

అమరావతి(చైతన్యరథం): రబీ పంట కోతలు, డీజిల్ సరఫరా, వాతావరణ పరిస్థితులపై 9 జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలతో మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. వరి కోతలు కీలక దశలో ఉన్నందున డీజిల్ సరఫరా నిరంతరంగా ఉండాలని ఆదేశించారు. వాతావరణంలో ఆకస్మిక మార్పులు.. వర్షాలు పడే సూచనలు ఉన్నందున అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. కోతకు వచ్చిన వరి తడిసిపోకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని వ్యవసాయ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. తూర్పు, పశ్చిమగోదావరి, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాల్లో అధిక డీజిల్ డిమాండ్‌పై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. కాకినాడ జిల్లాలో అత్యధిక డిమాండ్ ఉన్నందున అదనపు సరఫరాకు చర్యలు చేపట్టాలని తెలిపారు. నెల్లూరు, ప్రకాశం జిల్లాల్లో కోతలు చివరి దశలో ఉన్నా యని, అగ్రికల్చర్ ఆఫీసర్లు ఫీల్డ్‌లో అందుబాటులో ఉండి రైతులకు మార్గదర్శకాలు ఇవ్వాలని ఆదేశించారు. హార్వెస్టర్లకు డీజిల్ ప్రాధా న్యతగా అందేలా ప్రత్యేక క్యూ, టోకెన్ వ్యవస్థ అమలు చేయాలని సూచించారు. పెట్రోల్ బంకుల వద్ద క్యూలు తగ్గించేందుకు అద నపు ట్యాంకర్లు పంపాలన్నారు. అవసరమైతే గ్రామీణ ప్రాంతాల్లో మొబైల్ డీజిల్ సరఫరా ఏర్పాటు చేయాలని సూచించారు. సివిల్ సప్లయిస్ శాఖతో సమన్వయం చేసి అవసరమైన టార్పాలిన్ పట్టలను తక్షణం సరఫరా చేయాలన్నారు.  వచ్చే 2–3 వారాలు అత్యంత కీలకం.. కోతలు ఎక్కడా ఆగకుండా చూడాలని సూచిం చారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా డీజిల్ సరఫరా, పంట రక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని స్పష్టం చేశారు.

# గూగుల్ రాష్ట్రానికే తలమానికం

### - మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి




అమరావతి (చైతన్యరథం): గూగుల్ రాక విశాఖతో పాటు ఆంధ్రప్రదేశ్‌కే తలమాని కమని మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. గూగుల్ డేటా సెంటర్ ద్వారా రూ.1.35 లక్షల కోట్ల పెట్టుబడులతో ఆర్థిక వ్యవస్థకు సరికొత్త ఊపు రానుందని ఆకాంక్షించారు. గూగుల్‌తో రాష్ట్రంలో 1.80లక్షల ఉద్యోగాలు రానున్నాయని తెలిపారు. సీఎం చంద్రబాబుపై ప్రపంచస్థాయి పెట్టుబడిదారుల్లో ఉన్న విశ్వాసం, నమ్మకమే గూగుల్ వంటి ప్రతి ష్టాత్మక కంపెనీని విశాఖకు తీసుకొచ్చింది. గూగుల్‌తో విశాఖను ప్రపంచ పటంలో గర్వంగా నిలబెట్టాం. చంద్రబాబు విజన్, లోకేష్ డెడికేషన్‌తోనే గూగుల్‌కు విశాఖ డెస్టినేషన్ అయింది. గతంలో భూకబ్జాలతో విశాఖ బ్రాండ్ ఇమేజ్‌ను దెబ్బతీస్తే.. నేడు గూగుల్ తో విశాఖను గ్లోబల్ సిటీగా తీర్చిదిద్దుతున్నారని అభినందించారు.

# రెండేళ్లలో ఉత్తరాంధ్ర కీలక ప్రాజెక్టుల పూర్తి

### వైసీపీ పాలనలో ఒక్క రూపాయి ఖర్చు లేదు: జలవనరుల మంత్రి నిమ్మల రామానాయుడు



అమరావతి (చైతన్యరథం): రానున్న రెండేళ్లలో ఉత్తరాంధ్రలో రూ.2 వేల కోట్లతో 11 కీలక ప్రాజెక్టులు పూర్తి చేయాలని సీఎం నారా చంద్రబాబు నాయుడు లక్ష్యంగా నిర్దేశించుకున్నారని రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. మంగళవారం రాజధాని అమరావతిలో ఉత్తరాంధ్ర ఇరిగేషన్ ప్రాజెక్టుల పురోగతిపై ఆ శాఖ ఉన్నతాధికారులతో సమీక్ష జరిపా రు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కీలకమైన 11 ప్రాజెక్టులు పూర్తి చేయడం ద్వారా ఉత్తరాంధ్రలో 2.69 లక్షల ఎకరాల కొత్త ఆయకట్టుతో పాటు 2.49 లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ సాధ్యమౌతుందని చెప్పారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టు సాగులోకి తీసుకురావడంతో పాటు, కరువు ప్రాంతాలకు ప్రయో జనం కలిగించే ప్రాజెక్టులపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు ఆయన వివరించారు. వంశధార ట్రిబ్యునల్ 2021 తీర్పును గెజిట్‌లో చేరుస్తూ నోటిఫికేషన్ ఇవ్వడంలో సీఎం చంద్రబాబు కృషి ఫలిం చిందని పేర్కొన్నారు. కేంద్రం ఇచ్చిన గెజిట్ నోటిఫికేషన్‌తో శ్రీకాకుళం జిల్లాలోని నేరడి బ్యారేజ్ నిర్మాణానికి అడ్డంకులు తొలగిపోయాయని చెప్పారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో ఉత్త రాంధ్రలో ఇరిగేషన్ ప్రాజెక్టులకు ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలేదని మండిపడ్డారు. చంద్రబాబు చేపట్టిన ఉత్తరాంధ్ర సుజ ల స్రవంతి, పోలవరం ఎడమ ప్రధాన కాలువ పనులను సైతం జగన్ నిలిపేశాడని మండిపడ్డారు. ఈ సమీక్షలో నీటి పారుదల సలహాదారు వెంకటేశ్వరరావు, ఈఎన్సీ నరసింహ మూర్తితో పాటు ఉత్తరాంధ్రలోని నీటి పారుదల శాఖ ఉన్నతాధికా రులు, ఏజెన్సీల ప్రతినిధులు పాల్గొన్నారు.



# నాదెండ్లను పరామర్శించిన మంత్రులు

హైదరాబాద్(చైతన్యరథం): మంత్రి నాదెండ్ల మనోహర్‌ను హైదరాబాద్‌లో వ్యవసాయ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పరామర్శించారు. నాదెండ్ల భాస్కరరావు చిత్రపటానికి నివాళు లర్పించి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట మంత్రులు బీసీ జనార్దన్‌రెడ్డి, అనగాని సత్యప్రసా ద్, సత్యకుమార్ యాదవ్ పాల్గొన్నారు.

# వైసీపీ దండుపాళ్యం బ్యాచ్ బందరు వచ్చింది

- ఏదో చేసి ఉద్ధరించామని బాకా కొడుతున్నారు
- పరిశ్రమలను తరిమేసిన చరిత్ర ఆ పార్టీ నేతలది
- బందరు పోర్టుకు మేమే శంకుస్థాపన చేశాం..
- మేమే పూర్తి చేసి డిసెంబరు నాటికి ప్రారంభిస్తాం
- పేర్ని నాని మాయమాటలతో దగా చేశాడు
- ఐదేళ్లూ ఒక్క పోర్టు, హార్బర్ పూర్తి చేయలేదు
- పనుల పేరుతో దండుకోవడమేనా మీ ఘనత
- రాజకీయ లబ్ధికి విద్వేషాలు రెచ్చగొడితే క్షమించం
- ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర వార్నింగ్



మచిలీపట్నం(చైతన్యరథం): బందరు పోర్టు, ఫిషింగ్ హార్బర్ పనులను మేమే పూర్తి చేస్తాం.. ప్రారంభోత్సవం కూడా చేస్తామని గనులు భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు, డీసీఎంఎస్ చైర్మన్ బండి రామకృష్ణతో కలిసి మచిలీపట్నం టీడీపీ కార్యాల యంలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. వైసీపీ దండుపాళ్యం బ్యాచ్ బందరు వచ్చి కారు కూతలు కూస్తోంది. బందరుకి, రాష్ట్రానికి ఏదో చేసి ఉద్ధరించామన్నట్లుగా మాట్లాడటం చూస్తే ఆశ్చర్యం కలిగింది. అక్కడకు వచ్చింది ఎవరా అని చూస్తే ప్రపంచవ్యాప్తంగా హిందువులు అత్యంత పవిత్రంగా భావించే తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదంలో వాడే నెయ్యిని కల్తీ చేసి జేబు లు నింపుకున్న వ్యక్తి ఒకరు.. రాష్ట్రంలో పరిశ్రమల గురించి అడిగి తే కోడిగుడ్డు పెట్టింది పొదగాలి, పిల్ల రావాలి అన్న వ్యక్తి ఒకరు. .ఈవీఎంలు పగలగొట్టి ఐదేళ్ల పాలనలో హత్యలు అరాచకాలతో పెట్రేగిన వ్యక్తి మరొకరు.. మరో మహానుభావుడు పేదల బియ్యం బొక్కి పెనాల్టీ కట్టేశాను, నేను నీతిమంతుడిని అని చెప్పుకున్న వారు..వీళ్లంతా కలిసి బందరు ఉద్ధరించేశామన్నట్లు మాట్లాడుతు న్నారని ఎద్దేవా చేశారు.

### కమీషన్ల కోసం కంపెనీలను బెదిరించిన చరిత్ర మీదే

కియా సంస్థను కమీషన్ల కోసం బెదిరించిన నీచ సంస్కృతి వైసీపీ నేతలది. లులు సంస్థను ఎలా తరిమేశారో ఆ సంస్థ చైర్మన్ యూసుఫ్ ఆలీ సోషల్ మీడియా వేదికగా బయటపెట్టారు. అమర్ రాజా కంపెనీపై ఎలాంటి నిందలేసి సుమారు 9000 కోట్ల పెట్టుబడిని తెలంగాణకు తరిమేసిన దుర్మార్గులు. బందరు పోర్టు బందరులో వద్దు గోగిలేరుకు తరలించండి అని సాక్షాత్తు లేఖలు రాసిన ఘనుడు పేర్ని నాని. 2008లో బందరు పోర్టు కోసం మేమంతా ఉద్యమాలు చేస్తుంటే మమ్మల్ని పెయిడ్ ఆర్టిస్టులు అంటూ అవమానించిన దుర్మార్గుడు. బందరు పోర్టు సాధించకుం టే ముక్కు నెలకు రాస్తా..రాజకీయ సన్యాసం తీసుకుంటా అంటూ ప్రగల్భాలు పలికిన వ్యక్తి ఐదేళ్లు అధికారంలో ఉన్నప్పుడు 2023 వరకు కనీసం పోర్టును గురించి పట్టించుకున్న దాఖలాలు లేవు. తెలుగుదేశం ప్రభుత్వం ఎప్పుడో శంకుస్థాపన చేసిన బందరు పోర్టుకి 2023లో మళ్లీ శంకుస్థాపన చేయడం తప్ప సాధించింది ఏమీ లేదు.

### పోర్టుకు టీడీపీ హయాంలోనే శంకుస్థాపన

2014-19 మధ్య అధికారంలో ఉన్నప్పుడు టీడీపీ ప్రభుత్వం రైతులకు పరిహారం అందించి ప్రజలను ఒప్పించి పోర్టుకు శంకు స్థాపన చేసింది. మాయమాటలతో అధికారంలోకి వచ్చిన పేర్ని నాని, జగన్‌రెడ్డి 2023 వరకు పోర్టును కనీసం పట్టించ కోలేదు. నాటి ఎంపీ బాలశౌరి పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా రూ. 4000 కోట్లు తీసుకొచ్చారు. కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే పనులు పనులు పెట్టించి 40 శాతం పోర్టు పనులు పూర్తి చేశాం. బెర్తులు పూర్తి చేశాం, డ్రెడ్జింగ్ ఎస్టిమేషన్స్ పెంచా లని నిర్మాణ సంస్థ త్వరగా ఆ దిశగా చర్చలు జరుగుతున్నాయి. ఏది ఏమైనా ఎన్ని అడ్డంకులు ఏదైనా ఈ ఏడాది డిసెంబర్ నాటికి బందరు పోర్టు పూర్తి చేసి చూపిస్తామని తెలిపారు.

### పనుల పేరుతో దోపిడీ..హార్బర్‌కు చేసిందేమీ లేదు

ప్రజల భావోద్వేగాలతో రాజకీయం చేస్తామంటే ఎంతటి వారి నైనా ఉపేక్షించేది లేదు. ఫిషింగ్ హార్బర్ గురించి మాట్లాడే వైసీపీ నేతలు మూడుసార్లు ఎందుకు పోస్ట్ పోన్ చేశారో సమాధానం చెప్పాలి. పనుల పేరుతో కమీషన్లు దండుకోవడం తప్ప హార్బర్‌కు చేసిందేమీ లేదు. కమీషన్ల కోసం అడ్డగోలుగా డిజైన్లు తయారు చేయించారు. డిజైన్ సరిగా లేవని ఐఐటీ మద్రాస్ సూచించడం తో కొత్త డిజైన్ల మేరకు పనులు చేస్తున్నాం. ఎంతో అభివృద్ధి చేశామని చెబుతున్న వైసీపీ నేతలు జువ్వలదిన్నె, ఉప్పాడ, నిజాం పట్నం హార్బర్లు ఎందుకు పూర్తి చేయలేదో సమాధానం చెప్పాలని ప్రశ్నించారు.

### మెడికల్ కాలేజీపై మాట్లాడే అర్హత ఉందా?

మచిలీపట్నం మెడికల్ కాలేజీ వైసీపీ నేతలకు కనీసం మాట్లాడే అర్హత కూడా లేదు. కేంద్రం నుండి వచ్చిన నిధులు తప్ప రాష్ట్రం నుండి రూపాయి ఖర్చు చేయలేదు. అర్ధాంతరంగా ఆగిపోయిన పనుల్ని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పూర్తి చేసింది. పీపీపీ పద్ధతిలో మెడికల్ కాలేజీలను అభివృద్ధి చేస్తుంటే దానికి కూడా రాజకీయం అద్దుతున్నారు. మచిలీపట్నం పోర్టుకు నిధులు పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ నుంచి వచ్చినవే తప్ప జగన్‌రెడ్డి రూపాయి కూడా రాష్ట్ర బడ్జెట్‌లో కేటాయించలేదని తెలిపారు.

### పెట్రోల్, డీజిల్‌పైనా దుష్ప్రచారం సిగ్గుచేటు

యుద్ధం కారణంగా ప్రపంచవ్యాప్తంగా పెట్రోల్, డీజిల్ సమస్య ఉంటే ఏపీలో మాత్రమే ఉంది అనేలా జగన్‌రెడ్డి అండ్ కో చేస్తున్న దుష్ప్రచారం సిగ్గుచేటు. ప్రజా సమస్యలపై అడ్డదిడ్డంగా మాట్లాడే వైసీపీ నేతలు అసెంబ్లీకి ఎందుకు రావడం లేదో సమాధానం చెప్పాలి. రాజకీయ అరాచకం కోసం తప్ప అభివృద్ధి ప్రజల సంక్షే మం జగన్‌రెడ్డికి ఏ మాత్రం పట్టదని ఇప్పటికే ప్రజలందరికీ అర్థ మైంది. తప్పుడు ప్రచారాలు ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టేలా వ్యవహరిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని హెచ్చరిం చారు.

### ఐదేళ్లలో ఎంత ఖర్చు పెట్టారో చెబుతారా?

ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు మాట్లాడుతూ వైసీపీ నేతలు బాధ్యత రాహిత్యంగా మాట్లాడుతున్నారు. ఐదేళ్ల అధికారం లో ఉండి రాష్ట్రానికి ఏం ఉద్ధరించారు. పోర్టులు హార్బర్లు మేమే చేశామని చెప్పుకునే వారు గత ఐదేళ్లలో ఎంత ఖర్చు పెట్టారో ఎంత శాతం పనులు పూర్తి చేశారో సమాధానం చెప్పాలి. కూటమి అధికారంలోకి వచ్చాక బందర్ పోర్టును 60 శాతం పూర్తి చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణ, టౌన్ పార్టీ అధ్యక్షుడు లోగిశెట్టి స్వామి, మాజీ మున్సిపల్ చైర్మన్ మోటమర్రి బాబాప్రసాద్, సీనియర్ నాయకులు గొర్రెపాటి గోపీచంద్, ఏంటి పిప్పళ్ల వెంకన్న, ఇలియాస్ బాషా పాల్గొన్నారు.

# 100 రోజుల్లో 6 లక్షల కనెక్షన్లు పూర్తిచేయాలి



- విద్యుత్ మంత్రి గొట్టిపాటి రవికుమార్
- ఎస్సీ, ఎస్టీలకు పీఎం సూర్యఘర్‌పై ఆదేశం

అమరావతి(చైతన్యరథం): రాష్ట్రంలో వంద రోజుల్లో ఎస్సీ, ఎస్టీ వర్గాలకు అందించే 6 లక్షల పీఎం సూర్యఘర్ కనెక్షన్లను పూర్తి చేయాలని విద్యుత్ శాఖ ఉన్నతాధికారులను ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆదేశించారు. విద్యుత్ శాఖ ఉన్నతాధికారులతో మంగళవారం తాడేపల్లి క్యాంపు కార్యాల యంలో మంత్రి గొట్టిపాటి సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశానికి సీపీడీసీఎల్ సీఎండీ పుల్లారెడ్డి, నెడ్ క్యాప్ వీసీఎండీ కమలాకర్ బాబు, పీఎం సూర్యఘర్ కాంట్రాక్టర్లు తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నాయుడు నిర్దేశించిన గడువు లోపు పీఎం సూర్యఘర్ పనులను పూర్తి చేయాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. రానున్న మూడు నెలల్లో ఎస్సీ, ఎస్టీ వర్గాలకు అందించే సూర్యఘర్ కనెక్షన్లను పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ప్రతి డిస్కం పరిధిలో రోజుకు కనీసం 2 వేల సూర్యఘర్ కనెక్షన్లు పూర్తి చేసే విధంగా అధికారు లు కార్యాచరణ సిద్ధం చేసుకోవాలని హితవు పలికారు. సీఎం చంద్రబాబు నాయుడు ముందుచూపుతో పీఎం సూర్యఘర్ పథకం రాష్ట్రంలో విజయవంతంగా అమలవు తోందని మంత్రి పేర్కొన్నారు. అదేవిధంగా గుత్తేదారులు పనుల్లో అలసత్వం ప్రద ర్శించకుండా నాణ్యత ప్రమాణాలను కచ్చితంగా పాటించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

# కనిగిరికి రైలొస్తోంది..

- గుంటూరు నుంచి త్వరలో రాకపోకలు
- దక్షిణమధ్య రైల్వే అధికారుల గ్రీన్‌సిగ్నల్

కనిగిరి(చైతన్యరథం): జిల్లాలోని కనిగిరి ప్రాంత ప్రజలు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న రైల్వే సౌకర్యం అందు బాటులోకి రానుంది. గుంటూరు నుంచి కనిగిరి వరకూ కొత్తగా నిర్మాణం పూర్తయిన మార్గంలో ప్యాసింజర్ రైలు నడిపేందుకు దక్షిణ మధ్య రైల్వే శాఖ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ఈ మేరకు సికింద్రాబాద్ ట్రాన్స్ పోర్టేషన్ బ్రాంచ్ ఏటీఎం/ సీహెచ్‌జీ ఎం.వివేకానంద ఎల్లప్ప శుక్రవారం అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ప్రతిపాదన ప్రకారం గుంటూరు - కనిగిరి మధ్య డెమో రైలును వారానికి ఆరురోజుల పాటు నడపనున్నారు. ఈ సేవలను గుంటూరు నుంచే ప్రారంభించి అదేచోట ముగించడం నిర్వహణపరంగా సులభతరం కానుంది. ఉదయం 8:30 గంటలకు గుంటూరు నుంచి బయల్దేరే ఈ రైలు మధ్యాహ్నం 01:00 గంటకు కనిగిరికి చేరుతుంది. తిరిగి




మధ్యాహ్నం 02:00 గంటలకు కనిగిరి నుంచి బయలుదేరి సాయంత్రం 07:00 గంటలకు గుంటూరుకు చేరు కుంటుంది. ఈ మేరకు షెడ్యూల్‌ను తయారు చేశారు. రైలును ప్రారంభించాల్సిన తేదీ, స్టేషన్‌ల వారీ స్టాప్‌ల వివరాలకు సంబం ధించిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని వివేకానంద ఎల్లప్ప గుంటూరు రైల్వే డివిజన్ అధికారులను ఆదేశించారు. ఈ రైలు ప్రారంభమైతే కనిగిరి నుంచి గుంటూరుకు రవాణా మెరుగవు తుంది. విద్య, వైద్యం, వ్యాపార అవసరాల కోసం ప్రయాణించే వారికి ప్రయోజనకరంగా ఉంటుంది.

# డీజిల్, పెట్రోల్‌పై వైసీపీ పుకార్లు

- ప్రజల్లో లేనిపోని అపోహలు సృష్టిస్తున్నారు
- తాత్కాలిక సమస్యల పరిష్కారానికి చర్యలు
- కంపెనీలతో సమన్వయంతో సరఫరా మెరుగుదల
- సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథి



విజయవాడ (చైతన్యరథం): రాష్ట్రంలో బాధ్యతాయుతమైన ప్రతిపక్షం లేకపోవడం వల్ల ప్రజల్లో లేనిపోని అపోహలు కల్పించే ప్రయత్నాలు జరుగుతున్నాయని మంత్రి కొలుసు పార్థసారథి ధ్వజమెత్తారు. కృష్ణా జిల్లా పామర్రు మండలం కారకం పాడు గ్రామంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మంత్రి మాట్లా డుతూ వైసీపీ నాయకులు నెగటివ్ ప్రచారం ద్వారా ప్రభుత్వంపై అపోహలు సృష్టించే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. డీజిల్ కొరతపై వస్తున్న వార్తలు పుకార్లేనని చెబుతూ కొన్ని జిల్లాల్లో తాత్కాలిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకుంటుందని వివరించారు. పెట్రోల్ బంకుల్లో కొరత ఉందన్న వార్తలను ఖండిస్తూ ఎక్కడా నిల్వల కొరత లేదని స్పష్టం చేశారు. ఆయిల్ కంపెనీలతో సమన్వయం చేస్తూ సరఫరా మెరుగుపరుస్తు న్నామని తెలిపారు.

పెట్రోల్, డీజిల్ విషయాల్లో పుకార్లను నమ్మ కుండా పానిక్ పర్చేజ్‌లు చేయవద్దని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం ఎల్లప్పుడూ సరఫరాను నిరంతరం కొనసాగించే చర్యలు తీసుకుం టుందని చెప్పారు. ముఖ్యమంత్రి ప్రతిరోజూ డీజిల్, పెట్రోల్‌పై పరిస్థితిని సమీక్షిస్తున్నారు. రైతులు, ఆక్వా రంగానికి ఎటువంటి డీజిల్ కొరత రాకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. స్టాక్ అవుట్ పెట్రోల్ బంకుల సంఖ్య తగ్గుతూ పరిస్థితి త్వరలో సాధారణమవుతుందని పేర్కొన్నారు.

### పురోగతిలో రూ.9.8 లక్షల కోట్ల పెట్టుబడులు

రాష్ట్రంలో పెట్టుబడుల వెల్లువలా వచ్చి పరిశ్రమలు ఏర్పాట వుతున్నాయి. ఆర్సెలర్ మిట్టల్, రిలయన్స్ వంటి సంస్థలు పెట్టుబ డులు పెడుతున్నాయని తెలిపారు. గూగుల్ సంస్థ కూడా త్వరలో కార్యకలాపాలు ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. ఇప్పటికే రూ.9.8 లక్షల కోట్ల పెట్టుబడులు పురోగతిలో ఉన్నాయని స్పష్టం చేశారు. మొక్కజొన్న రైతుల సమస్యను కేంద్రానికి తెలియజేసినట్టు స్పందన వచ్చిన వెంటనే చర్యలు తీసుకుంటామని చెప్పారు. ధరల స్థిరీకరణ నిధి కింద రూ.800 కోట్లు ఖర్చు చేసి రైతులకు అండగా నిలిచినట్లు తెలిపారు. పొగా కు, కోకో, మామిడి వంటి పంటలకు మార్కెట్ ఇంటర్వెన్షన్ ద్వారా మద్దతు ధర అందిస్తున్నామని వివరించారు. డ్రైనేజీ, ఇరిగేషన్ వ్యవస్థలను మెరుగుపరచడానికి ఓఅండ్ఎం నిధులు కేటాయించి టెండర్ల ద్వారా మౌలికవసతు లను అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు.

విలేకరి ఘటనపై ఖండన: చిత్తూరు జిల్లా వి.కోటలో ఏబీఎన్ ఆంధ్రజ్యోతి విలేకరిపై జరిగిన దాడిని మంత్రి తీవ్రంగా ఖండించారు. ప్రజాస్వామ్యంలో జర్నలిస్టుల పాత్ర కీలకమని, వారిపై దాడులు చేయడం అనాగరికమని పేర్కొంటూ బాధిత కుటుంబానికి సానుభూతి తెలిపారు.

చైతన్యరథం

# దేశ చరిత్రలో సువర్ణ అధ్యాయం



**మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి**

అమరావతి(చైతన్యరథం): విశాఖలో గూగుల్ డేటా సెంటర్‌కి శంకుస్థాపనతో 1.35 లక్షల కోట్ల పెట్టుబడులు, 1.80 లక్షల ఉద్యోగాలు రానున్నాయని మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి తెలిపారు. దేశ చరిత్రలో ఇది సువర్ణ అధ్యాయమని వర్ణించారు. సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ కఠోర శ్రమ, కృషి వల్లే రాష్ట్రానికి గూగుల్ డేటా సెంటర్ వచ్చింది. రాష్ట్రానికి జగన్ అండ్ కో శని గ్రహాల్లా తయార య్యారు. వైసీపీ నేతలు రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకోవడమే దినచర్యగా మార్చుకున్నారు. గూగుల్ డేటా సెంటర్ రాష్ట్రానికి రాకుండా అడ్డుకునేందుకు చనిపోయిన రైతుల పేర్లతో వైసీపీ నేతలు పిటిషన్లు వేశారు. కోర్టు అక్షింతలు వేసినా వైసీపీ నాయకుల బుద్ధి మారడం లేదు. జగన్ అండ్ కో ఎన్ని కుట్రలు చేసినా రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకోలేరని హితవుపలికారు.

# సాధారణ స్థితికి పెట్రోల్, డీజిల్ సరఫరా



అమరావతి(చైతన్యరథం): ఏపీలో పెట్రోల్, డీజిల్ సరఫరా సాధారణ స్థితికి చేరుకుంటోంది. మంగళవారం రాత్రి 7 గంటల వరకు 90 శాతం పెట్రోల్ బంకుల్లో సాధారణ స్థితి నెలకొంది. ఇంధన సరఫరా మెరుగుపడటం, పెట్రోల్, డీజిల్ నిల్వలు సమృద్ధిగా ఉండటంలో బంకుల వద్ద రద్దీ తగ్గుముఖం పట్టింది. అర్ధరాత్రి నుంచి వంద శాతం పెట్రోల్, డీజిల్ ప్రజలకు అందు బాటులోకి వస్తుందని అధికారులు తెలిపారు. పెట్రోల్, డీజిల్ సమస్యపై సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించిన విషయం తెలిసిందే. రాష్ట్రంలో ఎక్కడా బంకుల్లో నోస్టాక్ బోర్డు కనిపించ కూడదని, ప్రజలకు ఇంధనం అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

# ప్రైవేట్ కాలేజీ కోసం రోడ్డు నిర్మాణం

- ప్రభుత్వ నిధులతో పనులు
- గత వైసీపీ పాలనలో నిర్వాకం
- సీఐడీ దర్యాప్తునకు హైకోర్టు ఆదేశం




అమరావతి (చైతన్యరథం): కడప జిల్లా ప్రొద్దుటూరులో గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ఓ ప్రైవేట్ కాలేజీ కోసం.. లే అవు ట్‌లో ప్రభుత్వ నిధులతో రహదారి వేశారు. దీనిపై ఏపీ హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ప్రభుత్వ నిధులు దుర్వినియోగం చేశారంటూ.. సీఐడీ విచారణకు హైకోర్టు ఆదేశించింది. ఈ అంశంపై కోర్టులో మంగళవారం విచారణ జరిగింది. ఈ నేప థ్యంలో ఏపీ హైకోర్టు పైవిధంగా స్పందించింది. తమ అనుమతి లేకుండా రహదారి వేశారంటూ లే అవుట్‌లోని పలువురు భూ యజమానులు హైకోర్టును గతంలో ఆశ్రయించారు. దీనిపై విచా రణ జరిపి నివేదిక అందించాలంటూ జిల్లా కలెక్టర్‌ను హైకోర్టు ఆదేశించింది. రహదారి వేసే సమయంలో ఎవరూ అభ్యంతరం చెప్పలేదని.. కానీ ప్రైవేట్ భూముల్లో భూ సేకరణ చేయకుండానే ఈ రోడ్డు వేశారంటూ కోర్టుకు జిల్లా కలెక్టర్ నివేదిక అందజేశారు. రోడ్డు నిర్మాణం వల్ల ప్రభుత్వ ధనం దుర్వినియోగమైందని కోర్టు స్పష్టం చేసింది. దీనికి ఆ సమయంలో ఉన్న అధికారులు, కౌన్సిల్ చైర్మన్‌తో పాటు సభ్యులు కారణమయ్యారని స్పష్టం చేసింది. ప్రభు త్వ ధనం దుర్వినియోగం కావడంపై ఆగ్రహం వ్యక్తం చేసింది. దీనిపై సీఐడీ విచారణ చేపట్టాలని హైకోర్టు ఆదేశించింది. 2021లో వైసీపీ ప్రభుత్వ హయాంలో ఈ లే అవుట్‌లో రహదారి నిర్మాణం జరిగినట్లు తెలుస్తోంది.

# మాజీ మంత్రి కాకాణి అనుచరుల భూ దందా

- గ్రీవెన్స్‌లో నెల్లూరువాసుల ఫిర్యాదు
- వైసీపీ నేతల బరితెగింపు... రాజకీయ కక్షతో దాడి
- వైకుంఠపురంలో అక్రమార్కుల బరితెగింపు... తప్పుడు రికార్డులతో భూమి కబ్జాకు యత్నం
- అర్జీలు స్వీకరించిన సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు, సెర్ప్ శాఖల మంత్రి కొండపల్లి శ్రీనివాస్, ఏపీ పట్టణ ఆర్థిక, అభివృద్ధి సంస్థ చైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ
- సమస్యల పరిష్కారానికి కృషి చేసిన నేతలు



మంగళగిరి (చైతన్యరథం): మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం ప్రజా వినతుల పరిష్కార వేదిక నిర్వహించారు. రాష్ట్రం నలుమూలల నుంచి విచ్చేసిన వారి నుంచి సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు, సెర్ప్ శాఖల మంత్రి కొండపల్లి శ్రీనివాస్, ఏపీ పట్టణ ఆర్థిక, అభివృద్ధి సంస్థ చైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ వినతులు స్వీకరించి వాటి పరిష్కారానికి కృషి చేశారు.

నెల్లూరుకు చెందిన బాపూజీ అర్జీ... నెల్లూరు రూరల్ మండలం ఎన్‌సీసీ కాలనీ 4వ వీధిలో గత 45 ఏళ్లుగా నేను, డి. అంకమ్మ, ఎన్.సరోజనమ్మ నివాసం ఉంటున్నాము. 1976/2 సర్వే నెంబర్లో ప్రభుత్వం మాకు పట్టాలు ఇచ్చింది. అప్పటి లే-అవుట్ ప్రకారం కేటాయించిన రోడ్డు ద్వారానే రాకపోకలు సాగిస్తున్నాం. అయితే మా ఇంటి పక్కనే నివసించే రిటైర్డ్ ఆర్ఐ మస్తాన్ బాషా పదేళ్లుగా మా స్థలాన్ని, రోడ్డును ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్నారు. మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి అనుచరుడు వడ్లమూడి నరేష్, భూ కబ్జాదారుడు తిక్కవరపు సంకీర్తనరెడ్డి, రిటైర్డ్ ఆర్ఐ. మస్తాన్ బాషా కలిసి రోడ్డు స్థలాన్ని ప్లాట్ నెం. 79(ఎ)గా చూపిస్తూ దొంగ రిజిస్ట్రేషన్ సృష్టించారు. డిప్యూటీ తహశీల్దార్ నాజర్, సర్వేయర్ రామ్‌కుమార్ లంచాలు తీసుకుని అసలు లే-అవుట్‌లో లేని ప్లాట్ నంబర్‌కు సర్టిఫికెట్లు ఇచ్చి అక్రమార్కులకు సహకరించారు. 2020 నుంచి కోర్టులో కేసు నడుస్తుండగా మా వద్ద ఆధారాలు లేవని గ్రహించిన సదరు వ్యక్తులు విచారణ సమయంలో కేసు విత్‌డ్రా చేసుకుంటామని నాటకమాడి బయట అక్రమంగా గోడ నిర్మించారు. 5వ పట్టణ సీఐ మమ్మల్ని పిలిపించి అక్రమార్కులకు మద్దతుగా మాట్లాడడమే కాకుండా.. కేసులు పెట్టి జైలుకు పంపుతామని బెదిరించి కొట్టబోయారు. సదరు వ్యక్తులపై చర్యలు తీసుకుని సమస్యను పరిష్కరించాలని అభ్యర్థించారు.

సత్యసాయి జిల్లా కొత్తచెరువు మండలం పోతులకుంట గ్రామానికి చెందిన రామచంద్రారెడ్డి అర్జీ... నా తండ్రి ఎన్. వెంక టరెడ్డిపై మా గ్రామానికే చెందిన వైసీపీ నాయకులు, వారి అనుచరులు మూకుమ్మడి దాడి చేశారు. ఎల్.చిన్నకృష్ణారెడ్డి, ఎల్. ఓబులరెడ్డి, ఆదినారాయణరెడ్డి, లక్ష్మన్న, రామచంద్రారెడ్డి, గోపాల్ రెడ్డి, రామిరెడ్డి, గోవిందరెడ్డి అనే వ్యక్తులు కలిసి ఎవరూ లేని సమయంలో నా తండ్రిని హత్య చేసే ఉద్దేశంతో దాడికి పాల్పడ్డారు. ఈ దారుణ ఘటనపై కొత్తచెరువు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినా అక్కడి పోలీసులు వారికే వత్తాసు పలుకుతూ కేసు నమోదు చేయడంలో నిర్లక్ష్యం ప్రదర్శించారు. సదరు వ్యక్తులు వైసీపీకి చెందిన వారు కావడం వల్లే పోలీసులు కేసును పక్కన పెట్టారు. కనీసం గుర్తు తెలియని వ్యక్తుల మీద కూడా కేసు కట్టకుండా కాలయాపన చేస్తున్నారు.

పల్నాడు జిల్లా అమరావతి మండలం వైకుంఠపురానికి చెందిన నాగలక్ష్మి వినతి... మా గ్రామంలో సర్వే నెం.176/1జ 1.00 ఎకరం, 176/1ఝ (0.20 సెంట్లు)... మొత్తంగా 1.20 ఎకరాల భూమి ఉంది. వాటిపై మాకు పూర్తిస్థాయి చట్టబద్ధమైన హక్కులు, రిజిస్టర్డ్ డాక్యుమెంట్లు ఉన్నాయి. మా పొలానికి దక్షిణాన ఉన్న ఆలోకము కృష్ణయ్య, సుధాకర్‌బాబు రెవెన్యూ రికార్డులను తప్పుగా చూపిస్తూ మా భూమిని ఆక్రమించుకోవాలని చూస్తున్నారు. 31-05-1926న మంగళగిరి సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులో దస్తావేజు నెం.661/1926 ద్వారా ఈ భూమి ఆలోకము కుటుంబీకుల నుంచి గంపా వెంకట సుబ్బయ్యకు విక్రయమైంది. గంపా వెంకట సుబ్బయ్య వారసుల నుంచి 17-03-2008న నేను రిజిస్టర్డ్ డాక్యుమెంట్ నెం.332/2008 ద్వారా ఈ భూమి కొనుగోలు చేశాను. గత 18 ఏళ్లుగా నా ఆధీనంలోనే ఉంది. ప్రస్తుతం పసుపులేటి అబ్బయ్య అనే రైతు కౌలుకు సాగు చేస్తున్నాడు. ఆలోకము సుధాకర్‌బాబు కుటుంబానికి ఈ భూమిని అమ్మిన అసలు ఆలోకము వారసులకు ఎటువంటి సంబంధం లేదు. కేవలం ఇంటి పేరు ఒక్కటేనన్న సాకుతో వారు అధికారులను తప్పుదోవ పట్టిస్తున్నారు.

పల్నాడు జిల్లా క్రోసూరు మండలం అనంతవరం గ్రామానికి చెందిన వెంకటకృష్ణారెడ్డి అభ్యర్థన... నేనిక్కడ కుటుంబంతో కలిసి 60 ఏళ్లుగా నివసిస్తున్నాను. మా ఇంటి పక్కనే నివసించే కావాలపల్లి శ్రీనివాసరెడ్డి నాకు చెందిన 3 అడుగుల స్థలాన్ని ఆక్రమించి గోడ నిర్మించేందుకు ప్రయత్నిస్తున్నాడు. గతంలో ఈ విషయమై పోలీసులకు ఫిర్యాదు చేయగా అప్పట్లో న్యాయం జరిగింది. తాజాగా శ్రీనివాసరెడ్డి అతడి తండ్రి వెంకటేశ్వరరెడ్డితో కలిసి అక్రమ మార్గాల్లో పత్రాలు సృష్టించి నా స్థలాన్ని కూడా కలిపి రిజిస్ట్రేషన్ చేయించుకున్నాడు. ఈ నెల 20వ తేదీన అక్రమ రిజిస్ట్రేషన్ పత్రాలతో నా స్థలంలో గోడ నిర్మించేందుకు శ్రీనివాసరెడ్డి ప్రయత్నించగా స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాను. అయితే ఎస్ఐ రవికుమార్ ఫిర్యాదు తీసుకోవడానికి నిరాకరించడమే కాకుండా నా పట్ల దురుసుగా ప్రవర్తించారు.

వైఎస్సార్ కడప జిల్లా ముద్దనూరుకు చెందిన శ్రీనివాస్‌రెడ్డి అర్జీ... బోందలకుంట గ్రామంలోని సర్వే నెం.214/3, 231/9, 231/12, 248/2, 249/1, 204, 276ల్లో గల భూమిపై నాకు హక్కులు ఉన్నాయి. గతంలో జమ్మలమడుగు ఆర్డీవో నిబంధనలకు విరుద్ధంగా ఆ భూమి రికార్డుల నుంచి నా పేరు తొలగించారు. దానిపై నేను కడప జిల్లా జాయింట్ కలెక్టర్‌కి అప్పీల్ చేసుకున్నాను. ఈ కేసును పరిశీలించిన జాయింట్ కలెక్టర్... ఆర్డీవో ఇచ్చిన పాత ఉత్తర్వులను రద్దు చేస్తూ నాకు అనుకూలంగా కొత్త ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లా స్థాయి అధికారి అయిన జాయింట్ కలెక్టర్ ఆదేశాలిచ్చినా ముద్దనూరు తహసీల్దారు కార్యాలయ అధికారులు మాత్రం ఆ ఉత్తర్వులను అమలు చేయట్లేదు. ఆర్డీవో ఇచ్చిన పాత ఉత్తర్వులను రికార్డుల నుంచి తొలగించకుండా నా పేరు తిరిగి నమోదు చేయకుండా అధికారులు నన్ను మానసికంగా వేధిస్తున్నారు.

అనకాపల్లి జిల్లా సాలావువారిపాలెం గ్రామానికి చెందిన అప్పలనర్సమ్మ అర్జీ... సర్వే నెం.302/1లో 7.34 సెంట్ల భూమితో పాటు మరికొంత భూమిపై పూర్తి హక్కులు కలిగి ఉన్నాను. నా కుటుంబానికి చెందిన ఈ భూమిలో మా కుమారుడి భార్య అయిన అమ్ముతల్లి పేరు మీద ఉన్న హక్కులు కాకుండా నా పేరు మీద ఉన్న సుమారు 50 సెంట్ల భూమికి కూడా తప్పుడు పత్రాలు సృష్టించి రెవెన్యూ అధికారులను తప్పుదోవ పట్టించి అక్రమంగా పట్టాదారు పాస్ పుస్తకం పొందారు. ఈ అక్రమ రిజిస్ట్రేషన్, పాస్ పుస్తకంపై తాను గతంలో ఆర్డీవోకి ఫిర్యాదు చేశాను. తహసీల్దారు సమక్షంలో జరిగిన విచారణలో సదరు భూమి నాకే చెందుతుందని తేలింది. ఎదుటి పక్షం వారు కూడా ఆ భూమి నాదేనని అంగీకరించారు. అయితే ఇప్పటివరకు రెవెన్యూ రికార్డుల్లో మార్పులు జరగలేదు. అమ్ముతల్లి పేరు మీద అక్రమంగా ఉన్న పాస్ పుస్తకాలు ఇంకా రద్దు కాలేదు. దీంతో నేను సొంత భూమిపై హక్కులు కోల్పోయే పరిస్థితి ఏర్పడింది.

కృష్ణా జిల్లా కంకిపాడుకు చెందిన పద్మజ వినతి... మా గ్రామంలో నా పూర్వీకుల నుంచి వచ్చిన భూమి ఉంది. 1971 నాటి భాగ పరిష్కార పత్రాలు, 2001 డాక్యుమెంట్ల ప్రకారం హద్దులు స్పష్టంగా ఉన్నప్పటికీ పొరుగున ఉన్న వ్యక్తులు వాటిని ఖాతరు చేయకుండా ఆక్రమణకు పాల్పడుతున్నారు. విప్లవకుమారి, లక్ష్మణ్, కృష్ణమోహన్, శ్రీనివాసరావు అనే వ్యక్తులు 1971 నాటి పాత సరిహద్దు గోడలను తొలగించి రౌడీయిజం చేస్తూ నా స్థలాన్ని ఆక్రమించుకున్నారు. ఇది పద్ధతి కాదని ప్రశ్నించినందుకు మమ్మల్ని తీవ్రంగా బెదిరిస్తున్నారు. పడమర వైపున ఉన్న బావిశెట్టి నాగేంద్రబాబు అనే వ్యక్తి కూడా మా స్థలాన్ని ఆక్రమించాడు. ఈ విషయమై ఇప్పటికే కలెక్టరు, సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినా, సర్వే చేయమని కోరినా ఎటువంటి చర్యలూ తీసుకోలేదు.

పల్నాడు జిల్లా సత్తెనపల్లి మండలం ధూళిపాళ్ల గ్రామానికి చెందిన హనుమంతురావు అర్జీ... నా పూర్వీకుల నుంచి వారసత్వంగా ఆస్తి సంక్రమించింది. 1996లో జరిగిన కుటుంబ పంపకాల ప్రకారం నా సోదరులైన పచ్చా ప్రసాదరావు, పచ్చా భాగ్య మల్లేశ్వరరావులకు చెందిన భూములకు పాస్ పుస్తకాలు వచ్చాయి. కానీ నా వాటాకు వచ్చిన 5.30 సెంట్ల భూమికి ఇప్పటికీ పాస్ పుస్తకం రాలేదు. సత్తెనపల్లి తహసీల్దారు కార్యాలయం చుట్టూ తిరుగుతున్నా అధికారులు పట్టించుకోవట్లేదు.

విశాఖపట్నం జిల్లా పెందుర్తికి చెందిన విజయశర్మ వినతి... దేశ సేవలో పనిచేసి రిటైర్ అయిన మాజీ సైనికుడిని. 1996వ సంవత్సరంలో ప్రభుత్వం నాకు విజయనగరం జిల్లా మెంటాడ మండలం అగురు రెవెన్యూ గ్రామంలో 4.10 ఎకరాల భూమి కేటాయించింది. దానిని సాగు చేసుకుంటూ జీవిస్తున్నాను. అయితే రికార్డుల్లో ఆ భూమి ఇప్పటికీ ప్రభుత్వ భూమిగానే చూపిస్తోంది. దీనిని 'జిరాయితీ' భూమిగా మార్చి నాకు పట్టాదారు పాస్ పుస్తకం, సర్వ హక్కులూ కల్పించాలి.

పై వాటితో పాటు పలువురు పింఛన్, రేషన్, ఇళ్ల నిర్మాణాల సమస్యలపై అర్జీలు ఇచ్చి పరిష్కరించాలని కోరగా మరికొందరు ఉద్యోగాల కోసం రెస్యూమ్‌లు ఇచ్చారు. అనారోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్నాం ఆర్థిక తోడ్పాటు కల్పించాలని ఇంకొందరు అభ్యర్థనలు అందించారు.

జోన్ - 1
(శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, అనకాపల్లి, అరకు)
చైతన్యరథం

## విజయనగరం పార్లమెంటరీ ప్రజా ప్రతినిధులతో ఆత్మీయ డిన్నర్ మీటింగ్‌లో ఎంపీ కలిశెట్టి



రాజాం (చైతన్యరథం): రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు రాజాం శాసనసభ్యులు కోండ్రు మురళీ మోహన్ ఆధ్వర్యంలో క్యాంప్ కార్యాలయంలో పార్లమెంట్ పార్టీ అధ్యక్షులు కిమిడి నాగార్జున అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఆత్మీయ డిన్నర్ మీటింగ్‌లో విజయనగరం పార్లమెంటరీ ప్రజా ప్రతినిధులైన రాష్ట్ర ఎంఎస్ఎంఈ, సెర్ప్ శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్, ఎమ్మెల్యేలు కిమిడి కళా వెంకట్రావు, ఆర్వీ.ఎస్.కేకే రంగారావు (బేబినాయన), పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు, నెల్లిమర్ల నియోజకవర్గం ఇన్‌ఛార్జ్ కర్రోతు బంగార్రాజు తదితరులతో కలిసి డిన్నర్ మీటింగ్‌లో విజయనగరం పార్లమెంటు సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు పాల్గొన్నారు. పార్టీ పటిష్టతపై సమావేశంలో ప్రధానంగా చర్చించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలపై ప్రతి ఒక్కరూ దృష్టిసారించాలని అన్ని స్థానాల్లో కూటమి నేతలు గెలిచి తీరాలని కోరారు.

## గూగుల్ డేటా సెంటర్‌తో ఏపీ పారిశ్రామిక ప్రగతిలో సరికొత్త అధ్యాయం

**●భీమిలి శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు**



విశాఖపట్నం (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక ప్రగతిలో భాగంగా ఒక సరికొత్త అధ్యాయం విశాఖలో ప్రారంభమైందని భీమిలి నియోజక వర్గం శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు పేర్కొన్నారు. రాష్ట్ర ముఖచిత్రాన్ని మార్చేలా విశాఖపట్నం మరో చారిత్రాత్మక ఘట్టానికి వేదికైందని, గూగుల్ తన భారీ డేటా సెంటర్‌ను విశాఖపట్నంలో ఏర్పాటు చేసేందుకు ముందడుగు వేయడం గర్వకారణమని అన్నారు. ఆనందపురం మండలం తర్లువాడలో మంగళవారం జరిగినగూగుల్ క్లౌడ్ ఇండియా ఏఐ హబ్ డేటా సెంటర్ శంకుస్థాపన కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కేంద్ర రైల్వే, ఐటీ శాఖల మంత్రి, ఇతర కేంద్ర, రాష్ట్ర మంత్రులతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సుమారు 15 బిలియన్ డాలర్ల పెట్టుబడితో, వన్ గిగావాట్ సామర్థ్యంతో ఈ డేటా సెంటర్ ఏర్పాటవుతోందన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత భారతదేశంలో ఒకే చోట ఇంత భారీ స్థాయిలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి రావడం ఇదే ప్రథమమని అభివర్ణించారు. ఈ కేంద్రం ఏర్పాటుతో స్థానిక యువతకు భారీగా ఐటీ మరియు సాంకేతిక రంగాలలో ఉద్యోగ అవకాశాలు లభించనున్నట్లు పేర్కొన్నారు. విశాఖపట్నాన్ని గ్లోబల్ హబ్‌గా తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందని, ఇప్పటికే ఐటీ, టూరిజం మరియు హౌసింగ్ రంగాల్లో నగరం వేగంగా అభివృద్ధి చెందుతోందని, ఈ సందర్భంగా వివరించారు. త్వరలోనే భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం కూడా అందుబాటులోకి రానుండటంతో విశాఖ రూపురేఖలు మరింత మారనున్నట్లు చెప్పారు. చంద్రబాబునాయుడు సమర్థవంతమైన నాయకత్వం, లోకేష్ చొరవతో రాష్ట్రానికి పెట్టుబడులు వెల్లువెత్తుతున్నాయని, దేశంలో వచ్చే మొత్తం పెట్టుబడుల్లో 25 శాతం ఆంధ్రప్రదేశ్‌కు, అందులో 30 శాతం విశాఖపట్నానికి రావడం గర్వకారణమని హర్షం వ్యక్తం చేశారు.

## మునగచెర్ల త్రాగునీటి సమస్యకు చెక్

**●కృష్ణా నీటితో పరిష్కారం చూపించిన ఎంపీ కేశినేని శివనాథ్**



నందిగామ (చైతన్యరథం): విజయవాడ పార్లమెంటు పరిధిలో ఉన్న నందిగామ నియోజకవర్గం మునగచర్లకు త్రాగునీటి సమస్యతో దశాబ్దాల కాలం నుంచి అక్కడి ప్రజలు అవస్థలు పొందడం చూసి చలించిన ఎంపీ కేశినేని శివనాథ్ ఎంపీ నిధులతో కృష్ణా నీటిని తీసుకువచ్చి ప్రజల త్రాగునీటి సమస్యను తీర్చారు. ఈ సందర్భంగా ఎంపీ శివనాథ్ మాట్లాడుతూ... గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న త్రాగునీటి సమస్యను పూర్తిగా అరికట్టాలని సదుద్దేశంతోనే ఈ ప్రాజెక్టు శ్రీకారం చుట్టడం జరిగిందని ఎంపీ అన్నారు కృష్ణానది నుండి నేరుగా నీటిని సరఫరా చేయడం ద్వారా గ్రామస్తులకు నాణ్యమైన తాగునీరు వస్తుందని అన్నారు. 30 సంవత్సరాలు పైగా మునగచర్ల ప్రాంతంలో నీటి సమస్య ఉన్నప్పటికీ ఎవరు ఈ సమస్యకు పరిష్కారం చూపలేకపోయారని స్థానికులు ఎంపీ చిన్నికి తెలియపరిచారు. ఈ పైప్ లైన్ పనులు పూర్తయ్యేసరికి త్రాగునీటి సమస్య పూర్తిగా ఈ ప్రాంతంలో ఉండదని ఎంపీ స్పష్టం చేశారు. తన పార్లమెంటు పరిధిలో ఎలాంటి సమస్య ఉన్న పరిష్కారం కోసం ప్రజల శ్రేయస్సు కోసం కృషి చేస్తూనే ఉంటానని ఎంపీ అన్నారు.

## జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో ఆకస్మికంగా తనిఖీలు చేపట్టిన ఎమ్మెల్యే ఆదిరెడ్డి



రాజమహేంద్రవరం (చైతన్యరథం): జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలోని వైద్య విద్యార్థుల వసతి గృహాలను రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మంగళవారం రాత్రి ఆకస్మికంగా తనిఖీ చేశారు. వసతి గృహాల్లో నీటి సమస్య తీవ్రంగా ఉందని తన దృష్టికి రావడంతో ఆయన వెంటనే స్పందించి, అధికారులతో పాటు స్థానిక నాయకులతో కలిసి స్వయంగా అక్కడికి చేరుకున్నారు. స్థితిగతులను పరిశీలించిన అనంతరం, సమస్యను ఆలస్యం చేయకుండా వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. తక్షణమే 5 హెచ్‌పీ మోటార్‌ను ఏర్పాటు చేసి నీటి సరఫరా సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యార్థులు ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కొనకుండా అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, భవిష్యత్తులో ఇలాంటి సమస్యలు పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారం కోసం చర్యలు చేపట్టాలని, వసతి గృహాల నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. విద్యార్థుల ఆరోగ్యం, విద్యాభ్యాసం ప్రభావితం కాకుండా మౌలిక వసతులు మెరుగుపర్చడం అత్యంత ముఖ్యమని ఆయన తెలిపారు. అదనంగా, వసతి గృహాల్లో శుభ్రత, భద్రత, లైటింగ్ వంటి అంశాలపై కూడా సమీక్ష నిర్వహించి, అవసరమైన చోట మరమ్మతులు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను స్వయంగా తెలుసుకుని, వాటిని దశలవారీగా పరిష్కరించేందుకు హామీ ఇచ్చారు.

## రాయలసీమలో 102ప్రాజెక్టులను రద్దు చేసిన చరిత్ర జగన్‌ది

**●వైసీపీ రౌండ్ టేబులో సమావేశంపై ఎమ్మెల్యే పరిటాల సునీత ఆగ్రహం**



రాప్తాడు (చైతన్యరథం): గత ఐదేళ్లలో జగన్ రెడ్డి పాలనలో రాయలసీమలో 102ప్రాజెక్టులు ఆగిపోయాయని.. అయినా వైసీపీ నాయకులు మాట్లాడటానికి సిగ్గుండాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత విమర్శలు చేశారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుపై వైసీపీ నిర్వహించిన రౌండ్ టేబులో సమావేశంపై ఆమె తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారంలో ఉండగా.. హంద్రీ-నీవా ప్రాజెక్టు కోసం ఏమీ చేయని నాయకులు ఇప్పుడు బయటకొచ్చి మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ప్రాజెక్టుల గురించి మాట్లాడాలన్నా.. లేదా రాయలసీమ సాగునీటి ప్రాజెక్టుల గురించి మాట్లాడాలన్నా.. కనీసం ఒక అర్హత ఉండాలి.. అది వైసీపీకి ఎంత మాత్రం లేదన్నారు. వైసీపీ హయాంలో 12 లక్షల కోట్ల బడ్జెట్ ప్రవేశపెడితే.. రాయలసీమ ప్రాజెక్టులకు కనీసం రూ.2 వేల కోట్లు కూడా ఖర్చు చేయలేదన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు విభజిత ఆంధ్రప్రదేశ్ లో రూ.20 వేల కోట్లు సాగునీటి ప్రాజెక్టుల కోసం ఖర్చు చేశారన్నారు. హంద్రీనీవా కాలువ సామర్థ్యాన్ని 1700 నుంచి 3800క్యూసెక్కులకు పెంచి.. అన్ని ప్రాంతాలకు నీరందిస్తుంటే వైసీపీ నాయకులు ఓర్వలేకపోతున్నారన్నారు. అసలు జగన్ హయాంలో హంద్రీ-నీవా ప్రాజెక్టు విషయంలో తట్టెడు మట్టి అయినా ఎత్తారా అని నిలదీశారు. గత వైసీపీ ప్రభుత్వంలోనే రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు ఆగిపోయిందని.. ఇప్పుడు మళ్లీ దానిని చంద్రబాబు ఆపారని చెప్పడం వైసీపీ దిగజారుడు తనానికి నిదర్శనమన్నారు. వైసీపీ అసమర్థతకు రాప్తాడు నియోజకవర్గంలోని పేరూరు ప్రాజెక్టు ఒక ఉదాహరణ అన్నారు. తాము ప్రాజెక్టు మొదలు పెట్టి.. భూసేకరణ చేసి.. కాల్వలు తవ్వితే.. ఆ తర్వాత వచ్చిన ఒక నాయకుడు కనీసం ఒక్క అడుగు కూడా పని చేయలేకపోయాడన్నారు. పైగా డిజైన్లు మార్చి ఏదో చేస్తానని ఐదేళ్లు కాలం గడిపారన్నారు. కనీసం భూములు ఇచ్చిన రైతులకు పరిహారం కూడా ఇవ్వలేదని విమర్శలు చేశారు. ఇలాంటి వారంతా ఈ రోజు సాగునీటి ప్రాజెక్టుల గురించి మాట్లాడుతున్నారన్నారు. మరోవైపు బీసీలను తామేదో ఉద్ధరించామన్నట్టుగా బీసీ గళం అంటూ సభలు నిర్వహించారని.. అసలు వైసీపీ హయాంలో బీసీలకు ఏం చేశారో చెప్పాలన్నారు. బీసీలకు మొదటి నుంచి పదవులు ఇచ్చింది.. సంక్షేమ పథకాలు అందజేసింది ఒక్క తెలుగుదేశం పార్టీ మాత్రమేనని ఆమె స్పష్టం చేశారు. టీడీపీ హయాంలో ఎంత మంది బీసీలకు పదవులు వచ్చాయో వైసీపీ హయాంలో ఎంత మందికి పదవులు వచ్చాయో చూసుకోవాలని ఎమ్మెల్యే సునీత సూచించారు.

## అమరావతికి గిరిజనుల అండ... జగన్ వైఖరిపై నరహరి వరప్రసాద్ ధ్వజం



అమరావతి (చైతన్యరథం): ఆంధ్రుల కలల రాజధాని అమరావతికి మద్దతుగా మందడం సీడ్ యాక్సిస్ రోడ్డుపై జరగనున్న గిరిజనుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. అమరావతి రాజధాని పరిరక్షణకు గిరిజన సమాజం సంఘీభావంగా నిలుస్తోందని నిర్వాహకులు తోకల నాగభూషణం, మేడా రామకృష్ణ, దేవరకొండ శంకరరావు తెలిపారు. ఈ సభకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ మాజీ సభ్యులు డాక్టర్ కొండారెడ్డి నరహరి వరప్రసాద్, తాడికొండ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్ హాజరు కాగా, అమరావతి జేఏసీ నాయకులు, రైతులు, గిరిజన ప్రతినిధులు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.ఈ సందర్భంగా కొండారెడ్డి నరహరి వరప్రసాద్ మాట్లాడుతూ అమరావతి కేవలం రాజధాని కాదని, అది ఆంధ్రుల ఆత్మగౌరవానికి ప్రతీక అని పేర్కొన్నారు. గత వైసిపి ప్రభుత్వ హయాంలో ఇదే నేలపై, ఇదే గడ్డపై మూడు రాజధానుల పేరుతో ప్రజలను మభ్యపెట్టే రాజకీయ నాటకాలు ఆడారని తీవ్రంగా విమర్శించారు. నేడు మళ్లీ మావిగన్ అంటూ కొత్త భాష్యం చెబుతూ ప్రజలను గందరగోళానికి గురిచేస్తున్నారని మండిపడ్డారు.రాజధాని విషయంలో జగన్‌కు అసలు క్లారిటీ లేదని అప్పుడే ప్రజలు గ్రహించారు. నేడు మరోసారి కొత్త పేర్లతో పాత రాజకీయాలే చేస్తున్నారు. కానీ అమరావతి విషయంలో ప్రజల సంకల్పం మారదు. ఎన్ని జన్మలెత్తినా ఆంధ్రుల కలల రాజధాని అమరావతిని మార్చలేరు అని ఆయన ఘాటుగా వ్యాఖ్యానించారు. అమరావతి రాజధాని నిర్మాణం కేవలం ప్రభుత్వ నిర్ణయం మాత్రమే కాదని, అది కోట్లాది ఆంధ్రుల ఆకాంక్ష అని పేర్కొంటూ ఇది చంద్రబాబు, లోకేష్‌ల నిర్ణయం మాత్రమే కాదు. ఇది దైవ సంకల్పం. రైతుల త్యాగాల మీద ఏర్పడిన ఈ రాజధాని ఎట్టి పరిస్థితుల్లోనూ మారదు అని స్పష్టం చేశారు. అమరావతిపై గతంలో కుట్రలు జరిగాయని వాటిని ప్రజా ఉద్యమం తిప్పికొట్టిందని గుర్తుచేశారు. గత ప్రభుత్వంలో రాజధానిని నిర్వీర్యం చేయడానికి అనేక ప్రయత్నాలు జరిగాయని కానీ రైతులు, మహిళలు, యువత, గిరిజనులు కలిసికట్టుగా పోరాడి అమరావతి ఉద్యమాన్ని సజీవంగా నిలబెట్టారని నరహరి కొనియాడారు.ఇది భూములిచ్చిన రైతుల పోరాటం మాత్రమే కాదు, ఇది భవిష్యత్తు తరాల హక్కుల కోసం జరుగుతున్న మహోద్యమం అని అన్నారు.అమరావతి అభివృద్ధి రాష్ట్ర అభివృద్ధికి మూలస్తంభమని పేర్కొన్నారు. రాజధాని నిర్మాణాన్ని అడ్డుకునే శక్తులు ఎన్నెన్ని ప్రయత్నాలు చేసినా ప్రజాసంకల్పం ముందు నిలవలేవని అన్నారు. రైతుల త్యాగాలను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, అమరావతిని ప్రపంచ స్థాయి రాజధానిగా తీర్చిదిద్దేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ఈ ఆత్మీయ సమావేశంలో మంత్రి నారా లోకేష్ టిడిపి జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమితులైన సందర్భంగా కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు.

జోన్ - 2
(కాకినాడ, అమలాపురం, నర్సాపురం, రాజమహేంద్రవరం, ఏలూరు)
చైతన్యరథం

# పారిశుధ్యంపై రాజీపడబోమన్న దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని



పెదవేగి (చైతన్యరథం): ప్రజల ఆరోగ్యం మరియు గ్రామాల పారిశుధ్యం విషయంలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ అధికారులకు సూచించారు. మంగళవారం పెదవేగి మండలం కొప్పాక గ్రామంలో ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ఆకస్మికంగా పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలోని డ్రైన్లు ప్లాస్టిక్ వ్యర్థాలతో నిండిపోయి, మురుగునీరు రోడ్లపై నిలిచిపోవడం చూసి ఆయన తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. గ్రామస్తుల ఇబ్బందులను గమనించిన ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ వెంటనే ఎంపీడీవో, గ్రామ పంచాయతీ స్పెషల్ ఆఫీసర్లను అక్కడికి రప్పించారు. దాదాపు మూడు గంటల పాటు క్షేత్రస్థాయిలోనే ఉండి, జేసీబీ యంత్రాలు మరియు ఇతర పారిశుధ్య సామాగ్రిని తెప్పించి, పూడికుపోయిన డ్రైన్లకు స్వయంగా పర్యవేక్షిస్తూ మరమ్మత్తులు చేయించారు. మురుగునీరు సాఫీగా వెళ్లేలా చర్యలు చేపట్టారు. అనంతరం ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ప్రజలతో మాట్లాడుతూ.. ప్లాస్టిక్ కవర్లు, వ్యర్థాలను డ్రైన్లలో వేయడం వల్ల మురుగునీరు నిలిచిపోయి రోగాలు ప్రబలే అవకాశం ఉందని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని విజ్ఞప్తి చేశారు. అలాగే పారిశుధ్య నిర్వహణ, చెత్త సేకరణ మరియు డ్రైన్ల క్లీనింగ్ పట్ల అధికారులు, సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# మున్నేరు తువ్వకాలువ గండ్లు పూడ్చివేత పనులకు శ్రీకారం



జగ్గయ్యపేట (చైతన్యరథం): 2024-25 సంవత్సరంలో మున్నేరు నదికి వచ్చిన భారీ వరదల ప్రభావంతో జగ్గయ్యపేట నియోజకవర్గంలోని అల్లూరుపాడు, పాత వేమవరం, పెనుగంచిప్రోలు మండల పరిధిలో పలు ప్రాంతాల్లో తువ్వకాలువ కట్టలు దెబ్బతిని గండ్లు ఏర్పడ్డాయి. రైతులకు, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా వెంటనే మరమ్మత్తులు చేపట్టేందుకు జగ్గయ్యపేట శాసనసభ్యులు, తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీరాం రాజగోపాల్ ప్రత్యేక చొరవ తీసుకున్నారు. దెబ్బతిన్న తువ్వకాలువ గండ్ల మరమ్మత్తుల కోసం రూ.1 కోటి 45 లక్షల అంచనాలను ప్రభుత్వానికి పంపించగా, ఎమ్మెల్యే తాతయ్య నిరంతర కృషి, పర్యవేక్షణ ఫలితంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రూ.1 కోటి 40 లక్షలను మంజూరు చేసింది. ఈ నేపథ్యంలో మంగళవారం మున్నేరు తువ్వకాలువ కట్ట గండ్లు పూడ్చివేత పనులను ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ అధికారికంగా ప్రారంభించారు. ఈ పనులు పూర్తయిన అనంతరం స్థానిక రైతులకు సాగునీటి సౌకర్యం మెరుగుపడటంతో పాటు, భవిష్యత్తులో వరదల వల్ల కలిగే నష్టాలు గణనీయంగా తగ్గనున్నాయి. ప్రజా సమస్యల పరిష్కారంలో ఎల్లప్పుడూ ముందుండే శ్రీరాం తాతయ్య సేవలను స్థానిక ప్రజలు, రైతులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందించారు.

# పేదలకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు



మైలవరం (చైతన్యరథం): పేదలకు సీఎంఆర్ఎఫ్ నుంచి మంజూరైన చెక్కులను మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు మంగళవారం లబ్దిదారులకు అందజేశారు. రెడ్డిగూడెం మండల పరిషత్తు కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు మాట్లాడుతూ... రెడ్డిగూడెం మండలంలోని 15 మంది లబ్ధిదారులకు రూ.8,32,024లు మంజూరైనట్లు వెల్లడించారు. అనారోగ్యానికి గురై ఆర్థిక ఇబ్బందులలో ఉన్న పేద కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ సాయం చేయుతనిస్తుందన్నారు. రాజకీయాలకు అతీతంగా పారదర్శకంగా సీఎంఆర్ఎఫ్ సాయాన్ని మంజూరు చేస్తున్నామన్నారు. ఇప్పటివరకు మైలవరం నియోజకవర్గ వ్యాప్తంగా రూ.17 కోట్లకు పైగా సీఎంఆర్ఎఫ్ సాయం మంజూరు చేశామన్నారు.

**పాతనాగులూరులో భోజనశాల ప్రారంభం**

అనంతరం రెడ్డిగూడెం మండలంలోని పాతనాగులూరు గ్రామంలో నిర్మిస్తున్న కళ్యాణ మండపానికి అనుసంధానంగా నిర్మించిన భోజనశాలను ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు గారు మంగళవారం ప్రారంభించారు. దీన్ని గ్రామాభివృద్ధి కోసం సమకూర్చిన నిధులతో స్థానిక నాయకులు నిర్మించారు. ప్రజల బహిరంగ ప్రజాప్రయోజనాల కోసం స్థానిక నాయకులు చేస్తున్న కృషిని ఎమ్మెల్యే కృష్ణప్రసాదు ప్రత్యేకంగా ప్రశంసించి, వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# భరోసా ఇస్తున్నాం.. భయపడకండి : ఎమ్మెల్యే నసీర్ హామీ

**●మోతీలా నగర్ నిర్వాసితులకు అన్యాయం జరగనివ్వం**

**●శాశ్వత ఇళ్ల కేటాయింపునకు చర్యలు తీసుకుంటాం**



గుంటూరు (చైతన్యరథం): నగరంలోని మూడు వంతెనలను నాలుగు వంతెనలుగా మార్చేందుకు రైల్వే అధికారులు తీసుకున్న నిర్ణయంలో భాగంగానే మోతీలాల్ నగర్ వాసుల ఇళ్లు ఖాళీ చేయించామని, వారందరికీ భరోసా ఇస్తున్నానని, భయపడాల్సిన అవసరం లేదని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనార్టీస్ కమిటీ చైర్మన్ నసీర్ అన్నారు. మోతిలాల్ నిర్వాసితులకు ముందుగా చెప్పిన విధంగా ఒక్కొక్కరికి రూ.5 వేలు చొప్పున స్థానిక తూర్పు కార్యాలయంలో ఎమ్మెల్యే నసీర్ మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మోతిలాల్ నగర వాసులకు ఎట్టి పరిస్థితుల్లోనూ అన్యాయం జరగనివ్వబోనని స్పష్టం చేశారు. రైల్వే అధికారులు డ్రెయిన్ల నిర్మాణానికి చర్యలు తీసుకునే క్రమంలో ముందుగానే వారితో మాట్లాడి ఇళ్ల కూల్చివేతను నిలిపివేశామని గుర్తు చేశారు. తప్పనిసరి పరిస్థితుల్లో, అభివృద్ధిలో భాగంగానే అధికారులు ముందడుగు వేశారన్నారు. ఇళ్లు ఖాళీ చేయించక ముందే చోడవరంలో 106 కుటుంబాలకు నివాసం కల్పించామని తెలిపారు. మోతిలాల్ నగరవాసుల్లో ఎక్కువ మంది కూలీలు కావడంతో తమకు ప్రయాణ ఖర్చులు భారంగా మారతాయనే ఉద్దేశంతో ప్రాంతానికి వెళ్లలేదన్నారు. ఈ క్రమంలో స్థానికంగానే అద్దెలకు నివాసాలు ఉంటున్నారని, వారందరికీ తాము అండగా నిలుస్తామని తెలిపారు. ఇదే సమయంలో కొర్నెపాడు ప్రాంతంలో వారికి కేటాయించిన ప్లాట్లలో ఇళ్ల నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని, అవకాశం ఉన్నంత వరకు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి మరో ప్రాంతంలోనైనా ఇళ్ల సముదాయానికి ఏర్పాట్లు చేస్తామని హామీ ఇచ్చారు. మోతిలాల్ నగర వాసులంతా తమ కుటుంబ సభ్యులతో సమానమని, వారికి ఎలాంటి ఇబ్బందులు రాకుండా కూటమి నాయకులంతా వెంట నిలుస్తామని భరోసా కల్పించారు. కార్యక్రమంలో జనసేన జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# రాష్ట్ర భవితను మార్చే అతిపెద్ద అడుగు గూగుల్ ఏఐ డేటా హబ్

**●ఒప్పందం కుదిరిన 6 నెలల్లోనే శంకుస్థాపన జరపడం స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌కు నిదర్శనం : ఎంపీ పుట్టా మహేష్ కుమార్**



ఏలూరు (చైతన్యరథం): ప్రతిష్టాత్మకమైన గూగుల్ సంస్థ విశాఖపట్నంలో డేటా సెంటర్‌ను ఏర్పాటు చేయడం కోసం ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వంతో గత అక్టోబర్‌లో ఒప్పందం చేసుకోగా, కేవలం ఆరు నెలల్లోనే ఆ సంస్థ కార్యాలయానికి శంకుస్థాపన జరగడం సీఎం చంద్రబాబు, ఐటీ మంత్రి లోకేష్ అమలు చేస్తున్న స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌కు నిదర్శనం అన్నారు ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్. విశాఖలో 1 గిగావాట్ సామర్థ్యంతో నిర్మించబోయే గూగుల్ ఏఐ డేటా సెంటర్‌కు మంగళవారం ముఖ్యమంత్రి చంద్రబాబు శంకుస్థాపన చేసిన సందర్భంగా సంతోషం వ్యక్తం చేస్తూ ఎంపీ పుట్టా మహేష్ మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. గూగుల్ హైపర్ స్కేల్ క్లౌడ్ సామర్థ్యాలతో నిర్మించబోయే ఏఐ డేటా సెంటర్ రాష్ట్ర అభివృద్ధిలో ఒక గేమ్ చేంజర్ గా మారనుందన్నారు. గూగుల్ డేటా హబ్ పనులు మొదలవ్వటం, తాజాగా మరో ప్రఖ్యాత ఐటీ సంస్థ ఇన్ఫోసిస్ విస్తరణ, శాశ్వత కార్యాలయ నిర్మాణానికి భూములు కేటాయించడం వంటి చర్యలతో రాష్ట్ర ఐటీ పరిశ్రమ రూపు రేఖలు మారనున్నాయన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో అనేక ఐటీ సంస్థలను, పరిశ్రమలను తీసుకువచ్చి హైదరాబాద్‌ను చంద్రబాబునాయుడు ఏ విధంగా అభివృద్ధి చేశారో గతంలో చూశామని, ఇప్పుడు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతో పాటు యువనేత నారా లోకేష్ ప్రత్యేక దృష్టికి సారించడంతో అనేక సంస్థలు రాష్ట్రానికి క్యూ కడుతున్నాయన్నారు. ఆంధ్రప్రదేశ్ యువతకు ప్రపంచ స్థాయి ఉద్యోగ, నైపుణ్య అవకాశాలు లభించబోతున్నాయన్నారు. పరిశ్రమలు తీసుకురావడంతోపాటు, విద్యార్థులకు నైపుణ్య శిక్షణ అందించి వారు ప్రపంచ స్థాయి అవకాశాలను అందుకునే విధంగా కూటమి ప్రభుత్వం శ్రద్ధ తీసుకుంటోందని, అంతేగాకుండా పాఠశాల స్థాయి నుంచి ఏఐ పాఠ్యాంశాలను స్కూల్ సిలబస్‌లో చేర్చుతున్నామని ఎంపీ స్పష్టం చేశారు.


# డొక్కా సీతమ్మ సేవలు చిరస్మరణీయం

**● రోగులుకు పండ్లు, పాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే బొండా ఉమా**



విజయవాడ (చైతన్యరథం): మహానీయురాలు డొక్కా సీతమ్మ 117వ వర్ధంతి సందర్భంగా హెచ్‌సీజీ క్యాన్సర్ హాస్పిటల్‌లో రోగులను పరామర్శించి వారికి పండ్లు, పాలు పంపిణీ చేశారు విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు. రోగులను ఆత్మీయంగా పలకరించి వారి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు, రోగులకు ధైర్యం చెప్పుతూ, ఆరోగ్యాన్ని జాగ్రత్తగా కాపాడుకోవాలని, వైద్యుల సూచనలు కచ్చితంగా పాటించాలని సూచించారు, ఈ సందర్భంగా ఆసుపత్రి సిబ్బందిని అభినందిస్తూ, వారు అందిస్తున్న సేవలు ఎంతో గొప్పవని కొనియాడారు. అనంతరం బొండా ఉమా మాట్లాడుతూ... మహానీయురాలు డొక్కా సీతమ్మ సేవలు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయాయని, ఆకలి తీరుస్తేనే నిజమైన సేవ అన్న భావనతో ఆమె జీవితాన్ని అంకితం చేశారని తెలిపారు. ఆమె పేరుమీద రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న మధ్యాహ్న భోజన పథకం ద్వారా లక్షలాది మంది పాఠశాల, కళాశాల విద్యార్థులకు పోషకాహారం అందుతుండటం ఆమె సేవలకు నిదర్శనమని, అలాగే ఆమె స్ఫూర్తితో అనేక స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి పేదల ఆకలి తీర్చేందుకు కృషి చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో డొక్కా సీతమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ విజయ కుమారీ, ప్రెసిడెంట్ సంసాని విజయలక్ష్మీ, వైస్ ప్రెసిడెంట్ గుబ్బల జ్యోతీశ్వరీ, కోసధికారి వై ఆభిలాష్, కార్యదర్శి దాసరి ప్రశాంతి, 26వ డివిజన్ ఇంచార్జ్ వల్లభనేని సతీష్, 1వ డివిజన్ అధ్యక్షులు కమ్మినేని సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# పి.గన్నవరంలో వైసీపీ నుంచి టీడీపీలో చేరిక



అయినవిల్లి (చైతన్యరథం): అమలాపురం పార్లమెంటరీ పరిధి పి.గన్నవరం నియోజకవర్గం అయినవిల్లి మండలం శంకరయ్యగూడెం గ్రామంలోని ఫోకస్ బూత్ 205లో వైసీపీకి చెందిన కీలక నేతలు గుత్తుల వెంకటనారాయణ, గుత్తుల వీర వెంకట సత్యనారాయణ టీడీపీలో చేరారు. వారికి ఫోకస్ బూత్ అబ్జర్వర్ దేశంశెట్టి లక్ష్మీనారాయణ, టీడీపీ సీనియర్ నాయకుడు చిట్టురి శ్రీను, టీడీపీ మండల శాఖ అధ్యక్షుడు శ్యాంసుందర్ పసుపు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

## ప్రజా సమస్యల స్వీకరణకు త్వరలోనే మొబైల్ యాప్

**● గంజాయి, గృహ వేధింపులు, రోడ్లు - డ్రైన్ల సమస్యలపై ఎమ్మెల్యే గళ్ళా మాధవికి ఫిర్యాదు చేసిన మహిళలు**



గుంటూరు (చైతన్యరథం): గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు గళ్ళా మాధవి మంగళవారం మహిళా గ్రీవెన్స్ కార్యక్రమాన్ని నిర్వహించి మహిళల నుండి నేరుగా అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఇటీవల టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యురాలిగా నియమితులైన గళ్ళా మాధవిని మిర్చి యార్డు చైర్మన్ కుర్రా అప్పారావు, రాష్ట్ర రజక సంఘం నాయకులు ప్రత్యేకంగా సత్కరించారు. ట్రాన్స్‌జెండర్ వర్షిణిని పీఏగా నియమించినందుకు ట్రాన్స్‌జెండర్ సంఘాల నాయకులు ఎమ్మెల్యే గళ్ళా మాధవికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ అభినందనలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ... మహిళల నుంచి ప్రధానంగా గంజాయి విక్రయాలు, గృహ వేధింపులు, భర్తల హరాస్మెంట్, రోడ్లు-డ్రైన్లు, మంచినీటి సమస్యలు ఎక్కువగా తమ దృష్టికి వస్తున్నాయని, గృహ వేధింపుల సమస్యలపై వెంటనే మహిళా పోలీస్ స్టేషన్‌కు బాధితులను పంపించి కౌన్సెలింగ్ ఇప్పించే చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు. గంజాయి నియంత్రణ కోసం ఇప్పటికే డ్రైవ్స్ నిర్వహించినప్పటికీ కొన్ని శివారు ప్రాంతాల్లో ఇంకా సమస్య కొనసాగుతోందని, అక్కడ నిరంతర పెట్రోలింగ్ ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. అలాగే కొన్ని ప్రాంతాల్లో నీటి సమస్యలు, రోడ్లు లేకపోవడం వంటి సమస్యలు పరిష్కారమయ్యాయని చెప్పేందుకు మహిళలు తిరిగి రావడం సంతోషకరమన్నారు.

ఉపాధి కోసం వచ్చిన మహిళలకు తగిన ఉద్యోగ అవకాశాలు కల్పించే ప్రయత్నం చేస్తున్నామని, ఇల్లు లేని మహిళలకు టిడ్కో ఇళ్లలో అవకాశం కల్పించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రతి మంగళవారం మహిళా గ్రీవెన్స్ ద్వారా మహిళలు తమ సమస్యలను నేరుగా తెలియజేస్తుండగా, వాటి పరిష్కారం కోసం పశ్చిమ కార్యాలయం నిరంతరం పనిచేస్తోందన్నారు. రోడ్లు, డ్రైన్లు పూర్తి కాలేదనే సమస్యలు పునరావృతమవుతున్నాయని, గత ఆరు నెలలుగా బిల్లుల చెల్లింపులు, కాంట్రాక్టర్ల సమస్యలు, రీ-టెండర్ల కారణంగా జీఎంసీలో కొంత ఆలస్యం ఏర్పడిందన్నారు. ప్రస్తుతం కమిషనర్ ఆధ్వర్యంలో ప్రాధాన్యత ఆధారంగా పనులను దశలవారీగా పూర్తి చేసే చర్యలు కొనసాగుతున్నాయని చెప్పారు.

## బ్రహ్మారెడ్డి వాహనశ్రేణిపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నా

**●ప్రజాస్వామ్యంలో హింసాత్మక చర్యల్ని ప్రజలు హర్షించరనే వాస్తవాన్ని వైసీపీ గ్రహించాలి : ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు**



చిలకలూరిపేట (చైతన్యరథం): "మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మ నందరెడ్డి వాహనశ్రేణిపై వైసీపీ కార్యకర్త బీరుసీసాతో దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నా. నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తూ ప్రజలకు అండగా నిలుస్తున్నాడు అన్న అక్కసు, ద్వేషంతోనే వైసీపీ మూకలు టీడీపీ ఎమ్మెల్యేపై దాడికి యత్నించాయి. మిట్టగుడిపాడుకు చెందిన షేక్ సైదా దుడుకు చర్య ఎంతమాత్రం సమర్థనీయం కాదు. ప్రజా ప్రతినిధిని లక్ష్యంగా చేసుకొని, ఉద్దేశపూర్వకంగానే సైదా సీసా విసిరి ఉంటే, అతను కచ్చితంగా శిక్షార్హుడే . వైసీపీ శ్రేణులు ఈ విధమైన చర్యలతో ప్రజల్లో భయాందోళనలు రేకెత్తించి, తమ రాజకీయ కుట్రలు అమలుచేయాలనే ఆలోచనలు చేస్తుంటే కూటమి ప్రభుత్వం, పోలీస్ యంత్రాంగం చూస్తూ ఊరుకోవు. దాడులు, దుశ్చర్యలకు పాల్పడే వారిని కఠినంగా శిక్షిస్తాయి. ప్రజాస్వామ్యంలో శాంతియుత నిరసనల్ని ప్రజలు హర్షిస్తారు కానీ, హింసాత్మక విధానాల్ని కాదనే వాస్తవాన్ని వైసీపీ శ్రేణులు గ్రహించాలి." అని శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు మంగళవారం ఒక ప్రకటనలో సూచించారు.

## గూగుల్ డేటా సెంటర్‌తో మారనున్న విశాఖ ముఖచిత్రం




విశాఖపట్నం (చైతన్యరథం): ప్రపంచ స్థాయి సంస్థ గూగుల్ డేటా సెంటర్‌ను విశాఖపట్నంలో ఏర్పాటు చేయడం ఆంధ్రప్రదేశ్‌కు గర్వకారణమని, విశాఖపట్నంలోని తర్లువాడలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, గూగుల్ డేటా సెంటర్‌కి శంకుస్థాపన చేయడం శుభపరిణామమని ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ ఛైర్మన్ మన్నవ మోహనకృష్ణ వ్యాఖ్యానించారు. సీఎం చంద్రబాబు దూరదృష్టి, నాయకత్వం వల్లే రూ.1,35,000 కోట్ల భారీ పెట్టుబడితో "గూగుల్ క్లౌడ్ ఇండియా ఏఐ హబ్" సాధ్యమై, సుమారు 2 లక్షల ఉద్యోగాలు రానున్నాయని తెలిపారు. ఈ ప్రాజెక్ట్ సాధనలో ఐటీ మంత్రి నారా లోకేష్ పాత్ర ఎంతో కీలకమైందని, పెట్టుబడులు ఆకర్షిస్తూ, యువతకు అవకాశాలు సృష్టించే దిశగా లోకేష్ కృషికి ఫలితాలు వస్తున్నాయని అన్నారు. విశాఖపట్నం గ్లోబల్ టెక్ హబ్‌గా ఎదగడానికి ఇది కీలక అడుగు అని మన్నవ మోహనకృష్ణ పేర్కొన్నారు.

## గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు చరిత్రలో సువర్ణ అధ్యాయం

**●విద్యా రంగంలో విప్లవాత్మకమైన మార్పులు తెస్తున్న నారా లోకేష్**

**●ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య బోధన**

**●విలేకర్ల సమావేశంలో ప్రభుత్వ చీఫ్ జీవి ఆంజనేయులు**



వినుకొండ (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని పారిశ్రామికంగా, విద్యాపరంగా అగ్రగామిగా నిలిపేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తోందని ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు స్పష్టం చేశారు. వినుకొండ పట్టణం, అరుంధతి కాలనీలో నూతనంగా నిర్మించిన ప్రభుత్వ ఎస్టీ హాస్టల్ భవనాన్ని పరిశీలించిన ఆయన, అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రపంచ స్థాయి దిగ్గజ సంస్థ గూగుల్, విశాఖపట్నంలో తన డేటా సెంటర్‌ను ఏర్పాటు చేసేందుకు శంకుస్థాపన చేయడం రాష్ట్ర చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించదగ్గ అంశమని ఆయన కొనియాడారు. ఇది కేవలం ఒక పెట్టుబడి మాత్రమే కాదని, ఉత్తరాంధ్ర అభివృద్ధికి ఒక గొప్ప మలుపు అని, దీని ద్వారా వేలాది మంది యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని ధీమా వ్యక్తం చేశారు. ప్రస్తుతం దేశంలోనే పెట్టుబడుల ఆకర్షణలో ఏపీ నెంబర్ 1 స్థానంలో నిలవడం ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమని పేర్కొన్నారు. గత వైసీపీ ప్రభుత్వంపై విరుచుకుపడుతూ, జగన్ మోహన్ రెడ్డి పాలనలో రాష్ట్రం పదేళ్లు వెనక్కి వెళ్లిందని విమర్శించారు. వైసీపీ హయాంలో 9.70 లక్షల కోట్ల అప్పులు చేసి రాష్ట్రాన్ని ఆర్థిక సంక్షోభంలోకి నెట్టారని, ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలను కేవలం ఓటు బ్యాంకుగా వాడుకుని మోసం చేశారని ధ్వజమెత్తారు. 2022 నాటికే పూర్తి కావాల్సిన ఎస్టీ గురుకుల పాఠశాలలను బిల్లులు చెల్లించకుండా మధ్యలోనే వదిలేశారని, ఇప్పుడు తమ ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించి వాటిని పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తెస్తోందని చెప్పారు. వినుకొండలో బీసీ విద్యార్థుల కోసం 35 కోట్ల భారీ వ్యయంతో నిర్మించబోయే గురుకుల భవనం విద్యా విప్లవంలో మరో మైలురాయి కానుందని తెలిపారు. గతంలో 'జాబ్ క్యాలెండర్' పేరుతో నిరుద్యోగులను మోసం చేశారని, కానీ తమ ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే మెగా డీఎస్సీ ద్వారా 16,347 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి శ్రీకారం చుట్టిందని గుర్తుచేశారు.

### ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్ స్థాయి మౌలిక సదుపాయాలు

విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో విద్యా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తెస్తున్నామని జీవీ ఆంజనేయులు వివరించారు. 'తల్లికి వందనం' పథకం ద్వారా ఒక ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుతుంటే అంతమందికీ ఒక్కొక్కరికి రూ.15,000 చొప్పున ఆర్థిక సాయం అందిస్తున్నామని, ఇది పేద కుటుంబాలకు కొండంత అండ అని పేర్కొన్నారు. విద్యార్థుల్లో మానసిక ఒత్తిడి తగ్గించేందుకు ప్రతి నెలా మూడవ శనివారం 'నో బ్యాగ్ డే' నిర్వహిస్తూ, క్రీడలను ప్రోత్సహించేందుకు గేమ్స్ కిట్స్ అందిస్తున్నామని చెప్పారు. మెగా పేరెంట్ టీచర్స్ మీటింగ్స్ నిర్వహించడం ద్వారా పాఠశాల అభివృద్ధిలో తల్లిదండ్రులను భాగస్వాములను చేస్తున్నామన్నారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజనం పథకం ద్వారా నాణ్యమైన పౌష్టికాహారం అందిస్తున్నామని, ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్ స్థాయి మౌలిక సదుపాయాలు కల్పిస్తూ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేస్తున్నామని ఆయన పునరుద్ఘాటించారు. డొక్కా సీతమ్మ వర్ధంతి సందర్భంగా ఘన నివాళు లర్పించిన ప్రభుత్వ చీఫ్ విపు జీవి ఆంజనేయులు ఆమె పేరు మీద మధ్యాహ్నం భోజన పథకాన్ని అమలు చేయడం అభినందనీయమని అన్నారు. కార్యక్రమంలో అధికారులు కూటమి పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు : ఎమ్మెల్యే భాష్యం



పెదకూరపాడు (చైతన్యరథం): అచ్చంపేట మండలం చేరుకుంపాలెం గ్రామంలోని త్రాగునీటి సమస్యను త్వరితగతిన పరిష్కరిస్తామని నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ హామీ ఇచ్చారు. 73వ రోజు ప్రజల వద్దకు ప్రవీణ్ 100 రోజులు 100 గ్రామాలు కార్యక్రమాన్ని ఆ గ్రామంలో నిర్వహించిన ఆయన గ్రామంలో ఉన్నా రెవెన్యూ సమస్యలను పరిష్కరించేలా అధికారులు పని చేయాలని సూచించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రోడ్ల నిర్మాణంపై దృష్టిపెట్టినట్టు చెప్పారు. నియోజకవర్గంలో ఇప్పటికే 60 శాతం రోడ్ల నిర్మాణాన్ని పూర్తి చేశామని చెప్పారు. రానున్న రోజుల్లో ప్రతి సమస్యను పరిష్కరించే దిశగా ముందుకు వెళ్తామన్నారు. ప్రజల వద్దకు ప్రవీణ్ 100రోజులు 100 గ్రామాలు కార్యక్రమంలో భాగంగా ప్రజల సమస్యలను నేరుగా అడిగి తెలుసుకున్నారు. ప్రజల సమస్యలు వెంటనే పరిష్కారమయ్యేలా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. సమయం పట్టే సమస్యలను నిర్ణిత సమయంలో పరిష్కరించాలని సూచించారు. గ్రామ సచివాలయ సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించి గ్రామాన్ని ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలన్నారు. గ్రామంలో వీధి లైట్లు, విద్యుత్ సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

## సమాజ ఆరోగ్య సంరక్షణలో నర్సుల సేవలు వెలకట్టలేనివి: ఎమ్మెల్యే యార్లగడ్డ



గన్నవరం (చైతన్యరథం): ఆరోగ్య సంరక్షణలో నర్సుల పాత్ర కీలకమని, ఆరోగ్య వ్యవస్థకు నర్సులు వెన్నెముకలాంటివారని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు పేర్కొన్నారు. గన్నవరం సమీపంలోని చినఅవుటపల్లిలో డాక్టర్ సి.శోభనాద్రి సిద్ధార్థ నర్సింగ్ కళాశాల ఆడిటోరియంలో మంగళవారం నిర్వహించిన 'ప్రిన్సిపల్స్ & చీఫ్ నర్సింగ్ ఆఫీసర్స్' రాష్ట్ర స్థాయి సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ది ట్రైన్డ్ నర్సెస్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (TNAI) ఆంధ్రప్రదేశ్ శాఖ మరియు ఆంధ్రప్రదేశ్ నర్సెస్ & మిడ్‌వైవ్స్ కౌన్సిల్ (APNMC) సంయుక్త ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నర్సింగ్ వృత్తిని బలోపేతం చేసేందుకు సమూల మార్పులు అవసరమన్నారు. ప్రస్తుతం అమలులో ఉన్న రూ.20 వేల కనీస వేతనం సరిపోదని, దాన్ని పెంచాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. దేశవ్యాప్తంగా ఏకరీతి కనీస వేతన విధానం అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే 'స్టాఫ్ నర్స్' హోదాను 'నర్సింగ్ ఆఫీసర్'గా మార్చడం, రాష్ట్రంలో నర్సింగ్ కోసం ప్రత్యేక డైరెక్టరేట్ ఏర్పాటు చేయడం వంటి అంశాలను అసెంబ్లీలో ప్రస్తావిస్తానని హామీ ఇచ్చారు. గన్నవరం నియోజకవర్గంలో TNAI సొంత భవన నిర్మాణానికి అవసరమైన స్థలం కేటాయించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. నర్సింగ్ విద్యార్థులు అంతర్జాతీయ స్థాయిలో పోటీ పడేలా విదేశీ నిపుణులతో శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశానికి TNAI జాతీయ అధ్యక్షురాలు డాక్టర్ అనీ కుమార్ అధ్యక్షత వహించగా, APNMC రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కె.సుశీల గౌరవ అతిథిగా పాల్గొన్నారు. అలాగే డిప్యూటీ డైరెక్టర్ ప్రొఫెసర్ ఎస్. జ్యోతి, మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ డాక్టర్ జి. రఘునందన్, TNAI జాతీయ ఉపాధ్యక్షులు డాక్టర్ బజ్జి వల్లి, సెక్రటరీ జనరల్ ఎవిలిన్ పి. కన్నన్, రాష్ట్ర అధ్యక్షురాలు డి. ఉషా పన్నగవేణి, సెక్రటరీ కె.వి. శ్రీదేవి హాజరయ్యారు.

# ప్రజలకు సేవ చేయడం నా బాధ్యత మాత్రమే కాదు... అది నా కర్తవ్యం

**● ప్రజా దర్బార్ కార్యక్రమంలో కావలి ఎమ్మెల్యే**



కావలి (చైతన్యరథం): ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రజా దర్బార్ వేదికగా నిలుస్తుందని, ప్రతి సమస్యకు తాను అండగా ఉంటానని కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి హామీ ఇచ్చారు. నియోజకవర్గం అల్లూరు మండలంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ముందుగా ఎమ్మెల్యే అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. అల్లూరు మండలంలో అమలవుతున్న అభివృద్ధి పథకాలు, ప్రజలకు అందుతున్న సేవలు, ఇంకా పరిష్కారం కావాల్సిన సమస్యలు, మండల అభివృద్ధి పరిస్థితులపై సమగ్రంగా చర్చించారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల మెరుగుదల, తాగునీరు, రహదారులు, విద్యుత్, వ్యవసాయ అవసరాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులకు సూచించారు. అనంతరం నిర్వహించిన ప్రజా దర్బార్‌లో మండలం నలుమూలల నుంచి వచ్చిన ప్రజల అర్జీలను ఎమ్మెల్యే స్వయంగా స్వీకరించారు. ప్రతి ఒక్కరి సమస్యను ఓర్పుతో విని, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకునేలా సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. కొన్ని సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించడం కార్యక్రమానికి ప్రత్యేకతగా నిలిచింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, "ప్రజలకు సేవ చేయడం నా బాధ్యత మాత్రమే కాదు, అది నా కర్తవ్యం" అని స్పష్టం చేశారు. ఏ సమస్య వచ్చినా ప్రజలు నిస్సంకోచంగా తనను సంప్రదించవచ్చని, ఒక అన్నగా ఎల్లప్పుడూ వారి వెంట ఉంటానని భరోసా ఇచ్చారు. ప్రజా దర్బార్ వంటి కార్యక్రమాలు ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకోవడానికి, వాటిని త్వరితగతిన పరిష్కరించడానికి ఒక సమర్థవంతమైన వేదికగా పనిచేస్తాయని తెలిపారు. అధికారులు ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండాలని, కార్యాలయాలకు వచ్చే ప్రతి సమస్యను నిర్లక్ష్యం చేయకుండా వెంటనే పరిష్కరించాలని ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి కఠినంగా ఆదేశించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పారదర్శకంగా, వేగవంతంగా సేవలు అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని గుర్తుచేశారు. రైతుల సమస్యలపై ప్రత్యేకంగా స్పందించిన ఎమ్మెల్యే, వారికి అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. సాగునీరు, పంటల మద్దతు ధర, రుణాలు, ఇన్పుట్ సబ్సిడీలు వంటి అంశాల్లో ప్రభుత్వం రైతులకు అండగా నిలుస్తోందని తెలిపారు.

# విశాఖకు గూగుల్ డేటా సెంటర్... నెల్లూరులో మిన్నంటిన సంబరాలు

**●చంద్రబాబు, లోకేష్ కటౌట్లకు విద్యార్థుల పాలాభిషేకం**



నెల్లూరు (చైతన్యరథం): యువ నేత, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ నిరంతర కృషితో ప్రపంచ దిగ్గజ సంస్థ 'గూగుల్' భారీ డేటా సెంటర్ ఏర్పాటుకు విశాఖపట్నంలో శ్రీకారం చుట్టడంపై నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులు, యువత పెద్ద ఎత్తున సంబరాలు జరుపుకున్నారు. రాష్ట్రానికి ఇంతటి భారీ పెట్టుబడిని సాధించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, యువ నేత నారా లోకేష్‌లకు కృతజ్ఞతలు తెలుపుతూ వారి కటౌట్లకు విద్యార్థులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా టీడీపీ కార్యాలయ ప్రాంగణం అంతా "జై చంద్రబాబు", "జై లోకేష్" "థాంక్యూ సీబీఎన్, థాంక్యూ లోకేష్‌బాబు" నినాదాలతో మార్మోగింది.

# మొలక పోలేరమ్మ జాతరకు విస్తృత ఏర్పాట్లు : ఎమ్మెల్యే సోమిరెడ్డి



సర్వేపల్లి (చైతన్యరథం): ముత్తుకూరు మండలం కృష్ణపట్నంలో మే 5, 6, 7 తేదీల్లో నిర్వహించనున్న పోలేరమ్మ జాతరకు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నట్లు నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. జాతర ఏర్పాట్లపై మంగళవారం పలువురు అధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి మాట్లాడుతూ... 21 ఏళ్ల తర్వాత గ్రామదేవతకు జాతర నిర్వహిస్తుండటంతో భారీ ఏర్పాట్లు చేపడుతున్నామని, జాతర విజయవంతంగా సాగేందుకు అధికారులు కృషి చేయాలని కోరారు. అన్ని శాఖల అధికారులు గ్రామస్తులతో సమన్వయం చేసుకుని ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూడాలని, వేలాది మంది భక్తులు రానున్న నేపథ్యంలో నిరంతరం పటిష్ట పోలీసు బందోబస్తు నిర్వహించాలన్నారు. విద్యుత్ సరఫరాకు ఆటంకం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రయాణికుల రద్దీకి అనుగుణం నెల్లూరు -కృష్ణపట్నం మధ్య అదనపు ఆర్టీసీ బస్సులు నడపాలన్నారు. వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించాలని, ఫైర్ ఇంజన్లను అందుబాటులో ఉంచాలన్నారు. భక్తుల అవసరాలకు తగ్గట్టుగా తాగునీరు అందుబాటులో ఉంచాలని, ఎప్పటికప్పుడు పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించి పెద్దఎత్తున మొబైల్ టాయిలెట్లను అందుబాటులోకి తీసుకురావాలన్నారు.

# ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించాలి : ఎమ్మెల్యే దామచర్ల



ఒంగోలు (చైతన్యరథం): నియోజకవర్గంలోని కొత్తపట్నం మరియు ఒంగోలు రూరల్ మండలాలలోని పంచాయతీ కార్యదర్శిలు, మండల పరిషత్ అధికారులు మరియు ప్రత్యేక అధికారులతో ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ గుంటూరు రోడ్డులోని పార్టీ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం ఉద్దేశించి ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ మాట్లాడుతూ... గ్రామాలలో ప్రజల అవసరాలకు అనుగుణంగా నిధుల వినియోగం పారదర్శకంగా ఉండాలని స్పష్టం చేశారు. ముఖ్యంగా త్రాగునీరు, పారిశుద్ధ్యం, మురుగుకాల్వల పారుదల వంటి అంశాలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని అధికారులకు ఆదేశించారు. పంచాయతీ పరిధిలో ఇంటి పన్నులు, నీటి పన్ను, వ్యాపార సముదాయాల ద్వారా పన్నుల వసూళ్లలో నిక్కచ్చితనం పాటిస్తూ, ఆదాయ వనరులు పెంచి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని, అలాగే వాటర్ ట్యాంకుల అవసరం, పైప్‌లైన్ల నూతన ఏర్పాట్లు, మురుగుకాలువల ప్రతిపాదనలపై సమీక్ష నిర్వహించడం జరిగిందన్నారు. NREGS, CSR నిధులను సమర్థవంతంగా వినియోగించి ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. మండల పరిషత్ అధికారులు, తహసీల్దార్లు, పంచాయతీరాజ్ ఇంజనీర్, ఇరిగేషన్ మరియు కూటమి నేతల భాగస్వామ్యంతో ప్రజా సేవలో పూర్తి బాధ్యతతో పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

# హజ్ యాత్రికులకు సీఎం చంద్రబాబు లక్ష సబ్సిడీ

**●ప్రతి జిల్లాలో యాత్రికులకు ట్రైనింగ్ కార్యక్రమాలు ఏర్పాటు**

**●రాష్ట్ర ప్రభుత్వం ప్రతి జిల్లాలో మెడికల్ క్యాంపులు, వాక్సినేషన్**


**●వెల్లడించిన ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్**



నెల్లూరు (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ హెచ్ కమిటీ ఆధ్వర్యంలో హజ్ యాత్రకు వెళుతున్న 1985 మందికి రాష్ట్ర ప్రభుత్వం తరఫున ట్రాలీ సూట్ కేసులు పంపిణీ చేయడం జరుగుతుంది. అందులో భాగంగా నెల్లూరు నగరంలోని జామియా నూరుల్ హుదా అరబిక్ కళాశాలలో నెల్లూరు జిల్లా నుంచి హజ్ యాత్రకు వెళుతున్న 160 మంది హజ్ యాత్రికులకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున ట్రాలీ సూట్ కేసులను ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్ పంపిణీ చేశారు. జామియా నూరుల్ హుదా అరబిక్ కళాశాల తరఫున మెడికల్ కిట్‌ను అబ్దుల్ అజీజ్ చేతుల మీదుగా అందచేశారు. అనంతరం హజ్ యాత్రికులను ఆలింగనం చేసుకుని వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ, ప్రపంచవ్యాప్తంగా దాదాపు 50 లక్షల మంది హజ్ యాత్రకు వెళ్తారని ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ హజ్ కమిటీ నుంచి 1985 మంది హజ్ యాత్రకు వెళుతున్నారని వారికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ వక్ఫ్ బోర్డు చైర్మన్ హోదాలో తాను కూడా హజ్ కమిటీ సభ్యుడిని, ఇంతటి పవిత్ర కార్యంలో భాగస్వామ్యం అయినందుకు భగవంతుడికి కృతజ్ఞతలు తెలుపుకుంటున్నానని అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా నెల్లూరులో జరిగిన ముస్లింల సమావేశంలో తమ అభ్యర్థన మేరకు చంద్రబాబు హజ్ యాత్రికులకు లక్ష రూపాయల సబ్సిడీని ప్రకటించారని అన్నారు. మొట్టమొదటిసారిగా విజయవాడ నుంచి సౌదీ ఎయిర్లైన్స్ వారితో మాట్లాడే డైరెక్ట్ ఫ్లైట్స్ ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. అప్పటికే చాలామంది హైదరాబాద్ బెంగళూరు పాయింట్లు సెలెక్ట్ చేసుకోవడంతో విజయవాడ నుంచి 335 మంది హజ్ యాత్రకు వెళుతున్నారని అన్నారు. రానున్న రోజుల్లో విజయవాడ నుంచి అందరూ ప్రయాణం చేయొచ్చని అందుకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తుందని తెలిపారు. విజయవాడ గన్నవరం ఎయిర్పోర్ట్ నుంచి వెళుతున్న యాత్రికుల కొరకు హజ్ క్యాంపు ఏర్పాటు చేసి, యాత్రికులకు వారి బంధువర్గానికి వసతి భోజన పార్కింగ్ ఏర్పాట్లను చేశామని తిరిగి వారు వెళ్లే వరకు ఫాలోఅప్ చేస్తూనే ఉన్నామని అన్నారు. విజయవాడ నుంచి బయలుదేరిన 335 మంది హజ్ యాత్రికులు తిరిగి వచ్చిన వెంటనే వారి అకౌంట్లో లక్ష రూపాయల సబ్సిడీ డబ్బులు జమ చేయబడతాయని అన్నారు. హజ్ యాత్రలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఉండాల్సిన నడవడిక యాత్రికులకు తెలిపేందుకు ఇప్పటికే ప్రతి జిల్లాలో రెండు మూడు సార్లు ట్రైనింగ్ కార్యక్రమాలు నిర్వహించారని తెలిపారు. ప్రతి జిల్లాలో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని వ్యాక్సినేషన్ కూడా చేశారని అన్నారు. 150 మంది యాత్రికులకు ఒక వాలంటీర్ చొప్పున 13 మంది హజ్ ఇన్స్పెక్టర్లను యాత్రకు పంపిస్తున్నామని అన్నారు. నెల్లూరు జిల్లా నుంచి 160 మంది హజ్ యాత్రకు వెళుతున్నారని అన్నారు. కార్యక్రమంలో ఇలియాస్ మౌలానా, రషీద్ మౌలానా, మైనుద్దీన్, కరిముల్లా, నన్నే సాహెబ్, సాబీర్ ఖాన్, సమీ హుస్సేనీ, ఇంతియాజ్, రియాజ్, అన్వర్, రసూల్, హయత్ బాబా, ఉస్మాన్, పాషా మొహిద్దీన్, రియాజ్, తదితరులు పాల్గొన్నారు.

# పాత్రికేయుని హత్య అత్యంత దారుణం

**●జర్నలిస్టుల రక్షణకు ప్రత్యేక చట్టాలు అవసరం**




విజయవాడ (చైతన్యరథం): చిత్తూరు జిల్లా వి.కోటలో ఆంధ్రజ్యోతి విలేఖరి జగన్మోహన్ రెడ్డి హత్య అత్యంత దారుణమని, ఇటువంటి సంఘటనలు రాష్ట్రంలో జరగటం బాధాకరమని జర్నలిస్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (జాప్) తీవ్ర దిగ్భ్రాంతివ్యక్తం చేసింది. దారుణ హత్యపై దేశవ్యాప్తంగా ఆగ్రహం వ్యక్తమవుతున్న నేపథ్యంలో నిందితులను వెంటనే అరెస్టు చేసి త్వరగా శిక్షించేందుకు ప్రత్యేక కోర్టు ఏర్పాటు చేయాలని జాప్ రాష్ట్ర అధ్యక్షుడు ఎం.డి.వి.ఎస్.ఆర్ పున్నంరాజు, ప్రధాన కార్యదర్శి ఎం.యుగంధర్‌రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. నిజం రాసినందుకే జర్నలిస్టులు ప్రాణాలు కోల్పోవాల్సి వస్తే ప్రజాస్వామ్యానికి పెద్ద ప్రమాదమని హెచ్చరించారు. జర్నలిజం ప్రజాస్వామ్యానికి నాలుగో స్థంభమని, అది దెబ్బతింటే వ్యవస్థ మొత్తం కుదేలవుతుందని పేర్కొన్నారు. జర్నలిస్టులు ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిలా పనిచేస్తూ నిజాలను వెలికితీస్తున్న సమయంలో వారిపై దాడులు జరగడం అత్యంత ఆందోళనకరమని పేర్కొన్నారు. వాకింగ్‌కు వెళ్లిన సమయంలో జగన్మోహన్ రెడ్డిని దుండగులు వెంటాడి కత్తులు, వేటకొడవళ్లతో హత్య చేయడం జర్నలిజంపై జరిగిన క్రూరమైన దాడి అని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ఘటనలో పాల్పడిన నిందితులను వెంటనే గుర్తించి అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జర్నలిస్టులపై దాడులను అరికట్టేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక రక్షణ చట్టాలు తీసుకురావాలని కోరారు.

## రాయలసీమ ప్రాజెక్టులపై మాట్లాడే అర్హత వైసీపీకి లేదు

**●రాయలసీమకు సాగునీరు త్రాగునీరు అందించిన చరిత్ర చంద్రబాబుకే ఉంది**

**●వైసీపీ ఐదేళ్ల హయాంలో ఒక్క చెరువునైన నింపిన చరిత్ర ఉందా?**

**●మండిపడ్డ పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి**



పుట్టపర్తి (చైతన్యరథం): రాయలసీమ సాగునీటి ప్రాజెక్టులపై మాట్లాడే అర్హత వైసీపీకి లేదని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి తీవ్రంగా విమర్శించారు. రాయలసీమకు సాగు మరియు త్రాగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం అందించగల నాయకత్వం నారా చంద్రబాబు నాయుడుదేనని ఎమ్మెల్యే పల్లె సింధూర స్పష్టం చేశారు. వైసీపీ పాలనలో వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో పోలవరం సహా ప్రధాన సాగునీటి ప్రాజెక్టులను పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని ఆరోపించారు. రాయలసీమ రైతుల కోసం చేయాల్సిన కీలక ప్రాజెక్టులు నిలిచిపోయాయని, దాంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు. గత ఐదేళ్లలో రాయలసీమ అభివృద్ధికి వైసీపీ ప్రభుత్వం చేసిన కృషి ఏమిటో ప్రజలకు వివరించాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి డిమాండ్ చేశారు. సాగునీటి సమస్యలు పరిష్కరించడంలో వైఫల్యం చెందిన వైసీపీ నేతలు ఇప్పుడు విమర్శలు చేయడం సరికాదన్నారు. కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రైతు సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారని తెలిపారు. అత్యంత కరువు ప్రాంతమైన రాయలసీమను హార్టికల్చర్ హబ్‌గా మార్చేందుకు కూటమి ప్రభుత్వం బడ్జెట్లో రూ.30 వేల కోట్లు నిధులు కేటాయించి ఈ ప్రాంత రైతులను ఆర్థికంగా అనుకునేందుకు బృహత్తరమైన పథకాన్ని తీసుకొచ్చారని గుర్తు చేశారు. అంతే కాకుండా ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రైతులను ఆదుకునేందుకు పంట పెట్టుబడి సాయం కింద ప్రతి ఏటా రూ.20వేలు అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతుల ఖాతాలో జమ చేస్తోందని తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వంలో రైతులకు డ్రిప్పు స్ప్రింకర్లు కూడా రాయితీతో అందించలేకపోయారని కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రతి రైతుకు డ్రిప్పు, స్ప్రింకర్లును ఎస్సీలకు 100% ఇతర రైతులకు 90% రాయితీతో అందించామని పేర్కొన్నారు. రైతుల సంక్షేమమే లక్ష్యంగా పెట్టుకుని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రభుత్వం పనిచేస్తోందని, రాయలసీమలో సాగునీటి వనరులను అభివృద్ధి చేసి ప్రతి ఎకరాకు నీరు అందించే దిశగా చర్యలు తీసుకుంటోందని తెలిపారు. రాయలసీమ ప్రజల అభివృద్ధి కోసం నిరంతరం పరితపించే వ్యక్తి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అని ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి పునరుద్ఘాటించారు.

## సావిత్రిబాయి పూలే విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి



ప్రొద్దుటూరు (చైతన్యరథం): స్థానిక ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా బీసీ ప్రజా చైతన్య సమాఖ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భారతదేశపు మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే విగ్రహాన్ని నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి మంగళవారం ఆవిష్కరించారు. అనంతరం ఆమె సేవలను కొనియాడారు. బీసీ నాయకులు బొర్రా రామాంజనేయులు, టీచర్ దేవేంద్రుడు, జీసీ పుల్లయ్య, ప్రతాప్ నాయుడు, భాస్కర్ రావు, కొత్తపల్లె శ్రీనివాసులు, మడక సంటయ్య, కిరణ్‌కుమార్, చౌడయ్య, బత్తలశ్రీనివాసులు, టీచర్ వన్నూరయ్య, వేల్పుల భాస్కర్, నాగరాజు ఆచారి, గోపవరం అంజి, గోపవరం రమణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే మా లక్ష్యం



అనంతపురం అర్బన్ (చైతన్యరథం): వైసీపీ ప్రభుత్వంలో ప్రజా సమస్యలను పక్కనపెట్టి పాలన సాగించారని కాబట్టే 2024 ఎన్నికల్లో వైసీపీకి ప్రజలు 11 స్థానాలకు పరిమితం చేశారని నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ వ్యాఖ్యానించారు. మంగళవారం అర్బన్ టీడీపీ కార్యాలయంలో 39వ ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ప్రజల సమస్యలను ఓపికగా విన్న ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్... ప్రజల నుంచి వచ్చిన వినతులపై స్పదించి తక్షణ పరిష్కారం చూపించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. 22 నెలల కూటమి ప్రభుత్వ పాలనలో ఎన్నో ప్రజా సమస్యలకు పరిష్కారం చూపించామని, ఇప్పటివరకు తమ దృష్టికి 957 అర్జీలు వచ్చాయని, వీటిని ప్రాధాన్యతలవారీగా పరిష్కరిస్తున్నామని, ఇది కూటమి ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. వార్డు స్థాయిలో కార్యకర్త దగ్గర నుంచి ముఖ్యమంత్రి వరకు అంతా ప్రజలకు అందుబాటులో ఉంటున్నామని, ప్రజల కోసం పనిచేసే ప్రభుత్వమని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు.

## వైసీపీ హయాంలో పూర్తిగా నిర్వీర్యమైన విద్యా వ్యవస్థ

**●కూటమి ప్రభుత్వ రాకతో విద్యావ్యవస్థలో సమూల మార్పులు : ఎమ్మెల్యే పులివర్తి నాని**



చంద్రగిరి (చైతన్యరథం): ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలన్న ముఖ్య ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న "బడి పిలుస్తోంది" కార్యక్రమాన్ని ఎమ్మెల్యే పులివర్తి నాని అధ్యక్షతన విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి నిర్వహించారు. చంద్రగిరి టవర్ క్లాక్ వద్ద నుండి బాలికల ఉన్నత పాఠశాల వరకు చదువు నేర్చుకో నీ భవిత మార్చుకో, ప్రభుత్వ విద్య ఉచిత విద్య, ఇంటింటికి చదువు దేశానికి వెలుగు వంటి నినాదాలు ఇస్తూ ర్యాలీని నిర్వహించారు. బడి పిలుస్తుంది ఇంటింటికి ప్రచార రథాన్ని ఎమ్మెల్యే పులివర్తి నాని ప్రారంభించారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థినీ విద్యార్థుల బ్యానర్ను ప్రదర్శిస్తూ ఈ ర్యాలీని నిర్వహించారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో విద్యారంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసిందని తెలిపిన ఎమ్మెల్యే మన ఈ కూటమి ప్రభుత్వం రాకతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సహాయ సహకారాలతో ప్రభుత్వ పాఠశాలలోని పిల్లలకు మంచి భవిష్యత్తు ఇవ్వాలని ఉద్దేశంతో ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి వారికి ఉన్నతమైన విద్యను అందిస్తుంది. ప్రైవేటు పాఠశాలలో అందిస్తున్న ఆంగ్ల విద్యను ప్రభుత్వ పాఠశాలలో మరింత మెరుగ్గా అందిస్తూ వారిని అత్యున్నత శిఖరాలకు చేర్చాలని ఉద్దేశంతో కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని ఎమ్మెల్యే తెలిపారు. చదువుతోపాటుగా ఆటపాటలను క్రీడలను భాగస్వామ్యం చేస్తూ .... క్రీడల కోటాలలో ఉద్యోగాలను కూటమి ప్రభుత్వం ఇస్తుంది. విద్యావ్యవస్థలో సమూల మార్పులు తీసుకువచ్చి విద్యారంగాన్ని బలోపేతం చేయడంలో నారా లోకేష్ ప్రత్యేక దృష్టి సారించారని కొనియాడారు. ప్రభుత్వ పాఠశాలలు బలోపేతానికి కూటమి నాయకులు కూడా పూర్తిగా సహకరిస్తారని ఎమ్మెల్యే తెలిపారు. ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించి వారి ఉన్నతికి సహకరించాలని కోరారు.

## థ్యాంకు చీఫ్ జాబ్ క్రియేటర్ నారా లోకేష్ సార్...



నెల్లూరు (చైతన్యరథం): విశాఖపట్నం కేంద్రంగా ప్రముఖ ఐటీ దిగ్గజ సమస్థ గూగుల్ ఏఐ డేటా సెంటర్‌కు శంకుస్థాపన జరగడంతో విశాఖ చరిత్రలో సరికొత్త అధ్యాయం మొదలైందని టీడీపీ బీసీసెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ధర్మవరం సుబ్బారావు, నెల్లూరు నగర 47వ డివిజన్ టీడీపీ అధ్యక్షుడు గణేష్ కుమార్‌లు వ్యాఖ్యానించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, నారా లోకేష్‌ల కృషితో గూగుల్ సంస్థ రాష్ట్రంలో 1.35 లక్షల కోట్లతో భారీ పెట్టుబడి పెడుతుందని, విశాఖపట్నాన్ని గ్లోబల్ హబ్‌గా తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందని, ఇప్పటికే ఐటీ, టూరిజం మరియు హౌసింగ్ రంగాల్లో నగరం వేగంగా అభివృద్ధి చెందుతోందని ఈ సందర్భంగా వివరించారు. మంగళవారం విశాఖలో గూగుల్ సంస్థ శంకుస్థాపన కార్యక్రమాన్ని స్వాగతిస్తూ నెల్లూరు నగరంలో టీడీపీ నేత ధర్మవరం సుబ్బారావు ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించారు. థ్యాంకు చీఫ్ జాబ్ క్రియేటర్ నారా లోకేష్ అంటూ పెద్దఎత్తున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహిళల ఆర్థిక స్వావలంబనతోనే పేదరిక నిర్మూలన : ఎమ్మెల్యే కాలవ



రాయదుర్గం (చైతన్యరథం): మహిళల ఆర్థిక స్వావలంబనతోనే పేదరిక నిర్మూలన సాధ్యమని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. వెలుగు (సెర్ప్) ఆధ్వర్యంలో రాయదుర్గం డిడబ్ల్యుఎంఏ కార్యాలయంలో మంగళవారం ఎమ్మెల్యే చేతుల మీదుగా వెలుగు మహిళలకు సెల్ ఫోన్లు పంపిణీ, కుట్టు శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు సర్టిఫికెట్ల పంపిణీ, ఎస్సీ ఎస్టీ మహిళలకు రుణాలు మంజూరు ధ్రువపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా కాలవ మాట్లాడుతూ... చంద్రబాబు నాయకత్వంలో మహిళా సంఘాల సభ్యులు స్వయం సమృద్ధి సాధించేందుకు ప్రభుత్వం అన్ని విధాలుగా ప్రోత్సాహం అందిస్తున్నదన్నారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబు ఉన్నప్పుడు మహిళల ముఖాల్లో కొత్త వెలుగు కనిపిస్తుందన్నారు. సమాజంలో గౌరవం, అభిమానం పెరుగుతుందనే భావన వ్యక్తమౌతోందన్నారు. మహిళల అభివృద్ధి లేకుండా సమాజ అభివృద్ధి అసాధ్యమని స్పష్టం చేశారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు మహిళా సంఘాలు మూల స్తంభాలుగా నిలుస్తున్నాయన్నారు. ప్రభుత్వ సహకారం, బ్యాంకుల ప్రోత్సాహంతో స్వయం సహాయక సంఘాల ద్వారా మహిళలు ఆర్థికంగా బలపడుతున్నారని తెలిపారు. చిన్న పొదుపులు పెద్ద మార్పులకు దారితీస్తున్నాయని, మహిళల చేతుల్లో ఆర్థిక శక్తి పెరిగితే కుటుంబాల స్థితి మెరుగుపడుతుందన్నారు. మహిళల ఆదాయం పెరగడం వల్ల పిల్లల విద్య, ఆరోగ్యం వంటి కుటుంబ అంశాల్లో స్పష్టమైన మార్పులు వస్తున్నాయని పేర్కొన్నారు. పేదరిక నిర్మూలనలో మహిళల పాత్ర అత్యంత కీలకమని, మహిళా సంఘాల ద్వారా గ్రామాల్లో స్వయం ఉపాధి అవకాశాలు విస్తరిస్తున్నాయని తెలిపారు.

## ప్రజా సమస్యల పరిష్కారం కోసమే "ప్రజా దర్బార్" : ఎమ్మెల్యే కందుల



మార్కాపురం (చైతన్యరథం): ప్రజా సమస్యల పరిష్కారం కోసమే ప్రజాదర్బార్ నిర్వహిస్తున్నామని నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి వ్యాఖ్యానించారు. మంగళవారం పట్టణంలోని జవహర్ నగర్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా మార్కాపురం నియోజకవర్గంలోని అన్ని శాఖల అధికారులు ఈ ప్రజా దర్బార్‌లో పాల్గొని ప్రజా సమస్యలను పరిష్కరించారు. అనంతరం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ... అధిష్టానం ఇచ్చిన ఆదేశంతో ప్రజా సమస్యలు పరిష్కరించడానికి ఈ ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ ప్రజా దర్బార్‌కి సుమారు 120 అర్జీలు వచ్చాయని వాటిలో 90% అప్పటికప్పుడే సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరించామని అన్నారు. ఎక్కువగా రెవిన్యూ సమస్యలపై అర్జీలు వచ్చాయని వీటిలో కొన్ని ఇటీవల రీసర్వే చేసిన గ్రామాలలో వచ్చాయని వాటిని కూడా సామరస్యంగా పరిష్కరిస్తున్నామని అన్నారు. అనంతరం మార్కాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్‌తో కలిసి ప్రెస్ మీట్‌లో మాట్లాడుతూ... మార్కాపురంలో గంజాయి, సైబర్ నెరాలను అరికట్టడానికి పోలీస్ శాఖ వారు తమ సొంత నిధులతో గంజాయి మరియు సైబర్ నేరాలపై సమాచారం ఇచ్చిన వారికి 10,000 రూపాయలు పారితోషకంగా ఇస్తారని దీనికి ప్రజలందరూ సహకరించి మార్కాపురం పట్టణాన్ని గంజాయి రహిత పట్టణంగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు.



# ప్రపంచానికి దిక్సూచిగా భారత్

## దేశ ఆర్థిక సత్తాను చాటిచెప్పిన ఏపీ మంత్రి సత్యకుమార్ యాదవ్

## సింగపూర్‌లో ప్రవాసాంధ్రులతో భేటీ... రాష్ట్రంలో స్మార్ట్ సిటీ ప్రాజెక్టులపై చర్చ

**సింగపూర్:** శ్రీ సాంస్కృతిక కళాసారథి (సింగపూర్) సంస్థ ఆధ్వర్యంలో ఏపీ ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం, వైద్య విద్య శాఖల మంత్రి సత్యకుమార్ యాదవ్ సెంగ్కాంగ్‌లోని లాఫియెస్టా కాండోమినియంలో ప్రవాసాంధ్రులతో భేటీ అయ్యారు. తొలుత మంత్రికి సభ్యులు ఘన స్వాగతం పలికి సత్కరించారు. సంస్థ అధ్యక్షుడు కవుటూరు రత్నకుమార్ మాట్లాడుతూ... బిజీ షెడ్యూల్ మధ్యలో తెలుగు వారి కోసం సమయం కేటాయించినందుకు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. కేవలం ఆరు గంటల ముందే ఈ కార్యక్రమాన్ని రూపొందించినప్పటికీ 50 మందికి పైగా హాజరుకావడం నిర్వాహకులకు ఆనందం కలిగించిందన్నారు.

అనంతరం మంత్రి సత్యకుమార్ ప్రవాసాంధ్రులతో కలిసి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 'మన్ కీ బాత్' కార్యక్రమాన్ని వీక్షించారు. అనంతరం మంత్రి గత దశాబ్దంలో భారతదేశం సాధించిన అభివృద్ధిని వివరించారు. 'ఫ్రాజైల్



ఫైవ్' ఆర్థిక వ్యవస్థ నుంచి ప్రపంచంలోని టాప్ ఫైవ్ ఆర్థిక వ్యవస్థల్లో ఒకటిగా ఎదగడం, దిగుమతులపై ఆధారపడే దేశం నుంచి ఎగుమతుల్లో శక్తివంతమైన దేశంగా మారడం, సంక్షోభాలను ఎదుర్కొనే స్థితి నుంచి అవకాశాలను సృష్టించే స్థితికి చేరడం వంటి అంశాలను తెలియజేశారు. విదేశాల్లో ఉన్నప్పటికీ భారతదేశ దృష్టి, పురోగతి, ఆకాంక్షలతో ఉన్న బలమైన అనుబంధాన్ని ఈ అనుభవం ప్రతిబింబిస్తుందని తెలిపారు.

కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఆంధ్రప్రదేశ్‌లో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్నట్టు చెప్పారు. విజయవాడ, విశాఖపట్నం, తిరుపతి, కాకినాడ నగరాల్లో స్మార్ట్ సిటీ ప్రాజెక్టులు అమలులో ఉన్నాయని వివరించారు. సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి సమగ్రంగా సమాధానాలు ఇచ్చారు. సంస్థ సభ్యులు రాంబాబు పాతూరి, చామిరాజు రామాంజనేయులు పాల్గొన్నారు. ప్రముఖ పారిశ్రామికవేత్త కుమార్ నిట్టల, తెలుగు సమాజం పూర్వ అధ్యక్షుడు రంగా రవికుమార్, సీనియర్ సభ్యులు గుత్తుల రవికుమార్, వేణు మల్లవరపు తదితరులు హాజరయ్యారు. ఈ కార్యక్రమం కోసం మంత్రి సత్యకుమార్‌తో సమన్వయం చేసిన సింగపూర్ తెలుగు సమాజం మాజీ అధ్యక్షుడు వామరాజు సత్యమూర్తికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమానికి సహకరించిన దాములూరి భరత్, వెంకట్ భీమినేని, యోగి బూరుగపల్లి, సాంకేతిక సహాయం అందించిన రాధాకృష్ణ గణేష్‌కి, భోజన ఏర్పాట్లు చేసిన సరిగమ రెస్టారెంట్ యజమాని సురేంద్ర చేబ్రోలుకి నిర్వాహకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## తెలుగు శాస్త్రవేత్తకు అమెరికాలో

# అరుదైన గౌరవం

### డాక్టర్ సాంబారెడ్డికి 'డిస్టింగ్విష్డ్ ప్రొఫెసర్' బిరుదు ప్రదానం



**టెక్సాస్:** వైద్య రంగంలో చేసిన విశిష్ట సేవలకు గుర్తింపుగా ప్రముఖ శాస్త్రవేత్త డాక్టర్ సాంబారెడ్డికి టెక్సాస్ ఎ & ఎం యూనివర్సిటీ అందించే అత్యున్నత అధ్యాపక పురస్కారమైన యూనివర్సిటీ డిస్టింగ్విష్డ్ ప్రొఫెసర్ బిరుదు లభించింది. మెదడు సంబంధిత చికిత్స రంగంలో ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన డాక్టర్ సాంబారెడ్డి పరిశోధనలు నాడీ సంబంధిత, మానసిక వ్యాధుల చికిత్సలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చాయి. ప్రసవానంతర డిప్రెషన్‌కు తొలి FDA ఆమోదిత ఔషధం అభివృద్ధి చేయడంలో, ఎపిలెప్సీ చికిత్సకు నూతన న్యూరోస్టెరాయిడ్ ఔషధం రూపకల్పనలో డాక్టర్ సాంబారెడ్డి కీలక పాత్ర పోషించారు. మెదడు గాయాలు, రసాయనిక ప్రభావాల చికిత్సలో కూడా ఆయన పరిశోధనలు కొత్త దిశలను తెరిచాయి. డాక్టర్ సాంబారెడ్డి విజయానికి మూల కారణం న్యూరోస్టెరాయిడ్లు మెదడులోని అసాధారణ క్రియాశీలతను ఎలా నియంత్రిస్తాయో వివరించే కీలక ఆవిష్కరణ. డాక్టర్ సాంబారెడ్డి పరిశోధనలు కణ స్థాయి నుంచి క్లినికల్ చికిత్సల వరకు విస్తరించి, ప్రయోగశాల నుంచి రోగి పడక వరకూ చేరిన అరుదైన విజయంగా నిలిచాయి.

డాక్టర్ సాంబారెడ్డి 1992లో వరంగల్‌లోని కాకతీయ యూనివర్సిటీ నుంచి ఫార్మసీలో బీఎస్ డిగ్రీ పొందారు. అనంతరం పంజాబ్ యూనివర్సిటీలో ఎంఎస్, పీహెచ్‌డీ పూర్తి చేశారు. తర్వాత వాషింగ్టన్ డీసీలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్స్ ఆఫ్ హెల్త్‌లో పోస్ట్ డాక్టరల్ శిక్షణ పొందారు. నార్త్ కరోలినా స్టేట్ యూనివర్సిటీలో అధ్యాపకుడిగా పని చేశారు. 2008లో టెక్సాస్ ఎఅండ్‌ఎం యూనివర్సిటీలో చేరారు.

ప్రపంచంలోని అగ్ర రెండు శాతం శాస్త్రవేత్తల్లో స్థానం పొందిన డాక్టర్ సాంబారెడ్డి 250కిపైగా పరిశోధనా పత్రాలు ప్రచురించారు. 120 మందికిపైగా శాస్త్రవేత్తలకు శిక్షణ ఇచ్చారు.

## 'మటా ఎక్సలెన్స్' అవార్డులకు నామినేషన్ల ఆహ్వానం

### దరఖాస్తులకు మే 18 ఆఖరు తేదీ

**పెన్సిల్వేనియా:** మన అమెరికన్ తెలుగు అసోసియేషన్ (MATA) ఆధ్వర్యంలో జూన్ నెలలో నిర్వహించతలపెట్టిన రెండో మహాసభల సందర్భంగా 'మటా ఎక్సలెన్స్ అవార్డ్స్ 2026' ప్రదానం చేయనున్నారు. వివిధ రంగాల్లో విశేష ప్రతిభ కనబరిచిన వారిని గుర్తించి గౌరవించేందుకు ఈ పురస్కారాలకు నామినేషన్లు ఆహ్వానిస్తున్నట్టు సంస్థ ప్రతినిధులు తెలిపారు.




**వేదిక వివరాలు:** జూన్ 19, 20 తేదీల్లో పెన్సిల్వేనియాలోని ఫిలడెల్ఫియా ఎక్స్‌పో సెంటర్ (The Greater Philadelphia Expo Center)లో మటా రెండో కన్వెన్షన్ జరగనుంది. ఈ వేదికపైనే అమెరికాలో నివసిస్తున్న వారితో పాటు ప్రపంచవ్యాప్తంగా ఉన్న అర్హులైన తెలుగువారికి పురస్కారాలు అందజేస్తారు.

**అవార్డుల విభాగాలు:** కింద పేర్కొన్న విభాగాల్లో విశేష కృషి చేసిన వారిని నామినేట్ చేయవచ్చు.

వ్యాపారం, సమాజ సేవ, సాహిత్యం, జర్నలిజం, సాంస్కృతిక సేవ, యువత, క్రీడలు, ఇంజనీరింగ్ & ఐటీ, సైన్స్ & టెక్నాలజీ, వైద్యం, ప్రైడ్ ఆఫ్ ఇండియా

**దరఖాస్తు విధానం:** అర్హత, నాయకత్వ లక్షణాలు, సమాజ సేవలో నిబద్ధత కలిగిన వ్యక్తుల వివరాలను awards@mata-us.org అనే ఈ-మెయిల్ ఐడీకి పంపాల్సి ఉంటుంది. నామినేషన్లు పంపేందుకు మే 18 చివరి తేదీగా నిర్ణయించారు. మన కమ్యూనిటీలో స్ఫూర్తిదాయకంగా నిలిచిన వారిని గుర్తించి గౌరవించే ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని 'మటా' సభ్యులు కోరుతున్నారు.

# 'మర్మ థెరపీ' మ్యాజిక్

### తానా న్యూజెర్సీ విభాగం ఆధ్వర్యంలో జూమ్ వేదికగా నిర్వహణ

### ప్రాచీన భారతీయ వైద్య విజ్ఞానంతో ఆధునిక సమస్యలకు సహజ పరిష్కారం

### 100 మందికి పైగా ప్రవాస భారతీయుల ఉత్సాహభరిత భాగస్వామ్యం

**న్యూజెర్సీ:** ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) న్యూజెర్సీ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన "మర్మ థెరపీ ఫర్ పెయిన్ మేనేజ్‌మెంట్" (హోలిస్టిక్ హీలింగ్ క్లాస్) విజయవంతమైంది. జూమ్ వేదికగా దాదాపు రెండు గంటలపాటు సాగిన ఈ సదస్సులో 100 మందికి పైగా ప్రవాస తెలుగువారు ఉత్సాహంగా పాల్గొన్నారు. సహజ సిద్ధ పద్ధతుల ద్వారా నొప్పి నివారణ, సంపూర్ణ ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా జరిగిన ఈ కార్యక్రమం హాజరైన వారికి విజ్ఞానదాయకంగా నిలిచింది.

గంటల తరబడి కంప్యూటర్ ముందు కూర్చుని పనిచేసే సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు ఎదుర్కొంటున్న మెడ నొప్పి, వెన్ను నొప్పి, ఒత్తిడి వంటి దైనందిన ఆరోగ్య సమస్యలపై విస్తృత చర్చ జరిగింది. ముఖ్య వక్తగా పాల్గొన్న ప్రఖ్యాత యోగాచార్య సీహెచ్ కొండారెడ్డి "శక్తి శరీరం" (ఎనర్జీ బాడీ) అనే భావనను సోదాహరణంగా వివరించారు. శరీరంలోని నిర్దిష్ట మర్మ స్థానాలను ప్రేరేపించడం ద్వారా నొప్పులను సులభంగా నివారించుకోవచ్చన్నారు. మందులపై ఆధారపడకుండా దైనందిన జీవితంలోనే ఆరోగ్యాన్ని కాపాడుకునే ఆచరణాత్మక మెళకువలను ఆయన పంచుకున్నారు.

**ఆయుర్వేదం-కృత్రిమ మేధ సమ్మేళనం**

భారతీయ ప్రాచీన శాస్త్రాలైన ఆయుర్వేదం, మర్మ చికిత్స ప్రాశస్త్యాన్ని వివరిస్తూ-ఆధునిక యుగంలో కృత్రిమ మేధ సాంకేతికతను



ఆరోగ్య రంగంలో ఎలా సమర్థవంతంగా వినియోగించుకోవచ్చనే అంశంపై ఆసక్తికర చర్చ సాగింది. "ప్రాచీన భారతీయ విజ్ఞానం, ఆధునిక సాంకేతికత కలిసి సాగితే మానవాళికి ఎంతో మేలు జరుగుతుంది" అని వక్త అభిప్రాయపడ్డారు. అంతర్గత శరీర ప్రేరణ, శక్తి సమతుల్యత వంటి అంశాలపై తమకు విలువైన అవగాహన లభించిందని పాల్గొన్నవారు సంతృప్తి వ్యక్తం చేశారు.

'తానా' ప్రెసిడెంట్ డాక్టర్ నరేన్ కొడాలి, ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ లావు, ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ ప్రసాద్ నల్లూరి, బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ చైర్మన్ డాక్టర్ నాగేంద్ర శ్రీనివాస్ కొడాలి పర్యవేక్షణలో తానా యూత్ కో-ఆర్డినేటర్ శ్రీనివాస్ చెరుకూరి, ఈవెంట్



కో-ఆర్డినేటర్ దశరథ్ తలపనేని ఆధ్వర్యంలో విజయవంతంగా జరిగింది. కార్యక్రమంలో 'తానా' ఫౌండేషన్ ట్రెజరర్ శ్రీనివాస్ ఓరుగంటి, ఫౌండేషన్ ట్రస్టీ సతీష్ మేకా, న్యూజెర్సీ ప్రాంతీయ ప్రతినిధి సుధీర్‌చంద్ నారెపాలేపు, కోశాధికారి రాజా కసుకుర్తి, న్యూయార్క్ ప్రాంతీయ ప్రతినిధి శ్రీనివాస్ భర్తవరపు పాల్గొన్నారు. వీరికి నిర్వాహకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమ సమన్వయంలో వాలంటీర్లుగా శ్యామ్ ప్రసాద్ అంబటి, భగత్ మారెళ్ల, సర్వేష్ ఎర్రగుంట్ల, రామకృష్ణ చెరుకూరి, వెంకట్ పుసులూరి, కిరణ్ బసన, ఆకాంక్ష తలపనేని, యష్‌శ్రీ పట్నాల క్రియాశీలక పాత్ర పోషించారు. తమ అమూల్య సమయాన్ని వెచ్చించి విలువైన జ్ఞానాన్ని పంచిన యోగాచార్య సీహెచ్ కొండారెడ్డికి, ఉత్సాహంగా పాల్గొన్న ప్రవాస తెలుగువారందరికీ తానా న్యూజెర్సీ టీం హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసింది.

ప్రవాస తెలుగువారి ఆరోగ్యం, సంక్షేమం, సాంస్కృతిక వికాసమే ధ్యేయంగా ఇటువంటి విజ్ఞానదాయక కార్యక్రమాలను భవిష్యత్తులోనూ నిరంతరం నిర్వహిస్తామని 'తానా' న్యూజెర్సీ టీం ప్రకటించింది. "మీ ఆరోగ్యం పట్ల మీకున్న శ్రద్ధే మా కార్యక్రమాలకు ప్రోత్సాహం" అంటూ నిర్వాహకులు పాల్గొన్న ప్రతి ఒక్కరికీ పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# భారత్‌కు చేరుకోనున్న ఎస్-400 ట్రియంఫ్ నాలుగో యూనిట్



ఢిల్లీ: రష్యా నుంచి భారత్‌కు ఎస్-400 ట్రియంఫ్ క్షిపణి వ్యవస్థ నాలుగో యూనిట్ అతి త్వరలో చేరుకోనుందని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. మే నెల ప్రారంభంలో భారత్‌కు చేరుకునే అవకాశం ఉందన్నారు. ఇప్పటికే రష్యా నుంచి ఎస్-400 ట్రియంఫ్ బయలుదేరినట్లు వెల్లడించారు. ఈ మేరకు పీటీఐ వార్తా సంస్థకు దీనికి సంబంధించిన పూర్తి వివరాలను వెల్లడించారు. ఎస్-400 ట్రియంఫ్ క్షిపణి వ్యవస్థ నాలుగో యూనిట్ భారత్‌కు చేరితే దేశ వైమానిక దళ సామర్థ్యం మరింత బలోపేతం అవుతుం దని అధికారులు భావిస్తున్నారు. అక్టోబర్ 2018లో అధునాతన ఎస్-400 క్షిపణి వ్యవస్థకు చెందిన ఐదు యూనిట్లను కొనుగోలు చేసేందుకు రష్యాతో భారత్ ఒప్పందం చేసుకుంది. ఈ ఒప్పందం విలువ 5 బిలియన్ డాలర్లుగా ఉంది. ఇప్పటికే మూడు ఎస్-400 యూనిట్లను భారత్‌కు రష్యా అందించింది. మే నెల మధ్యలోని వారంలో నాలుగోది మన దేశానికి రానుంది. చివరిది అయిన ఐదో యూనిట్ నవంబర్ నాటికి రష్యా అందజేయనున్నట్లు అధికారులు చెబుతున్నారు. ఆపరేషన్ సిందూర్ తర్వాత ఎస్-400 క్షిపణి వ్యవస్థలను మరిన్ని కొనుగోలు చేయాలని కేంద్ర ప్రభుత్వం భావించింది. గత నెలలో రష్యా నుంచి మరో ఐదు ఎస్-400 క్షిపణి వ్యవస్థల కొనుగోలుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఒప్పందం ప్రకారం అన్ని డెలివరీ అయితే దేశంలో ఎస్-400 క్షిపణి వ్యవస్థల సంఖ్య 10కి చేరుతుంది. అయితే తాజా కొనుగోళ్లను అగ్రరాజ్యం అమెరికా వ్యతిరేకించింది. 'కౌంటరింగ్ అమెరికాస్ అడ్వర్సరీస్ త్రూ శాంక్షన్స్ యాక్ట్' (CAATSA) నిబంధనల ప్రకారం భారత్ ఆంక్షలు ఎదుర్కోవాల్సి వస్తుందని తెలిపింది. 2018లోనే ఒప్పందం జరిగిందని.. తాజా కొనుగోళ్లు ఏడేళ్ల కిందటి ఆర్డర్లకు కొనసాగింపని అధికారులు చెబుతున్నారు. అమెరికా ఆంక్షలతో భారత్‌కు ఆటంకాలు ఎదురవుతాయని తాము భావించడం లేదని అధికారులు చెబుతున్నారు. పాకిస్థాన్‌పై భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌లో ఎస్-400 క్షిపణి వ్యవస్థలు సత్తా చాటాయి. శత్రుదేశం పాక్ యుద్ధ విమానాలకు చుక్కలు చూపించాయి. ఈ కారణంగానే మరిన్ని ఎస్-400 క్షిపణి వ్యవస్థలు కొనుగోలు చేయాలని భారత్ భావించింది.

## సిక్కింలో ఫుట్‌బాల్ ఆడిన మోదీ



సిక్కిం: భారత ప్రధాని నరేంద్ర మోదీ సిక్కిం రాష్ట్ర రాజధాని గ్యాంగ్‌టక్‌లో సందడి చేశారు. యువతతో కలిసి ఫుట్‌బాల్ ఆడుతూ ఉల్లాసంగా గడిపారు. సిక్కిం రాష్ట్ర అవతరణ జరిగి 50 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా వేడుకలు జరుగుతున్నాయి. మంగళవారం జరగబోయే ముగింపు వేడుకల కోసం ప్రధాని గ్యాంగ్‌టక్ చేరుకున్నారు. అధికారిక కార్యక్రమాలకు ముందు గ్యాంగ్‌టక్‌లో యువతతో కలిసి ఫుట్‌బాల్ ఆడారు. ఈ సందర్భం గా తీసిన ఫొటోలు, వీడియోలను ప్రధాని తన సోషల్ మీడియా ఖాతాలో పంచుకోవడంతో అవి వేగంగా వైరల్ అయ్యాయి. యువతతో కలిసి క్రీడల్లో పాల్గొనడం తనకు ప్రత్యేక అనుభూతి నిచ్చిందని ప్రధాని పేర్కొన్నారు. 'గ్యాంగ్‌టక్‌లో ఉదయం యువ స్నేహితులతో కలిసి ఫుట్‌బాల్ ఆడడం చాలా ఎనర్జీ ఇచ్చింది' అని మోదీ పేర్కొన్నారు. కాగా, సిక్కింలో ప్రధాని పలు అభివృద్ధి కార్య క్రమాలకు శంకుస్థాపనలు చేయబోతున్నారు. సిక్కింలో రహదా రుల కనెక్టివిటీ, ఆరోగ్యం, టూరిజం, విద్య, నగర అభివృద్ధి సహా వివిధ రంగాల్లో రూ.4,000 కోట్లకు పైగా విలువైన అభివృద్ధి ప్రాజెక్టులను ప్రధాని ప్రారంభించనున్నారు.

## టాప్-5లో భారత రక్షణ రంగం

### అత్యధిక ఖర్చు చేసే దేశాల జాబితా



ప్రపంచంలో రక్షణ రంగంపై అత్యధికంగా ఖర్చు చేసే దేశాల జాబితాలో భారత్ ఐదో స్థానంలో నిలిచింది. స్వీడన్‌కు చెందిన స్టాక్ హోం ఇంటర్నేషనల్ పీస్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ విడుదల చేసిన నివేదిక ప్రకారం భారత రక్షణ ఖర్చులు గతేడాది గణనీయంగా పెరిగాయి. 2025 సంవత్సరంలో రక్షణ రంగంపై భారత్ సుమారు 92 బిలియన్ డాలర్లు (దాదాపు 8.6 లక్షల కోట్ల రూపాయలు) ఖర్చు చేసింది. 2024తో పోలిస్తే 2025లో భారత రక్షణ రంగ వ్యయం 8.9 శాతం పెరిగిందని సిప్రీ రిపోర్ట్ పేర్కొంది. ప్రపంచం మొత్తంలోని సైనిక వ్యయంలో భారత్ వాటా 3.2 శాతం. కాగా, సిప్రీ నివేదిక ప్రకారం ప్రపంచంలో రక్షణ రంగం కోసం అత్యధికంగా ఖర్చు పెట్టే తొలి దేశం అమెరికా. అగ్రరాజ్యం గతేడాది రక్షణ రంగంపై 954 బిలియన్ డాలర్లు (దాదాపు రూ.87.8 లక్షల కోట్లు) ఖర్చు చేసింది. ఇక ఈ జాబితాలో, 336 బిలియన్ డాలర్ల (రూ.31.6 లక్షల కోట్లు) ఖర్చుతో చైనా రెండో స్థానంలోనూ, 190 బిలియన్ డాలర్ల (రూ.17.9 లక్షల కోట్లు) ఖర్చుతో రష్యా మూడో స్థానంలోనూ, 114 బిలియన్ డాలర్ల (రూ.10.7 లక్షల కోట్లు) ఖర్చుతో జర్మనీ నాలుగో స్థానంలోనూ ఉన్నాయి. కాగా టాప్-5 జాబితాలో ఉన్న ఐదు దేశాల వ్యయం ప్రపంచ రక్షణ రంగం ఖర్చులో 58% వాటా కలిగి ఉన్నాయని నివేదిక తెలిపింది. కాగా, పాకిస్థాన్ కూడా గతేడాది తన రక్షణ బడ్జెట్‌ను పెంచింది. గతేడాది పాక్ రక్షణ వ్యయం 11 బిలియన్ డాలర్లు (రూ.1.03 లక్షల కోట్లు)గా ఉంది. 2024తో పోల్చుకుంటే 2025లో పాక్ రక్షణ వ్యయం 11 శాతం పెరిగింది. కాగా, సిప్రీ విడుదల చేసిన జాబితాలో పాక్ 31వ స్థానంలో ఉంది. గతేడాది జరిగిన ఆపరేషన్ సిందూర్ కారణం గానే భారత్, పాక్ రక్షణ వ్యయాలు భారీగా పెరిగాయి.

## అడ్వకేట్‌గా రాజీవ్‌గాంధీ హత్యకేసు దోషి



తమిళనాడు: మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ హత్య కేసులో దోషిగా శిక్ష అనుభవించిన ఏ.జి.పేరరివాళన్.. తాజాగా అడ్వకేట్‌గా మారారు. తమిళనాడు-పుదుచ్చేరి బార్ అసోసియేషన్‌లో న్యాయవాదిగా ఇటీవల తన పేరు నమోదు చేసుకున్నారు. రాజీవ్ గాంధీ హత్య కేసులో 31 ఏళ్ల పాటు జైలు జీవితం గడిపిన పేరరివాళన్ 2022లో సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు విడుదలయ్యారు. ఆ తర్వాత బెంగళూరులోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ లా కాలేజీలో న్యాయవిద్యను అభ్యసించారు. అక్కడ డిగ్రీ పూర్తి చేసి.. 2025లో ఆల్ ఇండియా బార్ నిర్వహించిన పరీక్షలో ఉత్తీర్ణులయ్యారు. త్వరలో ఆయన మద్రాస్ హైకోర్టులో న్యాయవాదిగా ప్రాక్టీస్ చేయనున్నారు. ఈ సంద ర్భంగా పేరరివాళన్ మీడియాతో మాట్లాడుతూ సరైన న్యాయ సహాయం అందక జైళ్లల్లో మగ్గిపోతున్న వేలాది మంది ఖైదీల గొంతుకగా మారడమే తన లక్ష్యమన్నారు. న్యాయం అందని నిరుపేద జీవిత ఖైదీల కోసం తాను పనిచేయాలనుకుంటున్నట్లు వెల్లడించారు. 1991 మే 21న తమిళనాడులోని శ్రీ పెరంబదూర్‌లో జరిగిన ఎన్నికల ర్యాలీలో పాల్గొన్న రాజీవ్ గాంధీపై ఓ మహిళ ఆత్మాహుతి దాడికి పాల్పడింది. ఆ బాంబు తయారీకి అవసరమైన రెండు బ్యాటరీలను (తొమ్మిది వోల్టులు) 19 ఏళ్ల పేరరివాళన్ కొనుగోలు చేసి ఇచ్చారనే అభియోగాలపై అరెస్టయ్యారు. ఈ కేసులో పేరరివాళన్‌కు 1998లో తొలుత ఉగ్రవాద వ్యతిరేక కోర్టు మరణశిక్ష విధించగా.. 2014లో సుప్రీంకోర్టు దాన్ని జీవిత ఖైదుగా మార్చింది. ఆ తర్వాత ఆ రాష్ట్ర గవర్నర్ క్షమాభిక్ష ప్రసాదించడంతో ఆయనను విడుదల చేయాలని సర్వోన్నత న్యాయస్థానం ఉత్తర్వులు జారీ చేసింది.

## చెన్నైకి సరఫరా చేసే కృష్ణాజలాల నిలిపివేత

### మరమ్మతుల కారణంగానే అన్న అధికారులు - మే 1 నుంచి యథావిధిగా విడుదల



చెన్నై: తెలుగు గంగ ప్రాజెక్టు కింద చెన్నైకి సరఫరా చేస్తున్న కృష్ణా జలాలను తాత్కాలికంగా నిలిపివేసినట్లు రాష్ట్ర నీటిపారుదల శాఖ అధికారులు తెలిపారు. ఆంధ్రరాష్ట్రంలోని కృష్ణానది నుంచి తెలుగు గంగ కాలువ ద్వారా విడుదల చేస్తున్న నీటిని ఏపీ సరిహద్దు ప్రాంతమైన కండలేరులో నిల్వ ఉంచుతారు. అక్కడి నుంచి తెలుగుగంగ కాలువ ద్వారా తిరువళ్లూరు జిల్లాలోని పూండి రిజర్వాయర్‌కు మళ్లిస్తారు. ప్రస్తుతం కండలేరు-పూండి మధ్య తెలుగుగంగ ప్రాజెక్టులో ఏపీ ప్రభుత్వం చేపట్టిన మరమ్మతుల కారణంగా కృష్ణాజలాల సరఫరాను తాత్కాలికంగా నిలిపివేసినట్లు అధికారులు ప్రకటించారు. మరమ్మతులు ఈ నెలాఖరుకు పూర్తి చేశాక మే 1వ తేదీ నుంచి యథావిధిగా కృష్ణాజలాలను సరఫరా చేయనున్నట్లు ఏపీ అధికారులు హామీ ఇచ్చినట్లు రాష్ట్ర నీటిపారుద లశాఖ తెలిపింది. ఇదిలాఉండగా నగర వాసుల దాహార్తిని తీరుస్తు న్న పూండి, చెంబరంబాక్కం, పుళల్, షోళవరం, కన్నన్‌కోట, తేర్వైకండిగై రిజర్వాయర్లలో ప్రస్తుతం 7,966 మిలియన్ ఘనపుటడుగుల నీటిని నిల్వ ఉంచినట్లు తెలిపారు. గత ఏడాది ఇదే రోజుకు నిల్వ ఉంచిన నీటి మట్టం కంటే 36 మిలియన్ ఘనపుటడుగులు తక్కువని, ఈ వేసవి సీజన్‌లో తాగునీటి కొరత ఉండదని అధికారులు స్పష్టం చేశారు.

## నగ్నంగా యువతి మృతదేహం

### బెంగళూరులో దారుణ ఘటన

కర్ణాటక: బెంగళూరులో నగ్న స్థితిలో యువతి మృతదేహం లభ్యం కావడం తీవ్ర కలకలం రేపుతోంది. రక్తపు మడుగులో మృత దేహం దొరకడం స్థానికంగా ప్రకంపనలు సృష్టిస్తోంది. తాళం వేసిన ఇంట్లో ఈ ఘటన జరగడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. యువతి ఆత్మహత్య చేసుకుందా, లేక ఎవరైనా హత్య చేసి ఆత్మహత్యగా చిత్రీకరించారా? అనే విషయాలు ఆసక్తి రేకెత్తిస్తున్నాయి. కేసు నమోదు చేసిన బెంగళూరు పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. జార్ఖండ్ రాష్ట్రం ధన్‌బాద్ జిల్లాకు చెందిన పూజా దత్తా(34) బెంగళూరులో ఓ ప్రైవేటు సంస్థలో పనిచేస్తోంది. స్థానికంగా ఫ్లాట్‌ను అద్దెకు తీసుకుని ఒంటరిగా నివసిస్తోంది. కొన్ని రోజులుగా యువతి తన ఇంటి నుంచి బయటకు రాలేదు. మరోవైపు విపరీతంగా దుర్వాసన వస్తోంది. దీంతో అపార్ట్‌మెంట్ వాసులంతా అయోమయానికి గురయ్యారు. దుర్వాసన ఎక్కడ నుంచి వస్తుందా? అని బిల్డింగ్ యజమానితో పాటు వారంతా పరిశీలించారు. అనంతరం పూజా దత్తా గది నుంచే వస్తున్నట్లు గుర్తించారు. తలుపులు తీయాల్సిందిగా యువతిని ఎన్నిసార్లు కోరినా ఫలితం లేకుండా పోయింది. పోలీసులకు సమాచారం అందించగా.. హుటాహుటిన అక్కడికి చేరుకున్నారు. గది తలుపులు పగలకొట్టగా రక్తపు మడుగులో పూజా దత్తా మృతదేహం కనిపించింది. దీంతో ఇంటి యజమాని సహా అపార్ట్‌మెంట్ వాసులంతా షాక్‌కు గురయ్యారు. అప్పటికే ఆమె మృతిచెంది దాదాపు రెండు, మూడురోజులు అవుతోందని పోలీసులు తెలిపారు. ఆ సమయంలో గది మొత్తం చెల్లాచెదురుగా పడివున్న చిరిగిన కాగితాలను గుర్తించారు. అయితే అక్కడ ఎలాంటి సూసైడ్ నోట్ లభించలేదన్నారు. యువతి ఆత్మహత్య చేసుకుని ఉంటుందని పోలీసులు అనుమానం వ్యక్తం చేశారు. ఘటనపై అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. హత్య కోణంలోనూ విచారణ చేయనున్నట్లు పేర్కొన్నారు. కాగా, యువతి ఆత్మహత్య ఘటన బెంగళూరులో తీవ్ర కలకలం రేపుతోంది. నగ్నంగా మృతదేహం లభించడంపై తీవ్ర చర్చ జరుగుతోంది.


## అక్క అస్థిపంజరంతో బ్యాంకుకు..

### సోదరి ఖాతాలో డబ్బు రాబట్టుకునేందుకు



ఒడిశా: కియోంఝర్ జిల్లాలో ఒక అసాధారణ ఘటన చోటు చేసుకుంది. ఒక వ్యక్తి, తన సోదరి ఖాతాలోని రూ.19,300ను రాబట్టుకునేందుకు, ఆమె అస్థిపంజరాన్ని భుజంపై మోసుకుంటూ మండుటెండలో మూడు కిలోమీటర్లు బ్యాంకుకు నడిచాడు. అందుకోసం సమాధిని తవ్వి అస్థిపంజరాన్ని బయటకు తీశాడు. ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది. కియోంఝర్‌లోని దియానాలి గ్రామానికి చెందిన జితు ముండా అనే వ్యక్తి సోదరి కాక్రాకు మల్లిపాసిలోని ఒడిశా గ్రామీణ బ్యాంకులో ఖాతా ఉండేది. కాక్రా రెండు నెలల క్రితం మరణించింది. ఆమె భర్త, ఏకైక సంతానం అంతకు ముందే మరణించారు. దీంతో కాక్రాకు కుటుంబ సభ్యుడిగా జితు మాత్రమే ఉన్నాడు. దీంతో తన సోదరి ఖాతాలో మిగిలిన రూ.19,300 విత్‌డ్రా చేసుకోవడానికి జితు బ్యాంకును సంప్రదించాడు. అయితే డబ్బు తీసుకోవాలంటే ఖాతాదారుడు తప్పనిసరిగా హాజరుకావాలని, లేదా మరణ ధ్రువీకరణ పత్రం గానీ, వారసత్వ పత్రాలు గానీ సమర్పించాలని చెప్పి డబ్బులు ఇచ్చేందుకు బ్యాంకు మేనేజర్ నిరాకరించారు. చదువు లేని గిరిజనుడైన జితు వద్ద అలాంటి పత్రాలు లేవు. దీంతో సోమవారం నాడు శ్మశానవాటికకు వెళ్లిన జితు తన సోదరి అవశేషాలను బయటకు తీశాడు. అస్థిపంజరాన్ని గుడ్డలో చుట్టి బ్యాంకుకు తీసుకెళ్లాడు. జితు చేతిలోని అస్థిపంజరాన్ని చూసిన బ్యాంకు అధికారులు అవాక్కయ్యారు. వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని అందరినీ శాంతపరిచారు. డబ్బు జితుకు చేరేలా చర్యలు తీసుకుంటామని పోలీసులు నచ్చ చెప్పారు.

# ఇరాన్ పోర్టుల్లో నౌకల క్యూ



## - అమెరికా దిగ్బంధనం ఎఫెక్ట్

హర్మూజ్ జలసంధిపై అమెరికా దిగ్బంధనం కొనసాగుతుండడంతో ఇరాన్ తీవ్ర సమస్యలు ఎదుర్కొంటోంది. దీనివల్ల పర్షియన్ గల్ఫ్‌కు వెలుపల, ఇరాన్‌లోని చాబహార్ ఓడరేవు వద్ద చమురుతో నిండిన ట్యాంకర్లు భారీగా నిలిచిపోయాయి. గతవారం రోజులుగా గల్ఫ్ ఆఫ్ ఒమన్‌లోని ఈ ఓడరేవు సమీప జలాల్లో సుమారు ఆరునుంచి ఎనిమిది సూపర్ ట్యాంకర్లు నిలిచిపోయినట్టు అంతర్జాతీయ సముద్ర నిఘా సంస్థ వెల్లడించింది. వివిధ దేశాలకు చెందిన పలు చిన్న ట్యాంకర్లు కూడా అక్కడే నిలిచిఉన్నట్టు తెలిపింది. కాగా ఈ దిగ్బంధనం కారణంగా ఇప్పటికే రెండు భారీ నౌకలను వెనక్కి పంపినట్టు అమెరికా నౌకాదళాలు వెల్లడించాయి. చాబహార్ వద్ద భారీగా ట్యాంకర్లు నిలిచిఉండడంతో.. ఇరాన్ నౌకల్లోకి చమురును వాటిలోకి మారుస్తున్నట్టు తెలుస్తోంది. ఇందుకోసం పాత నౌకలను తిరిగి సేవలోకి తీసుకువస్తున్నట్టు షిప్- ట్రాకింగ్ డేటా వెల్లడించింది. అయితే ముడి చమురును నింపుకోవడానికి ఇంకా ఎన్ని ఖాళీ ట్యాంకర్లు అందుబాటులో ఉన్నాయనే దానిపై స్పష్టత లేదు. 2 మిలియన్ బ్యారెళ్ల వరకు ముడి చమురును నిల్వ చేయగల సామర్థ్యం ఉన్న 30ఏళ్లనాటి ఒక వీఎల్‌సీసీకు చెందిన 'నాషా' నౌక గతవారం పర్షియన్ గల్ఫ్‌నుంచి సంకేతాలు పంపడం ప్రారంభించిందని షిప్-ట్రాకింగ్ డేటా వెల్లడించింది. ప్రస్తుతం అది ఖర్గ్ ద్వీపం వైపు వెళ్తోంది. మూడేళ్ల క్రితం ఆ నౌక చివరిసారిగా సరకును పంపిణీ చేసింది. అమెరికా దిగ్బంధనం వల్ల ఇప్పటికే హర్మూజ్ జలసంధి మీదుగా చమురు రవాణా పూర్తిగా నిలిచిపోయింది. దీంతో సుమారు 155 మిలియన్ బ్యారెళ్ల ఇరాన్ ముడి చమురు నిల్వలు సముద్రంలో ఉన్నాయి. ప్రస్తుతం వీటి పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. చమురును నిల్వ చేసే సామర్థ్యం అయిపోతున్నందున టెహ్రాన్ త్వరలోనే ఉత్పత్తిని నిలిపివేసే అవకాశం ఉంది. మరోవైపు హిందూ మహాసముద్రంలో ట్యాంకర్లను తనిఖీ చేయడం, ఇరాన్ చమురు కొనుగోలుదారుగా పేర్కొంటూ చైనాకు చెందిన రిఫైనరీపై ఆంక్షలు విధించడంవంటి చర్యలతో అగ్రరాజ్యం టెహ్రాన్‌పై ఒత్తిడి పెంచుతోంది.

# ఇరాన్ పనైపోయింది!

## - హర్మూజ్ తెరవడానికి సిద్ధంగా ఉంది: ట్రంప్

హర్మూజ్ జలసంధి అంశంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక ప్రకటన చేశారు. ఇరాన్ పతనమైందని, హర్మూజ్ జలసంధిని తెరిచేందుకు సిద్ధంగా ఉందని ట్రంప్ ప్రకటించారు. ఈ విషయాన్ని తమకు ఇరాన్ తెలిపినట్టు ట్రంప్ అన్నారు. పతనం అంచున ఉన్నందున తాము హర్మూజ్ జలసంధిని వెంటనే తెరుస్తామని ఇరాన్ కోరిందని ట్రంప్ వెల్లడించారు. అయితే, ఈ అంశంపై ఇరాన్‌నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. కానీ, హర్మూజ్‌ను తెరిచేందుకు ఇరాన్ ఇటీవల అమెరికాకు షరతు విధించిన సంగతి తెలిసిందే. హర్మూజ్ జలసంధిని అమెరికా దిగ్బంధనం నుంచి తొలగిస్తేనే తాము జలసంధిని తెరుస్తామని ప్రకటించింది. ఈ జలసంధిపై ఇరాన్ దశాబ్దాలుగా ఆధిపత్యం చెలాయిస్తోంది. ఈ చిన్న జలసంధి ప్రపంచ సముద్ర రవాణా మార్గానికి కీలకం.ముఖ్యంగా చమురు సరఫరాకు కీలకంగా మారింది. పాశ్చాత్య దేశాలు ఇరాన్ చమురుపై ఆంక్షలు విధించడంతో ఆయా దేశాల సరుకుల రవాణాపై ఇరాన్ నిషేధం విధిస్తూ, హర్మూజ్‌ను చెక్ పాయింట్‌గా వాడుకుంటోంది. అయితే, ఈ ప్రాంతాన్ని, ప్రపంచ వ్యాపారాన్ని అడ్డుకోవడం తమ ఉద్దేశం కాదనేది ఇరాన్ మాట. కానీ, హర్మూజ్‌ను తమ అధీనంలో



ఉంచుకోవడం హక్కని చెబుతోంది.మరోవైపు ఇరాన్‌కు నాయకత్వ లేమి సమస్య ఉందని ట్రంప్ భావిస్తున్నారు. చర్చల్లో ఈ అంశం ప్రతికూలంగా మారిందన్నారు. మరోవైపు ఇరాన్ యుద్ధానికి ముగింపు పలికే అంశంలో ఇరాన్ ప్రతిపాదన్ని ట్రంప్ తోసిపుచ్చే అవకాశం ఉందని నిపుణులు అంటున్నారు. ఈ నేపథ్యంలో ఇరాన్‌తో చర్చల అంశంలో ఇంకా ఎలాంటి ముందడుగు పడటంలేదు.

# కిమ్ సేన.. వీరమరణాలు!

## శత్రువుకు చిక్కకూడదని ఆత్మహత్యలకు పాల్పడుతున్నారట



ఉత్తరకొరియాలో కిమ్ జోంగ్ ఉన్ నియంతృత్వ పాలన గురించి ఎప్పటికప్పుడు కొత్త విషయాలు వెలుగులోకి వస్తుంటాయి. రష్యా తరపున ఉక్రెయిన్‌తో పోరాడుతోన్న కిమ్ సైనికులు శత్రువుకు చిక్కకుండా ఆత్మహత్యలకు పాల్పడుతున్నారట. వారు తమను తాము పేల్చుకుంటున్నారని స్వయంగా అధ్యక్షుడే ధ్రువీకరించారు. అంతర్జాతీయ మీడియా కథనాల ప్రకారం.. ఉక్రెయిన్ యుద్ధంలో ప్రాణాలు కోల్పోయిన సైనికుల స్మారకార్థం రాజధాని నగరం ప్యొంగ్యాంగ్‌లో మెమోరియల్‌ను ఏర్పాటు చేశారు. ఆ సందర్భంగా కిమ్ మాట్లాడుతూ.. సైనికులు తమనుతాము పేల్చుకుంటున్నారని పేర్కొన్నారు. "వారు వీరోచిత మరణం పొందారు" అని కొనియాడారు. ఉక్రెయిన్‌తో యుద్ధం చేస్తోన్న రష్యా రెండేళ్ల క్రితం ఉత్తరకొరియాతో వ్యూహాత్మక ఒప్పందం కుదుర్చుకుంది. ఈ ఒప్పందం ప్రకారం.. ఇరు దేశాల్లో ఏ ఒక్క దేశంపై ఇతర దేశాలు దాడి చేసినా, రెండవ దేశం వెంటనే సైనిక సహాయం అందిస్తుంది. దానిలో భాగంగా రష్యాకు కిమ్ ప్రభుత్వం 10వేల మంది సైనికులను పంపిందని దక్షిణ కొరియా, పాశ్చాత్య దేశాల నిఘా సంస్థలు అంచనా వేస్తున్నాయి. యుద్ధంలో ఉ.కొరియా సైనికులు భారీ సంఖ్యలోనే ప్రాణాలు కోల్పోయినట్టు సమాచారం. అలాగే శత్రువుకు చిక్కకుండా వారు ఆత్మహత్యకు పాల్పడుతున్నారని కథనాలు వెలువడిన నేపథ్యంలో కిమ్ స్పందన వచ్చింది. ఇదిలా ఉంటే.. ఈ సైనికుల మరణాలపై దేశంలో ఎలాంటి వ్యతిరేకత రాకుండా కిమ్ చూసుకుంటున్నట్టు కూడా కనిపిస్తోంది. గతేడాది ప్యొంగాంగ్‌లో జరిగిన కార్యక్రమంలో యుద్ధంలో ప్రాణాలు కోల్పోయిన కొందరు ఉత్తర కొరియా సైనికుల చిత్రాలను ప్రదర్శించారు. కిమ్ జోంగ్ ఉన్ వారి మృతదేహాలపై చేతులు ఉంచి బాధాతప్త హృదయంతో నివాళులర్పించారు. అలాగే సైనికుల రక్తంతో రాసిన నోట్‌బుక్ ఫొటోలను అక్కడి మీడియాలో ప్రసారం చేశారు. తమ సైనికులు రష్యా యుద్ధంలో పాల్గొనట్లేదని అప్పటివరకు ఉ.కొరియా బుకాయించింది. కానీ కిమ్ ఉద్వేగానికి గురైన దృశ్యాలు ప్రసారం కావడంతో యుద్ధంలో ఆ దేశ సేనలు పోరాడుతున్నట్టు వెల్లడైంది.

# ఒపెక్ నుంచి అవుట్

## సంచలన నిర్ణయం ప్రకటించిన యూఏఈ




యునైటెడ్ అరబిక్ ఎమిరేట్స్ సంచలన నిర్ణయం తీసుకుంది. ఒపెక్, ఒపెక్ ప్లస్ దేశాల కూటమి నుంచి తప్పుకుంటున్నట్టు ప్రకటించింది. మే 1నుంచే నిర్ణయం అమల్లోకి వస్తుందని తెలిపింది. అయితే చమురు ఎగుమతి దేశాల కూటమికి, దానికి నాయకత్వం వహిస్తున్న సౌదీ అరేబియాకు యూఏఈ నిర్ణయం పెద్ద దెబ్బగా విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. కాగా ఆర్గనైజేషన్ ఆఫ్ ది పెట్రోలియం ఎక్స్‌పోర్టింగ్ కంట్రీస్‌లో చాలా ఏళ్లుగా యూఏఈ సభ్యదేశంగా ఉంది. ఒపెక్ ఏర్పాటైన ఏడేళ్ల తర్వాత 1967లో యూఏఈ ఇందులో చేరింది. సౌదీ అరేబియా, ఇరాక్ తర్వాత మూడో అతిపెద్ద చమురు ఎగుమతిదారుగా ఉంది. ఒపెక్ నిర్ణయాల్లో కీలకంగా వ్యవహరిస్తూ వస్తున్నది. సుదీర్ఘకాలం పాటు సభ్యదేశంగా కొనసాగిన యూఏఈ అనూహ్యంగా ఈ నిర్ణయం తీసుకుంది. అయితే కూటమి నుంచి బయటకు రావడానికి గల కారణాలను మాత్రం వెల్లడించలేదు. అయితే తమ దేశ ప్రయోజనాల దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలిపింది. ఇదిలావుంటే భౌగోళిక ఉద్రిక్తతల నేపథ్యంలో ఉత్పత్తి పెంపు విషయంలో తలెత్తిన అంతర్గత విభేదాల కారణంగానే యూఏఈ ఈ నిర్ణయం తీసుకున్నదని తెలుస్తోంది. ఇరాన్ దాడుల విషయంలో సౌదీ అరేబియా, ప్రాంతీయ మిత్ర దేశాలు సరైన విధంగా స్పందించక పోవడంపై యూఏఈ ఇప్పటికే అసంతృప్తితో ఉంది.

# యుద్ధంలో ఇరుక్కున్న అమెరికా

## ముందుకెళ్తే చైనా.. వెనక్కొస్తే ఇరాన్..



ఇరాన్‌తో యుద్ధంవల్ల అమెరికాకు ఊహించిన దానికంటే ఎక్కువ నష్టమే వాటిల్లుతోంది. ఇప్పటికే అగ్రరాజ్య క్షిపణి నిల్వలు భారీగా కరిగిపోతున్నాయి. మరోవైపు, ఇతర ప్రాంతాల్లో మోహరించిన సైన్యాన్ని పశ్చిమాసియాకు తరలిస్తుండటంతో అమెరికాకు కొత్త ముప్పులు పొంచిఉన్నట్టు తెలుస్తోంది. ముఖ్యంగా తైవాన్ ఆక్రమణపై చైనా కన్నేసిన వేళ.. ఇండో-పసిఫిక్ ప్రాంతంలోని అమెరికా సైనిక సామర్థ్యాలను పశ్చిమాసియాలో వృథా చేయడం ఆందోళన కలిగిస్తోంది. ఈ విషయాన్ని అమెరికా ఇండో-పసిఫిక్ కమాండర్ అడ్మిరల్ శామ్యూల్ జె పాపారో వెల్లడించారు. ఇటీవల యూఎస్ కాంగ్రెషనల్ ఆర్మ్డ్ సర్వీసెస్ కమిటీ విచారణకు హాజరైన శామ్యూల్.. పశ్చిమాసియాలో ఉద్రిక్తతల గురించి మాట్లాడారు. పసిఫిక్ మహాసముద్రంలో చైనానుంచి పొంచిఉన్న ముప్పు గురించి ఆందోళన వ్యక్తంచేశారు. భవిష్యత్తులో చైనాతో యుద్ధం ఎదురైతే.. క్షిపణుల అవసరం ఎక్కువగా ఉంటుందని శామ్యూల్ తెలిపారు. కానీ, ఇప్పుడు ఇరాన్‌తో యుద్ధం కారణంగా క్షిపణి నిల్వలు వేగంగా కరిగిపోతున్నాయన్నారు. చైనావద్ద పెద్ద సంఖ్యలో క్షిపణి నిల్వలున్నాయి. తైవాన్ విషయంలో అగ్రరాజ్యంతో ఉద్రిక్తతలు రాజుకుంటే.. ఆసియా-పసిఫిక్ ప్రాంతంలోని అమెరికా, దాని మిత్ర దేశాల స్థావరాలను బీజింగ్ లక్ష్యంగా చేసుకునే అవకాశం ఉన్న విషయాన్ని అగ్రరాజ్య కమాండర్ గుర్తుచేశారు. ఇక, ఇదే విచారణలో డెమోక్రటిక్ సెనెటర్ రిచర్డ్ బ్లూమెంథల్ మాట్లాడుతూ.. "ఇరాన్‌తో యుద్ధం మన సైనిక సామర్థ్యాలపై తీవ్ర ప్రతికూల ప్రభావం చూపించే అవకాశం ఉన్నట్టు కన్పిస్తోంది. ఇప్పటికే జపాన్‌లోని యూఎస్ మెరైన్ కోర్ యూనిట్‌ను పశ్చిమాసియాకు తరలించారు. అమెరికా యుద్ధ విమానవాహక నౌక అబ్రహం లింకన్ కూడా పశ్చిమాసియాలోనే విధులు నిర్వర్తిస్తోంది. ఇవన్నీ ఇండో-పసిఫిక్ ప్రాంతంలో అమెరికాకు ఆందోళన కలిగించే అంశాలే" అని పేర్కొన్నారు.

**రోజుకు బిలియన్ డాలర్లు..**

ఇరాన్‌తో యుద్ధానికి అమెరికా సైనిక వ్యయం నానాటికీ పెరుగుతోంది. టెహ్రాన్‌ను ఎదుర్కొనేందుకు అగ్రరాజ్యం రోజుకు బిలియన్ డాలర్ల మేర వెచ్చిస్తోన్నట్టు అంచనాలు వెలువడుతున్నాయి. దీనిపై స్వదేశంలోనూ పెద్దఎత్తున వ్యతిరేకత ఎదురవుతోంది. పశ్చిమాసియాలో యుద్ధంనుంచి అమెరికా ఉన్నట్టుండి వెనక్కి తగ్గే అవకాశం కన్పించట్లేదు. దీంతో తాను సృష్టించిన యుద్ధంలో.. తానే ఇరుక్కొన్నట్లయ్యింది అగ్రరాజ్యం పరిస్థితి..!




# తొమ్మిది వేల పరుగుల మైలురాయి

**- ఐపీఎల్ చరిత్రలోనే ఏకైక ఆటగాడిగా కోహ్లీ**

ఐపీఎల్ 2026లో భాగంగా సోమవారం ఢిల్లీ క్యాపిటల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఘన విజయం సాధించింది. ఇదే మ్యాచ్‌లో ఆర్సీబీ స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ చరిత్ర సృష్టించాడు. ఐపీఎల్ చరిత్రలోనే 9 వేల పరుగుల మైలు రాయి అందుకున్న మొట్టమొదటి ఆటగాడిగా నిలిచాడు. కోహ్లీకి దరిదాపుల్లో మరే ఆటగాడు కూడా లేకపోవడం గమనా ర్హం. తన హోమ్ గ్రౌండ్‌లో కోహ్లీ ఈ అద్వితీయమైన ఘనతను అందుకోవ డం ప్రత్యేకం.

ఢిల్లీ క్యాపిటల్స్‌తో మ్యాచ్‌కు ముందు ఈ మైలు రాయికి 11 పరుగుల దూరంలో నిలిచిన కోహ్లీ.. అక్షర్ పటేల్ బౌలింగ్‌లో సింగిల్ తీసి ఈ ఘనతను అందుకున్నాడు. 9 వేల మైలురాయిని సాధించేం దుకు కోహ్లీ 6732 బాల్స్ ఆడాడు. కోహ్లీ ఈ 9వేల పరుగులను ఆర్సీబీ ఫ్రాంచైజీ తరఫునే కోహ్లీ చేయడం విశేషం. ఇప్పటికే ఐపీఎల్‌లో అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా కోహ్లీ టాప్‌లో ఉన్నాడు. అతని తర్వాత రోహిత్ శర్మ 7183 పరుగులతో రెండో స్థానంలో ఉండగా.. శిఖర్ ధావన్(6769), డేవిడ్ వార్నర్(6565), కేఎల్ రాహుల్(5580) తర్వాతి స్థానాల్లో కొనసాగుతున్నారు. ఇక మ్యాచ్ విషయానికి వస్తే.. ఆర్సీబీ 9 వికెట్ల తేడాతో ఢిల్లీ క్యాపిటల్స్‌ను చిత్తు చేసింది. 81 బంతులు మిగిలి ఉండగానే లక్ష్యాన్ని ఛేదించిన ఆర్సీబీ.. ఐపీఎల్ చరిత్రలోనే రెండో అతిపెద్ద విజయాన్ని సొంతం చేసుకుంది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన ఢిల్లీ క్యాపిటల్స్ 16.3 ఓవర్లలో 75 పరుగులకు ఆలౌటైంది. అనంతరం ఆర్సీబీ 6.3 ఓవర్లలో వికెట్ నష్టానికి 77 పరుగులు చేసి సునాయస విజయాన్నందుకుంది. విరాట్ కోహ్లీ(23), దేవదత్ పడిక్కల్(34) అజేయంగా నిలిచారు.

# జనన రికార్డుల్లో వ్యత్యాసాలు

## అండర్ 17 మహిళా రెజ్లర్‌పై వేటు




భారత రెజ్లింగ్ సమాఖ్య ఓ సంచలన నిర్ణయం తీసుకుంది. మహారాష్ట్రలో జరుగుతున్న జాతీయ ఛాంపియన్‌షిప్ పోటీల నుంచి ఓ మహిళా రెజ్లర్‌ను తొలగించింది. ఆమె తండ్రి వేర్వేరు రాష్ట్రాలకు చెందిన రెండు జనన ధ్రువీకరణ పత్రాలను సమర్పించడంతో.. అండర్ 17 రెజ్లర్‌ను పోటీలో పాల్గొనకుండా అడ్డుకుంది. మధ్యప్రదేశ్ తరఫున మహిళల 57 కేజీల విభాగంలో పాల్గొంటున్న సదరు మహిళా రెజ్లర్ జనన వ్యత్యాసాలను గుర్తించడంతో ఈ చర్యలు తీసుకున్నట్లు తెలుస్తోంది. అండర్ 17కు ప్రాతినిధ్యం వహించాల్సిన మహిళా రెజ్లర్ మొదట మధ్యప్రదేశ్‌లోని అధికారులు జారీ చేసిన ఒక జనన ధ్రువీకరణ పత్రాన్ని సమర్పించారు. అందులో ఆమె పుట్టిన తేదీ ఆగస్టు 26, 2010గా ఉండగా, సర్టిఫికేట్ జారీ చేసిన తేదీ నవంబర్ 16, 2021గా ఉంది. పుట్టిన పదేళ్ల తర్వాత సర్టిఫికెట్ తీసుకున్నట్లు ఉండటంతో అధికారులు ఆమెను పోటీల్లోకి అనుమతించకుండా పరిశీలనలో ఉంచారు. ఈ విషయంపై రెజ్లర్ తండ్రిని ప్రశ్నించ గా.. ఆయన రాజస్థాన్‌కు చెందిన మరో జనన ధ్రువీకరణ పత్రా న్ని సమర్పించారు. అందులోనూ పుట్టిన తేదీ ఆగస్టు 26, 2010 అని ఉండగా.. సర్టిఫికెట్ కోసం రిజిస్టర్ చేసుకున్న తేదీ సెప్టెంబర్ 1, 2010గా చూపించింది. ఆ ధ్రువపత్రాన్ని ఏప్రిల్ 2025లో జారీ చేసినట్లు ఉంది. రెండు సర్టిఫికెట్లలో తేడాలు ఉండటంతో ఆమె కుటుంబసభ్యులను అధికారులు ప్రశ్నించారు. వారు పుట్టిన తేదీలో ఎటువంటి లోపాలు లేవని వాదించారు. తమ కుటుంబం వేరే చోటుకు మారిన తర్వాత.. ఆ రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహిం చేందుకు వీలుగా మధ్యప్రదేశ్ నుంచి కొత్త సర్టిఫికెట్ తీసుకున్నట్లు తెలిపారు. అసలు రికార్డులను తనిఖీ చేయకుండా మరో రాష్ట్రం రెండో సర్టిఫికెట్‌ను ఎలా జారీ చేస్తుందని ప్రశ్నిస్తూ.. సదరు మహిళా రెజ్లర్ పోటీల్లో పాల్గొనడానికి రెజ్లింగ్ సమాఖ్య అనుమతించలేదు.

# నా రీ ఎంట్రీని అడ్డుకుంటున్నారు

**- రెజ్లింగ్ ఫెడరేషన్‌పై ఫొగాట్ ఆరోపణలు**



*భారత స్టార్ రెజ్లర్ వినేశ్ ఫొగాట్ మళ్లీ వార్తల్లో నిలిచింది. పారిస్ ఒలింపిక్స్ తర్వాత రిటైర్‌మెంట్ ప్రకటించిన వినేశ్.. గత డిసెంబర్‌లో తన నిర్ణయాన్ని మార్చుకున్న సంగతి తెలిసిందే. 2028 ఒలింపిక్స్‌లో గెలవడమే తన లక్ష్యమని తెలిపింది. అయితే రెజ్లింగ్‌లో తన పునరాగమనాన్ని ఉద్దేశపూర్వకంగా అడ్డుకుంటు న్నారని రెజ్లింగ్ ఫెడరేషన్‌పై వినేశ్ తీవ్ర ఆరోపణలు చేసింది. ఆసియా, ప్రపంచ ఛాంపియన్‌షిప్ ట్రయల్స్ గడువు సమీపిస్తోన్న నేపథ్యంలో ఆమె జాతీయ మీడియాతో మాట్లాడింది.*

*'నేషనల్ ఓపెన్ ర్యాంకింగ్ టోర్నమెంట్‌తో రీఎంట్రీ ఇవ్వాలని ఆశిస్తున్నాను. రిజిస్ట్రేషన్ తుది గడువు ఏప్రిల్ 30 వరకు ఉంది. కానీ రిజిస్టర్ చేసు కోవాలని ప్రయత్నిస్తుంటే.. గడువు ముగిసిందని చూపిస్తోంది. దీనిపై రెజ్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియాలోని పాలనా యంత్రాంగాన్ని సంప్రదించేందుకు ప్రయత్నించాను. కానీ వారు నా కాల్స్, మెసేజ్‌లకు స్పందించడం లేదు. ఫెడరేషన్ కప్‌లోనూ పాల్గొందామనుకున్నాను. కానీ అక్కడ చివరి నిమిషంలో ఎంపిక ప్రమాణాలు మార్చారు. దాంతో నేను ఆడలేకపోయాను. నన్ను ఉద్దేశపూర్వకంగా అడ్డుకోవాలని చూస్తున్నారని అనిపిస్తోంది. ఆసియా గేమ్స్, ప్రపంచ ఛాంపియన్ షిప్ సెలక్షన్ ట్రయల్స్ పోటీలో ఉండాలంటే ఈ టోర్నమెంట్ ఎంతో కీలకం' అని వినేశ్ ఆరోపించింది.*

### మేం ఎవరినీ అడ్డుకోం: రెజ్లింగ్ ఫెడరేషన్

*వినేశ్ ఫొగాట్ ఆరోపణలను రెజ్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా చీఫ్ సంజయ్ సింగ్ ఖండించారు. 'చాలా మంది రెజ్లర్లకు రిజిస్ట్రేషన్ విషయంలో సమస్యలు తలెత్తాయి. వారు మా సిబ్బందిని ప్రశ్నించి సమస్యను పరిష్కరించుకున్నారు. రెజ్లింగ్‌లో పోటీ పడకుండా మేం ఎవరినీ అడ్డుకోం. టోర్నమెంట్ అందరికీ అందుబాటులో ఉంటుంది' అని పేర్కొన్నారు.*

# బీడబ్ల్యూసీ కౌన్సిల్లో పీవీ సింధుకు కీలక పదవి



ప్రముఖ భారత బ్యాడ్మింటన్, ఒలింపిక్ పతక విజేత పీవీ సింధు అరుదైన ఘనత సాధించారు. ఇప్పటికే బ్యాడ్మింటన్ వరల్డ్ ఫెడరేషన్ (బీడబ్ల్యూఎఫ్) అథ్లెట్స్ కమిషన్ చైర్‌పర్సన్‌గా ఎన్నికైన ఆమె ఇప్పుడు బీడబ్ల్యూఎఫ్ కౌన్సిల్‌లో సభ్యురాలిగా ఎన్నికయ్యారు. దీంతో సింధు బ్యాడ్మింటన్ కోర్టులో చురుకైన క్రీడాకారిణిగా ఉంటూనే.. ప్రపంచస్థాయి నిర్ణయాధికార కమిటీ లో ఓటుహక్కు కలిగిన సభ్యురాలిగా ఎంపికవడం విశేషం. ఇటీవలే డెన్మార్క్‌లోని హార్సెన్స్‌లో జరిగిన వార్షిక సర్వసభ్య సమావేశంలో మొదటిసారి కౌన్సిల్ సభ్యురాలిగా హాజరయ్యారు. ప్రపంచ బ్యాడ్మింటన్ అత్యున్నత నిర్ణయాధికార సంస్థలో సింధు చేరడం వల్ల క్రీడాకారుల సమస్యలకు ప్రాధాన్యం లభించనుంది. ముఖ్యంగా ప్రపంచ ఛాంపియన్‌షిప్‌ల్లో ప్రైజ్‌మనీ కేటాయిం చడం, అగ్రశ్రేణి ఆటగాళ్లపై ఉన్న టోర్నమెంట్ల ఒత్తిడిని తగ్గించ డం వంటి సంస్కరణల కోసం ఆమె కృషి చేసే అవకాశం ఉంది. నిరంతర టోర్నమెంట్ల వల్ల ఆటగాళ్లు గాయాలబారిన పడుతు న్న తరుణంలో సింధు ప్రాతినిధ్యం క్రీడాకారుల ప్రయోజనా లను కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తారు.

ఈ బాధ్యతపై సింధు స్పందిస్తూ బీడబ్ల్యూఎఫ్ కౌన్సిల్ సభ్యురాలిగా బాధ్యతలు స్వీకరించడం గౌరవంగా భావిస్తున్నా నని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న క్రీడాకారుల గళాన్ని బీడబ్ల్యూఎఫ్‌లో వినిపిస్తానని, బ్యాడ్మింటన్ తనకు ఎంతో ఇచ్చిందని వెల్లడించారు. ఈ క్రీడకు తన వంతు సహకారం అందించే అవకాశం వచ్చినందుకు సంతోషంగా ఉందని సింధు తెలిపారు. బ్యాడ్మింటన్ భవిష్యత్తును మరింత మెరుగుపరచడంలో సింధు అనుభవం ఎంతగానో ఉపయోగపడుతుందని బోర్డు సభ్యులు విశ్వసిస్తున్నారు.

# థామస్‌కప్ క్వార్టర్‌ఫైనల్లో భారత్



హార్సెన్స్ (డెన్మార్క్): భారత జట్టు థామస్ కప్ ఫైనల్స్ క్వార్ట ర్స్‌లో ప్రవేశించింది. సోమవారం జరిగిన గ్రూప్-ఎ పోరులో పుర షుల జట్టు 5-0తో ఆస్ట్రేలియాను చిత్తు చేసింది. మరో పోరులో చైనా 4-1తో కెనడాపై నెగ్గింది. 2022 చాంపియన్స్ భారత్ గ్రూప్ తొలి పోరులో 4-1తో కెనడాపై గెలుపొందిన సంగతి తెలిసిందే. బుధవారం జరిగే గ్రూప్ ఆఖరి పోరులో భారత్-చైనా తలపడతాయి. ఆ మ్యాచ్ ద్వారా గ్రూప్-ఎ టాపర్ ఎవరో తేలు తుంది. ఇక..ఆస్ట్రేలియాతో పోరులో లక్ష్యసేన్ 21-14, 21-16తో ఇఫ్రెయిమ్ స్టీఫెన్ సామ్‌పై తొలి సింగిల్స్‌లో నెగ్గి భారత్‌కు శుభారంభం ఇచ్చాడు. ఆపై ఆయుష్ షెట్టి 21-8, 21-6తో శ్రేయ్ ధాండ్‌పై, సాత్విక్/చిరాగ్ 21-14, 21-16తో రిజ్కీ/జాక్‌పై విజయం సాధించడంతో 3-0తో పోరు భారత్ సొంతమైంది. అనంతరం హెచ్ఎస్ ప్రణయ్ 21-11, 21-17తో రిషి హోండాపై, రెండో డబుల్స్‌లో హరిహరన్/అర్జున్ 21-12, 21-10తో ఆండిక/ ఇఫ్రెయిమ్‌పై గెలవడంతో భారత్ విజయం సంపూర్ణమైంది.

# ఐపీఎల్‌పై డేవిడ్ వార్నర్ సంచలన వ్యాఖ్యలు



ఆస్ట్రేలియా దిగ్గజ క్రికెటర్ డేవిడ్ వార్నర్ గురించి ప్రత్యేకం గా పరిచయం అక్కర్లేదు. అతడికి సన్‌రైజర్స్ హైదరాబాద్ అభిమానుల మనసులో ప్రత్యేక స్థానం ఉంటుంది. వార్నర్ సైతం ఆరెంజ్ ఆర్మీని అంతే ప్రేమించాడు. కెప్టెన్‌గా 2016లో సన్‌రైజర్స్‌కు ట్రోఫీ అందించిన వార్నర్.. 2024లో చివరగా ఐపీఎల్ మ్యాచ్ ఆడాడు. ప్రస్తుతం పాకిస్థాన్ సూపర్ లీగ్‌లో వార్నర్ కీలక పాత్ర పోషిస్తున్నాడు. పీఎస్ఎల్ 2026లో వార్నర్ కరాచీ కింగ్స్ కెప్టెన్‌గా వ్యవహరించాడు. పీఎస్ఎల్ 2026 ఆరంభంలో కరాచీ జట్టు వరుస విజయాలు సాధించినా.. ఆ తర్వాత పరాజయాలతో చతికిలపడింది. ఫలితంగా గ్రూప్ దశలోనే టోర్నీ నుంచి నిష్క్రమించింది. ఈ నేపథ్యంలో జట్టును ఉద్దేశించి వార్నర్ ఉద్వేగపూరిత పోస్టు పెట్టాడు. 'మనం ఎంతో కష్టపడినా ఆశించిన ఫలితం రాలేదు. అయితే, ఆట పట్ల మన అంకితభావం, నిబద్ధత ఎలా ఉందో నాకు తెలుసు. జట్టుగా మనం ఎంతో సాధించాము. కరాచీ జట్టు అభిమానులకు ధన్య వాదాలు. మంచి ఆతిథ్యం ఇచ్చిన పాకిస్థాన్ సూపర్ లీగ్ నిర్వాహకులకు ధన్యవాదాలు. మాకు భద్రత కల్పించిన పోలీసు లకూ కృతజ్ఞతలు. త్వరలోనే మళ్లీ కలుద్దాం' అని వార్నర్ పోస్ట్ చేశాడు. ఈ నేపథ్యంలో ఓ భారత నెటిజన్.. 'నువ్వు పీఎస్ఎల్ వదిలేసి ఐపీఎల్‌లోకి తిరిగి రావడం మంచిది' అని కామెంట్ చేశాడు. 'ఇప్పుడు ఆ అవసరం ఏమీ లేదు' అంటూ వార్నర్ రిప్లయ్ ఇచ్చాడు.

చైతన్య రథం
సినిమా
బుధవారం 29 ఏప్రిల్ 2026 X


# సెన్సార్ పూర్తయిన 'కర'



ధనుష్ హీరోగా దర్శకుడు విఘ్నేష్ రాజా తెరకెక్కించిన క్రైమ్ యాక్షన్ డ్రామా 'కర'. ప్రేక్షకుల్లో మంచి బజ్ క్రియేట్ చేసుకున్న సినిమాను ఏప్రిల్ 30న తమిళం, తెలుగు భాషల్లో ప్రపంచవ్యాప్తంగా విడుదల చేస్తున్నారు. సినిమాలో అందాల భామ మమిత బైజు హీరోయిన్‌గా నటిస్తోన్న సంగతి తెలిసిందే. అయితే, ఈ చిత్రం తెలుగు వెర్షన్ తాజాగా సెన్సార్ కార్యక్రమాలను పూర్తి చేసుకుంది. ఈ చిత్రానికి సెన్సార్ బోర్డ్ యూ/ఏ సర్టిఫికెట్ జారీ చేసింది. సినిమా ప్రేక్షకులను తప్పకుండా ఆకట్టుకునేలా ఉండబోతుందని మేకర్స్ ధీమా వ్యక్తం చేస్తున్నారు. చిత్ర రన్‌టైమ్‌ను 2 గంటల 41 నిమిషాలుగా లాక్ చేశారు. కాస్త లెంగ్త్ అయినప్పటికీ ప్రేక్షకులకు ఎక్కడా బోర్ కొట్టకుండా కథనం సాగుతుందని చిత్ర యూనిట్ చెబుతోంది. ప్రస్తుతం తెలుగులో ఈ సినిమాపై ఓ మోస్తరు అంచనాలున్నప్పటికీ, తమిళంలో మాత్రం మంచి బజ్ నెలకొంది. విడుదల తర్వాత వచ్చే మౌత్ టాక్‌పైనే సినిమా విజయం ఆధారపడి ఉంటుంది. జీవీ ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తున్న చిత్రాన్ని వేల్స్ ఫిల్మ్ ఇంటర్నేషనల్ బ్యానర్‌పై ఇషారి కె గణేష్ నిర్మించారు.

# 3 ఇడియట్స్‌పై ఇంట్రెస్టింగ్ అప్డేట్







ఇండియన్ సినిమా దగ్గర బిగ్గెస్ట్ హిట్ కొట్టిన పలు చిత్రాల్లో మిస్టర్ పర్ఫెక్షనిస్ట్ అమీర్‌ఖాన్ హీరోగా దర్శకుడు రాజ్ కుమార్ హిరానీ కాంబినేషన్‌లో వచ్చిన సెన్సేషనల్ హిట్ చిత్రం "3 ఇడియట్స్" ఒకటి. అప్పట్లో బిగ్గెస్ట్ గ్రాసర్‌గా నిలిచిన ఈ సినిమా కొన్నాళ్లపాటుగా ఇండియన్ సినిమానుంచి అదే అత్యధిక వసూళ్ల సినిమాగా కొనసాగింది. అయితే ఈ సినిమాకి సీక్వెల్ కోసం ఇంట్రెస్టింగ్ అప్డేట్‌ని అమీర్ ఖాన్ లేటెస్ట్‌గా అందించడం వైరల్‌గా మారింది. ప్రస్తుతం ఈ సినిమాకి సీక్వెల్ చేసే సన్నాహాలు జరుగుతున్నాయట. అంతే కాకుండా ఆ సినిమా టైం లైన్‌కి మరో పదేళ్ల తర్వాత సినిమా ఉండబోతుందని తాను రివీల్ చేశారు. దీనితో పాటుగా మంచి కామెడీ ఎలిమెంట్స్ ఇంకా ముగ్గురు లీడ్ హీరోలకి సెపరేట్ ట్రాక్‌లు కూడా ఉంటాయని తెలిపారు. దీనితో ఇది విన్న బాలీవుడ్ ఆడియెన్స్ ఈ సినిమాపట్ల మరింత ఎగ్జైట్ అవుతున్నారు.


## గాయపడ్డ సింహం..
# మెగా సాంగ్‌ను పట్టేసిందా?



తరుణ్ భాస్కర్ లీడ్ రోల్‌లో నటిస్తున్న లేటెస్ట్ చిత్రం 'గాయపడ్డ సింహం'. మే 1న థియేటర్లలో రిలీజ్ కానుంది. దర్శకుడు కశ్యప్ శ్రీనివాస్ డైరెక్ట్ చేసిన సినిమా.. పూర్తి కామెడీ ఎంటర్‌టైనర్‌గా ప్రేక్షకులను అలరించనుంది. ఇక ఈ సినిమాలో జేడీ చక్రవర్తి కీలక పాత్రలో నటిస్తుండటంతో సినిమాపై మంచి బజ్ క్రియేటైంది. అయితే, చిత్రంలో ఫ్యాన్స్‌కు నచ్చేలా భారీ సర్ప్రైజ్‌లను ప్లాన్ చేశారు. ముఖ్యంగా మహేష్‌బాబు, రామ్‌చరణ్, ప్రభాస్‌వంటి అగ్ర హీరోల రిఫరెన్సులు, డైలాగులు సినిమాలో సందడి చేయనున్నాయి. ఈ స్టార్ హీరోల ఇమేజ్‌ను వెండితెరపై ఎలా వాడారనేది ఇప్పుడు అందరిలోనూ ఆసక్తిని రేకెత్తిస్తోంది. మరోవైపు మెగాస్టార్ చిరంజీవి ఐకానిక్ హిట్ సాంగ్ 'గోలీమార్' రీమిక్స్ ఈ సినిమాకు స్పెషల్ అట్రాక్షన్ కానుందట. చిరుపై ఉన్న అభిమానంతో చిత్రబృందం భారీ మొత్తాన్ని ఖర్చు చేసి, ఈ పాటను రీమిక్స్ చేశారట. మరి మెగాస్టార్ సాంగ్‌తో వస్తున్న 'గాయపడ్డ సింహం' ఆ పాటను ఎలా వాడుకున్నారో తెలియాలంటే మే 1వరకు వెయిట్ చేయాల్సిందే.

# రజనీ ప్రాజెక్టులో బసిల్ జోసెఫ్?






హీరోగా తెరకెక్కనున్న 'తలైవా 173' (వర్కింగ్ టైటిల్)లో బసిల్ కీలక

'సూక్ష్మదర్శిని', 'ఫోన్‌మ్యాన్' తదితర చిత్రాలతో తెలుగు ప్రేక్షకులనూ థ్రిల్ చేసిన మలయాళ నటుడు బసిల్ జోసెఫ్. ఆయన రజనీకాంత్ పాత్ర పోషించే అవకాశాలున్నాయంటూ కోలీవుడ్‌లో ప్రచారం జరిగింది. బసిల్ ఇచ్చిన హింట్‌తో ఆ రూమర్లకు బలం చేకూరినట్లైంది. ఓ వేడుకలో పాల్గొన్న బసిల్.. తన తదుపరి చిత్రాల గురించి మాట్లాడుతూ తమిళంలో ఓ పెద్ద ప్రాజెక్టులో భాగం కాబోతున్నానని తెలిపారు. అధికారిక ప్రకటన త్వరలోనే ఉండొచ్చన్నారు. దీంతో, బసిల్ 'తలైవా 173' గురించే మాట్లాడి ఉంటారని అభిమానులు అనుకుంటున్నారు. ఈ చిత్రంలో బసిల్.. రజనీకాంత్ తనయుడిగా యాక్ట్ చేసే ఛాన్స్ ఉందని కోలీవుడ్ వర్గాల సమాచారం. రజనీకాంత్ 173వ సినిమాకి కమల్ హాసన్ నిర్మాత. ఈ చిత్రానికి 'డాన్' ఫేమ్ శిబి చక్రవర్తి దర్శకత్వం వహించనున్నారు. డైరెక్టర్‌గానూ బసిల్‌కి మంచి క్రేజ్ ఉంది. సూపర్‌హీరో మూవీ 'మిన్నల్ మురళి'తో సత్తాచాటిన ఆయన.. సూపర్‌మ్యాన్ తరహా కథతో అల్లు అర్జున్‌తో ఓ సినిమాని తెరకెక్కించేందుకు ఆసక్తి చూపిస్తున్నట్టు కొన్ని రోజుల క్రితం వార్తలొచ్చాయి. అల్లు శిరీష్ పెళ్లి వేడుకకు బసిల్ హాజరుకావడంతో సినిమా దాదాపు ఖరారైనట్టేనని సినీవర్గాలు భావించాయి. కానీ, దీనిపై అధికారికంగా ఎలాంటి అప్డేట్ లేదు. బసిల్ నటించిన తమిళ్ మూవీ 'రావడి' సినిమా విడుదలకు సిద్ధమవుతోంది.

# లుక్‌టెస్ట్ పూర్తైందట!



అగ్ర కథానాయకుడు చిరంజీవి ఫుల్ జోష్‌లో ఉన్నారు. వరుస చిత్రాలతో అలరించేందుకు సిద్ధమవుతోన్న ఆయన తాజాగా కొత్త ప్రాజెక్టుకు సంబంధించిన లుక్ టెస్టును పూర్తి చేశారు. బాబీ దర్శకత్వంలో చిరంజీవి హీరోగా రెండో సినిమా రానున్న విషయం తెలిసిందే. మెగా 158గా ఇది ప్రచారంలో ఉంది. ఈ సినిమా అప్డేట్‌ను దర్శకుడు పంచుకున్నారు. ఈ రోజు లుక్‌టెస్ట్ పూర్తయిందని.. త్వరలోనే షూటింగ్ ప్రారంభించేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. చిరు ఫొటోషూట్‌కు సంబంధించిన ఫొటోను షేర్ చేస్తూ 'హింసకు ముందు నిశ్శబ్దం' అనే క్యాప్షన్ రాశారు. దీంతో భారీ స్థాయి యాక్షన్ చిత్రంగా ఇది రానున్నట్టు తెలుస్తోంది. చిరంజీవి –బాబీ కాంబినేషన్లోలో గతంలో 'వాల్తేరు వీరయ్య' రూపొందింది. 2023లో వచ్చిన ఈ చిత్రం మంచి ఆదరణను సొంతం చేసుకోవడంతో వీరి రెండో సినిమాపై అంచనాలు నెలకొన్నాయి. ఈ ఏడాది 'మన శంకర వరప్రసాద్ గారు'తో హిట్ అందుకున్న చిరంజీవి మూడు సినిమాలతో అలరించేందుకు సిద్ధమవుతున్నారు. వశిష్ఠ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న 'విశ్వంభర' ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకుంది. ఈ సోషియో ఫాంటసీ యాక్షన్ థ్రిల్లర్‌తోపాటు శ్రీకాంత్ ఓదెల చిత్రం లైనప్‌లో ఉంది.

# దర్శకత్వంపై జాతిరత్నం కన్ను

'జాతిరత్నాలు' సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైన ఫరియా అబ్దుల్లా , చిట్టి పాత్రతో మంచి గుర్తింపు సంపాదించుకుంది. తన సహజ నటన, భావ వ్యక్తీకరణతో యువతలో ప్రత్యేక స్థానం సంపాదించిన ఆమె, ఇప్పుడు 'గాయపడ్డ సింహం' చిత్రంతో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సినిమా విడుదలకు ముందు నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఫరియా పలు ఆసక్తికర విషయాలు పంచుకుంది. చిత్రంలో తరుణ్ భాస్కర్ హీరోగా నటించగా, ఫరియా అబ్దుల్లా, మానస చౌదరి హీరోయిన్లు. తాను ఇందులో శాలిని అనే వ్లాగర్ పాత్రలో కనిపిస్తానని, చిన్న పాత్ర అయినప్పటికీ కథలో ప్రాధాన్యం ఉంటుందని ఫరియా తెలిపింది. తరుణ్ భాస్కర్‌తో ఒక ప్రేమ కథాంశం కూడా ఉంటుందని, దర్శకుడు కశ్యప్ కథను చాలా భిన్నంగా రూపొందించారని చెప్పింది. ఆయన సృష్టించిన పాత్రలు, కథా ప్రపంచం చాలా వినోదాత్మకంగా ఉంటాయని వెల్లడించింది. మానస చౌదరి హీరోను వదిలే పాత్రలో కనిపిస్తే, తాను అతనికి అండగా నిలిచే పాత్రలో కనిపిస్తానని సరదాగా చెప్పింది. ఇక తన భవిష్యత్ ప్రణాళికల గురించి మాట్లాడుతూ, ప్రస్తుతం కొన్ని కథలు రాస్తున్నానని, వచ్చే ఏడాది తన దర్శకత్వంలో సినిమా చేయాలని భావిస్తున్నానని ఫరియా వెల్లడించింది. ప్రస్తుతం 'భగవంతుడు', 'సిగ్మా'వంటి చిత్రాలతోపాటు సత్యదేవ్ కంచరణతో ఒక సినిమా కూడా చేస్తున్నానని తెలిపింది. 'గాయపడ్డ సింహం'తో ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమైన ఫరియా అబ్దుల్లా, భవిష్యత్తులో దర్శకురాలిగా మారాలనే లక్ష్యంతో ముందుకు సాగుతోంది.



## శ్రీవారి సన్నిధిలో
# బెల్లంకొండ పెళ్లి

టాలీవుడ్ యంగ్ హీరో బెల్లంకొండ సాయి శ్రీనివాస్ ఇంటివాడు కాబోతున్నాడు. కావ్య అనే యువతితో కలిసి ఆయన త్వరలో వైవాహిక జీవితంలోకి అడుగుపెట్టనున్నాడు. తాజాగా వీరికి పెళ్లికి సంబంధించిన ముహూర్తం ఖరారైనట్టు తెలుస్తుంది. ఏప్రిల్ 29 రాత్రి 11:13 గంటలకు తిరుమల పుణ్యక్షేత్రంలో శ్రీవారి సాక్షిగా అత్యంత వైభవంగా వీరి వివాహ వేడుక జరగబోతున్నట్టు సమాచారం. సంప్రదాయబద్ధంగా సాగే వైదిక వేడుక కోసం వధూవరులిద్దరూ ప్రముఖ ఫ్యాషన్ డిజైనర్ శ్రవణ్ కుమార్ ప్రత్యేకంగా రూపొందించిన వస్త్రాలను ధరించబోతున్నారు. తిరుమలలో కేవలం కుటుంబ సభ్యులు, అత్యంత సన్నిహితుల సమక్షంలో పెళ్లి వేడుక ఏకాంతంగా జరగనుంది. అనంతరం మే నెలలో హైదరాబాద్‌లో చిత్ర పరిశ్రమకు చెందిన ప్రముఖులు, రాజకీయ నాయకులు, బంధుమిత్రుల కోసం భారీఎత్తున రిసెప్షన్ నిర్వహించబోతున్నారు.